సమావేశము - IV
వాల్యూము - I
నెం. 2



వెల : రూ. 33-00
14 సెప్టెంబరు, 2019
శనివారము,
(శక సం. 1941,
భాద్రపదం శు. 15)

తెలంగాణ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

విషయ సూచిక

1	ప్రశ్నోత్తరాలు	...	1
2.	వాయిదా తీర్మానం	...	18
3.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రం	...	18
4.	ప్రభుత్వ బిల్లు - 2019, తెలంగాణ సివిల్ కోర్టుల (సవరణ) బిల్లు	...	18
5.	సంతాప ప్రతిపాదనలు	...	18
6.	2019-2020 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ	...	19

తెలంగాణ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
		శ్రీ బి. కములాకర్
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(నాలుగవ సమావేశము - రెండవ రోజు)

శనివారం, సెప్టెంబరు 14, 2019

(సభ ఉదయం 10.00 గంటలకు. ప్రారంభమైనది గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

Saturday, the 14th day of September, 2019

(The House met at 10.00 AM with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER:- Now, I will take up the Question Hour.

ప్రశ్న సంఖ్య.12 (1)

సర్వశ్రీ బాల్క సుమన్, బాజిరెడ్డి గోవర్ధన్, బాపూరావు రాథోడ్, ఎం.ఎల్.ఏ.లు:- గౌరవ నీయులైన పెడ్యాల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో గత 5 సంవత్సరాల కాలంలో ప్రారంభించిన ప్రభుత్వ నైవాసిక పాఠశాలల సంఖ్య ఎంత;

ఆ) ఈ పాఠశాలల్లో వసతి పొందిన విద్యార్థుల సంఖ్య, నియమితులైన సిబ్బంది సంఖ్య ఎంత;

ఇ) సదరు ఉద్దేశం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

ఈ) ఆ వివరాలు ఏమిటి, సంఖ్య ఎంత?

పెడ్యాల్డు కులాల అభివృద్ధి (ఆర్ఎస్) శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్)

అ) **నైవాసిక పాఠశాలల సంఖ్య:**

పెడ్యాల్డు కులాల అభివృద్ధి శాఖ	:	104
గిరిజన సంక్షేమ శాఖ	:	52
మైనారిటీ సంక్షేమ శాఖ	:	204
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ	:	242
పాఠశాల విద్యా శాఖ	:	ఏమీలేదు
మొత్తం	:	602

ఆ) **వసతి పొందిన విద్యార్థుల సంఖ్య :**

పెడ్యాల్డు కులాల అభివృద్ధి శాఖ	:	43349
గిరిజన సంక్షేమ శాఖ	:	18920
మైనారిటీ సంక్షేమ శాఖ	:	90160
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ	:	87320
పాఠశాల విద్యా శాఖ	:	ఏమీలేదు
మొత్తం	:	239749

నియమితులైన సిబ్బంది సంఖ్య :

పెడ్యాల్డు కులాల అభివృద్ధి శాఖ	:	2325
గిరిజన సంక్షేమ శాఖ	:	992
మైనారిటీ సంక్షేమ శాఖ	:	3268
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ	:	5200
పాఠశాల విద్యా శాఖ		ఏమీలేదు
మొత్తం	:	11785

ఇ) పెడ్యాల్డు కులాల అభివృద్ధి శాఖ	:	రూ.257.24కోట్లు
గిరిజన సంక్షేమ శాఖ	:	రూ.110.77కోట్లు
మైనారిటీ సంక్షేమ శాఖ	:	రూ.954.50కోట్లు
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ	:	రూ.920.95కోట్లు
పాఠశాల విద్యా శాఖ	:	ఏమీలేదు
మొత్తం:		రూ. 2243.46 కోట్లు

ఈ) **షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ :**

వరుస సంఖ్య	సంవత్సరం	104 కొత్త పాఠశాలల కోసం ఖర్చు చేసిన మొత్తం (రూ.కోట్లలో)
1	2014-15	00
2	2015-16	00
3	2016-17	24.43
4	2017-18	77.79
5	2018-19	155.02
	మొత్తం :	257.24

గిరిజన సంక్షేమ శాఖ :

వరుస సంఖ్య	సంవత్సరం	51 కొత్త పాఠశాలల కోసం ఖర్చు చేసిన మొత్తం (రూ.కోట్లలో)
1	2014-15	00
2	2015-16	00
3	2016-17	21.53
4	2017-18	28.74
5	2018-19	60.50
	మొత్తం :	110.77

మైనారిటీ సంక్షేమ శాఖ :

వరుస సంఖ్య	సంవత్సరం	ఖర్చు చేసిన మొత్తం (రూ.కోట్లలో)
1	2016-17	205
2	2017-18	318.75
3	2018-19	330.75
4	2019-20	100.00 (2019, ఆగస్టువరకు)
	మొత్తం :	954.50

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ :

వరుస సంఖ్య	సంవత్సరం	బడ్జెట్ కేటాయింపు (రూ.కోట్లలో)
1	2015-16	42.85
2	2016-17	48.45
3	2017-18	156.71
4	2018-19	293.47
5	2019-20	379.47
	మొత్తం :	920.95

పాఠశాల విద్యా శాఖ : ఏమీలేదు

శ్రీ బాల్కసుమన్:- మంత్రిగారి సమాధానం చాలా అద్భుతంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి గురుకుల పాఠశాలల, కళాశాలల నిర్వహణ దేశంలో ఎక్కడా లేదు. నేను కూడా గతంలో పార్లమెంట్ సభ్యునిగా పని చేశాను. స్టాండింగ్ కమిటీలతో నేను దాదాపు 17 రాష్ట్రాలు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించడం జరిగింది. ఎక్కడా లేని రీతిలో తెలంగాణ రాష్ట్రంలో 602 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

గతంలో నేను ఎనిమిది సంవత్సరాలు రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదువుకున్నాను. నేను రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిగా చాలా సంతోషిస్తున్నాను. మంత్రి గారికి నేను ఒకమాట ప్రశ్న అడగదలచుకున్నాను. క్షేత్ర స్థాయిలో గురుకుల పాఠశాలలకు చాలా డిమాండ్ ఉన్నందున ఇంకా ఎక్కువ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటనేది మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి చాలా గురుకులాల్లో అడ్మిషన్లు కావాలని చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు అడుగుతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని సీట్లు భర్తీ అయ్యాయా? లేక ఇంకా ఏమైనా ఖాళీలు ఉన్నాయా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అవకాశం ఉన్న చోట్ల ఇంకా కొన్ని సీట్లు పెంచే అవకాశం ఏమైనా ఉందా అనే విషయాలను మంత్రి గారి ద్వారా తెలుసుకోవాలని అనుకుంటున్నాను.

శ్రీ బాజి రెడ్డి గోవర్ధన్ :- అధ్యక్షా, మన రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను చదువుకునే సమయంలో బ్లాక్ బోర్డులు కూడా లేవు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇది రాష్ట్రంలో ఉన్నటువంటి పేద ప్రజల యొక్క అదృష్టంగా నేను భావిస్తున్నాను. నా నియోజకవర్గంలో దాదాపు ఆరు నుండి ఏడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. ఏ రెసిడెన్షియల్ పాఠశాలలో కూడా ఖర్చు

విషయంలో గాని, బోధనకు సంబంధించి గాని ఎలాంటి తారతమ్యాలు లేకుండా నిర్వహించబడుతున్నాయి. ప్రభుత్వం ఇన్ని గురుకుల పాఠశాలలను నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా వీటికి డిమాండ్ ఉంది. ఒక్కొక్క విద్యార్థికి రూ.1,20,000 ఖర్చు పెడుతూ విద్యా బుద్ధులు నేర్పించడం వలన పేద తల్లిదండ్రులు వారి వారి పిల్లలకు కూడా గురుకుల పాఠశాలలో సీటు కావాలని మా వద్దకు వస్తున్న సందర్భంలో, మేము రికమండేషన్ చేసినప్పటికీ అక్కడ సీట్లు లేకపోవడంవలన

10.10 ఉ. ఇవ్వలేకపోతున్నారు. డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని సీట్ల సంఖ్యను పెంచవల్సిందిగా, అదే విధంగా పాఠశాలల సంఖ్యను పెంచవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తప్పకుండా ముఖ్యమంత్రిగారు ఈ విషయం గురించి ఆలోచన చేయాలి. ప్రతి ఒక్కరికి చదువు ముఖ్యం. పాఠశాలలకు వెళ్లి పిల్లల నైపుణ్యం చూస్తుంటే మాకంటే ఎక్కువ నైపుణ్యం కలిగిన వారుగా ఉన్నారు. వాళ్లు మాట్లాడే ఇంగ్లీషు భాష, మంచి పరిశుభ్రత, మంచి బట్టలు, షూస్, మంచి పుస్తకాలు వంటివన్నీ చూస్తుంటే ఎప్పుడూ చూడనటువంటి సంతోషాన్ని మన తెలంగాణ ప్రాంతంలో చూడటానికి కారణం మన గౌరవ ముఖ్యమంత్రిగారు కాబట్టి వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రంలో మరిన్ని పాఠశాలలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ బాపూరావు రాథోడ్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు దళితులకు, గిరిజనులకు, మైనారిటీ మరియు వెనుకబడిన తరగతుల వారి కులాల అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని వందలాది పాఠశాలలను నెలకొల్పినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఆదిలాబాద్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా అయినందున అక్కడ మరికొన్ని పాఠశాలలను నెలకొల్పడం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు లాభపడే అవకాశం ఉంటుంది. దీనిపై దృష్టి పెట్టి మంత్రివర్యులు వివరంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య:- అధ్యక్షా, డ్రాపవుట్స్‌ను తగ్గించేందుకు ఆశ్రమ పాఠశాలల్లో హైస్కూల్ విద్య తర్వాత ఇంటర్మీడియట్, ఇప్పుడు డిగ్రీ విద్యను అభ్యసించే అవకాశం వచ్చింది. భవిష్యత్‌లో ఉన్నత విద్య కోసం దళిత విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. దళిత విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా అటానమస్‌గా ఇతర విశ్వవిద్యాలయాలు పని చేసినట్లుగా, సమీకృత విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మెరుగైన, నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఉంది. ఈ విషయమై ప్రభుత్వం పరిశీలన చేయాలని గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం చాలా పాఠశాలలను మంజూరు చేసినప్పటికీ సదరు పాఠశాలలన్నీ ప్రైవేటు భవనాల్లో అవి కూడా అపరిశుభ్రంగా మరియు కూలిపోయే దశల్లో ఉన్నాయి. జిల్లా కలెక్టర్లకు ప్రత్యేకంగా లెటర్ రాసి ఎక్కడైతే ప్రైవేటు అద్దె భవనాల్లో సోషల్ వెల్ఫేర్ కానీ, ట్రైబల్ వెల్ఫేర్ కానీ, బీసీ వెల్ఫేర్ కానీ రెసిడెన్షియల్ పాఠశాలలు తక్షణమే గుర్తించి అద్దె భవనాల స్థానంలో దశల వారీగా ప్రభుత్వ భవనాలను నిర్మించి నాణ్యమైన విద్యను అందించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతి శాసనసభ సమావేశాల సందర్భంగా కొన్ని విషయాలపై చర్చించేందుకు వివిధ వర్గాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటాము. దళిత ఎమ్మెల్యేలతో కూడా సమావేశం పెట్టి సోషల్ వెల్ఫేర్ రంగంలో ఎస్.సి. సబ్‌ప్లాన్‌లో జరుగుతున్న అంశాల పట్ల స్పష్టమైన ఆలోచనలతో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల సమయంలో మేము ఫోన్లు బంద్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఒక ఎమ్మెల్యే బి ఫామ్ అయినా చాలా సులభంగా పొందవచ్చు కానీ గురుకుల పాఠశాలలో సీటు రావడం అంత కష్టంగా తయారైంది. ఈ రకమైన పరిస్థితులలో ఎవరైనా విద్యార్థి తల్లిదండ్రులు సంబంధిత గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించాలని మమ్మల్ని కోరితే మేము సంబంధిత కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌గారికి ఫోన్ చేసినప్పటికీ సీటు లభించే అవకాశం లేదంటే గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించడానికి ఎంత మేర ఒత్తిడి ఉందన్నది తెలుస్తున్నది. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించేవారి సంఖ్య అధికంగా ఉన్నందున ఈ విద్యా సంవత్సరంలో సీట్లను పెంచడం గురించి ప్రభుత్వం దగ్గర ఏదైనా ప్రతిపాదన ఉన్నదా అనే విషయాన్ని తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రేగా కాంతారావు:- అధ్యక్షా, ముఖ్యంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో చాలా గురుకుల పాఠశాలలను స్థాపించినప్పటికీ మరికొన్ని గురుకుల పాఠశాలలను స్థాపించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. సబ్‌ప్లాన్ నిధులను దాదాపు రూ.12 వేల కోట్లు గురుకుల పాఠశాలలకు ఖర్చు చేసినప్పటికి ఇప్పటివరకు మౌలిక వసతులు కల్పించలేదు. గురుకుల పాఠశాలలు ఇంకా పెంచాల్సిన అవసరం ఉన్నది. భద్రాచలం నియోజకవర్గంలో ఎక్సలెన్స్ స్కూల్ ఉండేది. అక్కడ స్థలం లేకదానిని వేరే ప్రాంతానికి మార్చడం జరిగింది. ఆ పాఠశాలను తక్షణమే భద్రాచలం హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసి వెనుకబడిన ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 15 సంవత్సరాల నుంచి పని చేస్తున్న 130 మంది కాంట్రాక్టు టీచర్లను తొలగించడం జరిగింది. వారిని తిరిగి తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب کوثر محی الدین (JANAB KAUSAR MOHIUDDIN, KARWAN CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ آج شہر حیدرآباد میں کئی اقلیتی اسکولس اور بی سی ہاسٹلس میں ٹیچرس کی ضرورت ہے۔ میں نے اس سلسلہ میں کئی مرتبہ حکومت کو اطلاع دی کہ میرا حلقہ اسمبلی ہو یا دیگر مقامات ہوں، وہاں پر ٹیچرس، وارڈنس اور Class-IV ملازمین کے تقرر کی ضرورت ہے۔ اقلیتی اسکولس میں آج بیشتر مقامات پر طلباء کے لئے کھیلنے کا میدان بھی نہیں ہے۔ کئی عمارتیں ایسی ہیں جہاں طلباء اپنے کمرے سے نکل کر اپنی کلاس کو جاتے ہیں اور پھر وہاں سے راست اپنے کمرے میں واپس آجاتے ہیں۔ میں نے کئی جگہوں پر نشاندہی بھی کی مگر آج تک وہاں پر کوئی تبدیلی نہیں لائی گئی۔ آج کئی جگہوں پر طلباء کی طرف سے یونیفارم اور کھانے کے سلسلہ میں شکایتیں ہیں، لیکن حکومت نے اس سلسلہ میں کوئی کارروائی نہیں کی۔ میں ایک اور بات بتانا چاہتا ہوں کہ اس ایوان میں میری پارٹی کی جانب سے میرے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب نے کئی مرتبہ حکومت سے مطالبہ کیا کہ اوقافی زمینات پر اقلیتی اقامتی اسکولس کو قائم کیا جائے، لیکن آج تک اس سلسلہ میں کوئی کارروائی نہیں کی گئی۔ میں اخبارات میں پڑھ رہا ہوں کہ انیس الغرباء کی جو عمارت تعمیر کی جارہی ہے، وہاں اقلیتی اسکولس کو منتقل کرنے کا منصوبہ ہے۔ میں پوچھنا چاہتا ہوں کہ کیا یہ صحیح ہے؟ آج صرف شہر حیدرآباد ہی میں نہیں بلکہ ساری ریاست تلنگانہ میں یہی صورتحال ہے۔ ہمارے پاس کئی اضلاع کے اسکولس کے لوگ آتے ہیں اور اپنے مسائل کے بارے میں کہتے ہیں۔ یہ میں آپ سے کہنا چاہ رہا ہوں۔ شکریہ۔

శ్రీ కొప్పుల ఈశ్వర్ :- అధ్యక్షా, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు, జ్యోతిరావు ఫూలె బాపూ ఆలోచన విధానం మేరకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె.చంద్రశేఖర రావుగారి ఆలోచన విధానం మేరకు ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా గురుకులపాఠశాలల వ్యవస్థను నెలకొల్పడమే కాకుండా వాటి ద్వారా బ్రహ్మాండమైన విద్యను అందించడం జరుగుతున్నది. మరీ ముఖ్యంగా ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వర్గాలతోబాటు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఇప్పటికే 602 గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతున్నది.

10.20 ఉ. ఈ విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనుకంజ వేయకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న గురుకుల పాఠశాలలను ఒకతెలంగాణ రాష్ట్రంలోనే చూస్తున్నాం. అన్ని సొసైటీలకు సంబంధించిన మొత్తం 945 పాఠశాలలు ఉన్నాయి. అందులో దాదాపు 4,03,241 మంది విద్యార్థులు ఉత్తమమైన విద్యను అందుకున్న విషయాన్ని మనం ఒకసారి గమనించాలి. ఈరోజు దీంట్లో చాలా డిమాండ్ కూడా పెరిగింది. ఇంత గొప్పగా నిర్వహణ జరుగుతున్న గురుకుల పాఠశాలలో అడ్మిషన్ కోసం పేద వర్గాల నుండి వచ్చిన విద్యార్థుల నుండి పోటీ పెరిగిన మాట వాస్తవం. మొదటి సంవత్సరం దాదాపు 1,35,605 దరఖాస్తులు రావడం జరిగింది. ఇందులో మామూలుగా అడ్మిషన్ ఇవ్వకుండా, ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ కండక్ట్ చేసి అర్హులైన విద్యార్థులకు ఇస్తున్నప్పటికీ కూడా చాలా డిమాండ్ ఉంది. దీనిని అధిగమించడానికి ప్రభుత్వం అన్ని విధాల ఆలోచించడం జరుగుతోంది. గతంలో ఉన్న పరిస్థితులను, ఇప్పుడు ఉన్న పరిస్థితులను గమనించినట్లయితే మనం ఎంతో ముందంజలో ఉన్న విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. ఈ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగి మంచి ఫలితాలు వస్తున్నాయి. పదవ తరగతిలో మన రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 92.43 నమోదు కాగా, గురుకుల పాఠశాలలో ఎస్సీలు 96.63 శాతం, ఎస్టీలు 95.49 శాతం, బిసిలు 98.07 శాతం, మైనారిటీలు 91 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.

అదేవిధంగా ఈ గురుకులాలలో చదువుతున్న పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సన్నబియ్యంతో భోజనం, నెలకు రెండుసార్లు మటన్ లేదా చికెన్, మిగిలిన రోజులలో గుడ్డుతో భోజనం వంటి సదుపాయాలు కల్పించడం జరుగుతోంది. అలాగే 7వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ.950/- చొప్పున మెస్ చార్జీలకుగాను ప్రభుత్వం చెల్లిస్తోంది. 8వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ.1100/- చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. అలాగే విద్యార్థిని, విద్యార్థులకు సంబంధించి కాస్మోటిక్ చార్జెస్ క్రింద 5వ తరగతి నుండి ప్రారంభిస్తే ప్రతి నెల బాలురకు రూ.115/-, బాలికలకు రూ.125/-, అలాగే 8 నుండి 10వ తరగతి చదివే పిల్లలకు రూ.140/- ప్రభుత్వం చెల్లిస్తోంది.

ఎస్టీ గురుకుల పాఠశాలలకు సంబంధించి కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సైనిక్ స్కూల్‌కి ఒక ప్రత్యేకత ఉంది. దేశంలోనే మొట్టమొదట సోషల్‌వెల్ఫేర్ విభాగం నిర్వహిస్తున్న ఏకైక సంస్థగా మనం చెప్పుకోవచ్చు. గతంలో కేంద్ర ప్రభుత్వ హయంలో నిర్వహిస్తున్న విద్యా సంస్థలే ఉండేవి. ఉమ్మడి రాష్ట్రంలో కోరుకొండ సైనిక్ స్కూల్ ఒక్కటే ఉండేది. ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత చాలా గొప్పగా నిర్వహించబడుతున్న రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌ని నేను ప్రత్యక్షంగా విజిట్ చేయడం జరిగింది. పిల్లల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే స్కూల్‌గా మనం చెప్పుకోవచ్చు.

మల్కాజ్‌గిరిలో ఫైన్ ఆర్ట్స్‌కి సంబంధించిన స్కూల్ ఒకటి నిర్వహణ జరుగుతోంది. 22 స్పోర్ట్స్ అకాడమీలు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే 'మన టి.వి.' ఛానెల్ ద్వారా పిల్లలకు విద్యాబోధన

ఏర్పాటు చేసే కార్యక్రమం జరుగుతోంది. స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్సీలో ఎంబిబిఎస్, ఎన్ఐటి ప్రవేశాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతోంది.

ఎస్సీ గురుకుల పాఠశాలకు సంబంధించి మాలావత్ పూర్ణ అనే అమ్మాయి మరియు ఆనంద్ అనే విద్యార్థులు 2014 సంవత్సరంలో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి తెలంగాణకు కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చారు. అటువంటి పిల్లలు మన గురుకుల పాఠశాలలో చదవడం నాకు చాలా సంతోషంగా ఉంది. అలాగే 'దోస్త్' అనే షార్ట్ ఫిలిం తీసిన అనూష అనే విద్యార్థిని మన తెలంగాణలో ఉండటం చాలా గొప్ప విషయం. అండర్-17లో జాతీయ స్థాయి క్రికెట్ జట్టుకు మరియు వివిధ పోటీలకు మన పిల్లలు ఎంపికవుతున్నారు.

బెల్లంపల్లి, సింగరాయపాలెంలోని పాఠశాలలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని మనం అందుకోవడం జరిగింది. ఎంబిబిఎస్‌లో 169, బిడిఎస్‌లో 20, ఐఐఐటీలో 86, ఎన్ఐటీలో 180 మంది విద్యార్థులకు ప్రవేశం దొరికింది. వీరందరూ గురుకుల పాఠశాలల్లో చదువుకున్న వారు. ఎస్టీ గురుకుల పాఠశాలల్లో చదువుకున్న 50 మంది విద్యార్థులకు వివిధ కోర్సుల్లో అవకాశం పొందడం జరిగింది. ఇందులో ఒక విషయం మనం కచ్చితంగా చెప్పుకోవచ్చు. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధించి, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతనే గురుకుల పాఠశాలలకు ప్రాధాన్యత పెరిగింది. గతంలో గురుకుల పాఠశాలలు లేవా అంటే పేరుకు మాత్రమే మొత్తం 134 ఉండేవి. దాంట్లో సరైన విద్యాబోధన, మౌలికసదుపాయాలు ఉండేవి కావు. కనీసం దాంట్లో అడ్మిషన్ అడిగే పరిస్థితి లేకుండా ఉండేది. ఈరోజు పేద వర్గాలకు నాణ్యమైన ఉచిత విద్యను అందివ్వాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉంది కాబట్టే ఈ గురుకుల పాఠశాలల్లో చదువుకోవడానికి ఇంత డిమాండ్ పెరిగిందని చెప్పుకోవచ్చు.

60 సంవత్సరాల కాలంలో ఎస్సీ పేద విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీను ఏర్పాటు చేసిన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఎక్కడా చూడలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఏకంగా అటువంటి 30 డిగ్రీ కళాశాలలను ఒకేసారి ప్రకటించి, వాటికోసం బ్రహ్మాండమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు. అలాగే బిసిలకు సంబంధించి 15 జూనియర్ కళాశాలలు ఇలా మొత్తం కలిపి 268 విద్యా సంస్థలు చాలా గొప్పగా ముందుకు వెళుతున్నాయి. కొంతమంది గౌరవ సభ్యులు కొన్ని సందేహాలు వ్యక్తం చేయడం జరిగింది. మిత్రులు బాల్క సుమన్ గారు మాట్లాడుతూ, అందులో సీట్లకు డిమాండ్ ఉన్న మాట వాస్తవమే, ఇది నిరంతర ప్రక్రియ కాబట్టి ఈ రాష్ట్రంలో ఉన్న అందరి పిల్లలకు అవకాశం కల్పించలేమని చెబుతూ, గత సంవత్సరం 119 బిసి రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.

కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, అందులో మౌలిక సదుపాయాలు సరిగా లేవని అన్నారు. వారు మాట్లాడటంలో తప్పేమి లేదు. మొత్తం 602 పాఠశాలలు నిర్వహిస్తున్న సందర్భంలో కొన్ని అద్దె భవనాలలో, మరి కొన్నింటిలో అక్కడక్కడ చిన్న ఇబ్బందులున్నాయి. వాటిపైన సంబంధిత అధికారులు గాని, మేము గాని లేదా గౌరవ శాసనసభ్యుల సారధ్యంలో పూర్తి స్థాయిలో పర్యవేక్షణ జరుగుతోంది. ఎక్కడ చిన్న ఇబ్బంది జరిగినా వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకుంటున్నాం. భద్రాచలంలో ఉన్న కాలేజీని షిఫ్ట్ చేయడానికి గల కారణం ఏమిటని గౌరవ సభ్యులు అడిగారు. అది ముంపు గ్రామం అయింది కాబట్టి దానిని షిఫ్ట్ చేయడం జరిగింది. దానికోసం త్వరలోనే స్థలం ఏర్పాటు చేసి, ఆ కాలేజీ నిర్మాణం పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేస్తాం. ఈ విషయంలో గౌరవ సభ్యులు కూడా సహకరిస్తే బాగుంటుంది.

10.30 ఉ. హెల్త్ యూనివర్సిటీకి సంబంధించి సభ్యులు శ్రీ వెంకట వీరయ్య అడిగిన ప్రశ్నకు, గత శాసనసభ సమావేశాల సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బి.సి మరియు మైనార్టీలకు సంబంధించిన గౌరవ శాసన సభ్యులందరూ కలిసి గౌరవ ముఖ్యమంత్రిగారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా దాని అవసరం కూడా ఉంది. ముఖ్యమంత్రిగారి పరిశీలనలో ఉంది. త్వరలోనే దాని గురించి నిర్ణయం తీసుకోవచ్చని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బి.సి మరియు మైనార్టీలకు సంబంధించిన గౌరవ శాసన సభ్యులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు, సమయాభావం వల్ల అనుకున్న సమయానికి ఏర్పాటు చేసుకోలేకపోయాము, తప్పకుండా గౌరవ శాసన సభ్యులతో త్వరలోనే మీటింగ్ ఏర్పాటు చేస్తామని తమరి ద్వారా వారికి తెలియజేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ప్రశ్న నెం . 56 (2)

సర్వశ్రీ గాదరి కిషోర్ కుమార్, కె.పి.వివేకానంద్, అబ్బగారి జీవన్ రెడ్డి, నరేందర్ నన్నపునేని, బిగాల గణేష్ , ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, సమాచార, సాంకేతికి విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేస్తారా :

(అ) తెలంగాణ రాష్ట్రసమాచార సాంకేతికమరియు సమాచార సాంకేతిక సంబంధిత సేవల ఎగుమతులలో గణనీయమైన అభివృద్ధిని సాధించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ వివరములేవి;

(ఇ) రాష్ట్రంలో సమాచార సాంకేతిక పరిశ్రమను మరింత బలోపేతం చేయుటకు తీసుకుంటున్న చర్యలేమిటి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, సమాచార సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగార (శ్రీ కె.తారకరామారావు):-

(అ) అవునండీ.

(ఆ) తెలంగాణ ప్రభుత్వం, ఐటి / ఐటిఇఎస్ ఎగుమతుల విషయంలో గణనీయమైన వృద్ధిని సాధించింది. 8శాతం - 9శాతం జాతీయ సగటుతో పోల్చగా, ఐటి / ఐటిఇఎస్ ఎగుమతులలో 17శాతం వృద్ధిని సాధించింది. ఐదు సంవత్సరాలలో రెండింతల ఎగుమతులను చూపుతూ, 2013-2014 సంవత్సరంలోని రూ.57,258 కోట్లతో పోల్చగా 2018-19వ సంవత్సరంలో ఐటి/ ఐటిఇఎస్ ఎగుమతుల మొత్తం విలువ రూ.1,09,219 కోట్లు.

(సి) రాష్ట్రంలో ఐటి పరిశ్రమ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించడానికి, ఐటి రంగ వృద్ధిని పెంపొందించి అభివృద్ధి పరచడానికి రాష్ట్రప్రభుత్వం క్రియాశీలకమైన విధాన చర్యలను చేపట్టింది. ఐసిటి పాలసీ, ఇమేజ్ పాలసీ, ఇన్నోవేషన్(స్టార్ట్‌అప్) పాలసీ, డేటా సెంటర్ పాలసీ, డ్రోన్ పాలసీ, సైబర్ సెక్యూరిటీ పాలసీ మున్నగువంటి రంగసంబంధ నిర్దిష్ట విధానాలను ప్రకటించింది. డొమైన్ నిర్దిష్టకంపెనీలను ఆకర్షించడానికి ప్రతీ ప్రాధాన్యతా అంశానికి తగ్గినట్లు ప్రోత్సాహకాలను/పథకాలను రూపొందించడమయింది. వరంగల్‌లోని టి-హబ్, టాస్క్, ఐటి టవర్ ఏర్పాటు, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాదులో రాబోయే ఐటి టవర్లు తెలంగాణను ప్రపంచ ఐటికేంద్రంగా రూపొందించడానికి తోడ్పడ్డాయి.

మిస్టర్ స్పీకర్:- సభ్యులు స్పీచ్ కాకుండా ప్రశ్న అడగాలని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గాదరి కిశోర్ కుమార్:- అధ్యక్షా, గత ఐదు సంవత్సరాల నుంచి జరిగిన ఐటి అభివృద్ధి గురించి గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ గారు మంత్రిగా ఉండి ముందుకు తీసుకువెళ్లిన నేపథ్యాన్ని గుర్తు చేస్తూ మరో మారు వారే పగ్గాలు చేపట్టి ఈ రోజు సభలో ఆశీనులైన గౌరవ మంత్రివర్యులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న ఐటి కంపెనీలు, ఎగుమతుల విషయంలో గణనీయమైన అభివృద్ధి సాధించాము. గతంలో కేంద్ర ప్రభుత్వం ఐటీఐఆర్‌ను ప్రారంభించి ముందుకు తీసుకువస్తామనే ప్రతిపాదన చెప్పినప్పటికీ, అది పురోగమించినట్టుగా ఎక్కడా కనబడటం లేదు. ఐటీఐఆర్ విషయంలో ఏమైనా పురోగతి ఉందా? అనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా మన దగ్గర అమేజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ లాంటి పెద్ద పెద్ద సంస్థల వారు ఆఫీసు పెట్టుకునే వెసులు బాటు కోరుతున్న క్రమంలో మనం ఇస్తున్న ప్రోత్సాహకాలు ఏమిటి? అదేవిధంగా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా స్థానిక యువకులకు లభిస్తున్న ఉద్యోగ అవకాశాల గురించి తెలియజేయాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఉన్న ఐటీ కంపెనీలను కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్ లాంటి పట్టణ ప్రాంతాలకే పరిమితం చేస్తారా? వీటిని ఇంకా గ్రామ స్థాయి వరకు విస్తరించే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? అని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులకు సూటిగా అడుగుతూ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె.పి.వివేకానంద:- అధ్యక్షా, గత ఐదు సంవత్సరాలలో ఐటీ రంగం గణనీయమైన అభివృద్ధిని సాధించింది. 65 శాతం ఉద్యోగాల వృద్ధి నమోదు చేసుకోవడంలో గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ గారి యొక్క కృషి గణనీయమైనది. కాబట్టి వారికి మరోసారి మంత్రిగా అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ, గౌరవ మంత్రివర్యులకు శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. ప్రపంచంలోనే అతిపెద్దదైన అమెజాన్ కంపెనీ భవనాన్ని కొన్ని రోజుల క్రితమే గౌరవ హోమ్‌మంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా సంతోషం. కాబట్టి యింకా పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తాయని ప్రకటనలు చూస్తున్నాము. ఇవన్నీ కూడా హైదరాబాద్ నగరంలో నైరుతి మూలలోనే కుప్ప బోసినట్టుగా వస్తున్నాయి. అయితే వాటిని నగరం రింగ్‌రోడ్డు చూట్టు విస్తరించే ఆలోచన ఏమైనా చేస్తున్నారా? అన్నీ ఒకే చోట ఉండడం వల్ల చిన్న పాటి వర్షం వచ్చినా ఆ ప్రాంతం స్తంభించిపోతుంది. కాబట్టి, రాబోయే సాఫ్ట్‌వేర్ కంపెనీలను, రాబోయే పెట్టుబడులను రింగ్‌రోడ్డు చూట్టు ఉన్న వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అందులో భాగంగానే మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్‌లో రింగ్‌రోడ్డు ప్రక్కన Exit-5 దగ్గర సుమారుగా 400ఎకరాల స్థలం ఉంది దానిని కూడా పరిశీలించాల్సిందిగా తమరిని గౌరవ మంత్రి గారిని ద్వారా కోరుతున్నాను. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు జనాభా పెరుగుతోంది. గోదావరి జలాలను రెండువందల కిలోమీటర్ల దూరం నుంచి తీసుకువచ్చి త్రాగునీరు నగరానికి సరఫరా చేస్తున్నాం. కాబట్టి, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ లాంటి ద్వితీయ శ్రేణి

నగరాల్లో ఐటీ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు గాదరి కిషోర్ అడిగిన విధంగా, గతంలో యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు ఐ.టీ.ఐ.ఆర్.ను నామమాత్రంగా ప్రకటించి వదిలేశారు. గడచిన అయిదు సంవత్సరాల కాలంలో NDA ప్రభుత్వం దానికి ఏమైన ప్రోత్సాహకాలు ఇచ్చిందా? ఇవ్వకపోతే ఎందుకు ఇవ్వలేదని ఏమైనా ప్రయత్నం చేశామా? ఎందుకంటే కొంత మంది నాయకులు బయట తెలంగాణ ప్రభుత్వం నడిచేదే మా నిధులతో అని పెద్దపెద్ద మాటలు చెప్పుకుంటున్నారు. ఒకవేళ రాకపోతే ఎప్పటివరకు తీసుకువచ్చే అవకాశం ఉందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. దయచేసి ఐటి కంపెనీలను హైదరాబాద్ నగరంలో ఒకేచోట కాకుండా రింగ్‌రోడ్డు చుట్టూ స్థాపించే విధంగా, రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించే విధంగా, ఐటీఐఆర్‌ను సాధించే విధంగా ప్రయత్నాలు చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, there has been a slowdown in the economy and in many areas, we are going down. But, I think, as far as IT is concerned, we are growing and growing at a good pace. I would like to congratulate the Government as well as the IT Minister for this achievement. Sir, I was reading the answer -

منسٹر صاحب نے یہ کہا ہے کہ ورنگل، کریم نگر، کھمم اور نظام آباد میں آئی ٹی ٹاورس کا قیام عمل میں لایا جارہا ہے۔ اس کے لئے میں مبارکباد دیتا ہوں، یہ بہت اچھی بات ہے، ان کا قیام عمل میں لایا جانا چاہئے۔ میں منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ میں نے اخبارات میں پڑھا تھا کہ آئی ٹی کاریڈار کو آپ شمس آباد ایمیٹورم کے علاقہ تک بڑھائیں گے۔ میں یہ جاننا چاہتا ہوں کہ کیا آپ شمس آباد میں بھی آئی ٹی کاریڈار کی توسیع کا ارادہ رکھتے ہیں؟

As such is there any proposal?

کیا ایمیٹورم میں بھی آئی ٹی کاریڈار لانے کا آپ کا کوئی ارادہ ہے؟

And also my Party has always been demanding that ...

آپ کا جو آئی ٹی کاریڈار کا start up ہے، اگر یہ بھی ایمیٹورم یا شمس آباد یا پرانے شہر کے قریب آئے تو پرانے شہر میں بھی ترقی آئے گی۔ میں چاہوں گا کہ حکومت سنجیدگی کے ساتھ اس پر غور کرے۔ میں منسٹر صاحب سے چاہوں گا کہ وہ اس تعلق سے جواب دیں اور کوشش کریں کہ پرانے شہر میں بھی آئی ٹی کاریڈار کا ایک extension آئے۔ یہ میں اس لئے کہہ رہا ہوں کیونکہ وہاں سے ایرپورٹ قریب ہے۔ شمس آباد میں تو انٹرنیشنل ایرپورٹ ہے، ایمیٹورم کا کاریڈار ہے اور وہاں پر فیاب سٹی کے لئے زمین دی گئی تھی، لیکن وہ کام نہیں ہوا۔ اسی طرح فارما سٹی کے لئے بھی تجویز ہے، اس کے بعد بھی۔۔۔

a big chunk of land is available. If an IT Corridor can be extended in this area, it will be good for the residents of Old City. Thank you Sir.

10.40 ఉ. **శ్రీ డి.శ్రీధర్‌బాబుః-** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రత్యేకించి ద్వితీయ శ్రేణి పట్టణాలలో ఐటి హబ్‌లను ఏర్పాటు చేయాలనే అంశంపై సమాధానం చెప్పారు. అయితే కరీంనగర్, ఖమ్మం లాంటి ద్వితీయ శ్రేణి పట్టణాలలో ఐటి హబ్‌ల ఏర్పాటు కార్యరూపం దాల్చలేదు. దీనికి కారణాలు అనేకం ఉండవచ్చు. వాటిని పరిశీలన చేసి వెనువెంటనే అక్కడ ఐటి హబ్‌లు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సభ్యులు వివేకానంద గారు చెప్పినట్లుగా ఐటిఐఆర్ గానీ, గేమింగ్ పార్కు గానీ, ఈ రెండూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మొదలు పెట్టిన కార్యక్రమాలు. అనేక సందర్భాలలో మేము కలిసి మాట్లాడినా, బిజెపి ప్రభుత్వం ఈ విషయాలపై సహకరించడం లేదని మంత్రిగారు చెబుతున్నారు. వారిద్దరి మధ్య ఉన్న సమస్య ఏమిటో మాకు తెలియదు కానీ, మన రాష్ట్రానికి కావలసిన ఐటిఐఆర్ ప్రాజెక్టు ఏర్పాటైతే మంచిది. దానికి ఆలోచన, రూపకల్పన చేసింది మేమే.

(పాలకపక్షం నుంచి అంతరాయం)

We are asking them in a positive way. వాళ్లు ఆ విధంగా prompting చేస్తే మేము వేరే విధంగా వెళ్లవలసి ఉంటుంది. నేను ఏమి అడుగుతున్నానుంటే, ఏమైనా సమస్యలుంటే వాటిపరిష్కారం కోసం ఒక పాజిటివ్ దృక్పథంతో వెళ్లాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వం తాను ఇవ్వవలసిన వనరులు ఇవ్వకుంటే, అందరమూ కలిసి పోరాటం చేద్దాం. మన రాష్ట్రంలో ఐటిఐఆర్ కార్యరూపం దాల్చే విధంగా గౌరవ మంత్రివర్యులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గేమింగ్ పార్కు కూడా ఆగిపోయింది, అది కూడా కార్యరూపం దాల్చడం లేదు. దాని విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావుః- అధ్యక్షా, మిత్రులు గాదరి కిషోర్ గారు మాట్లాడినా, అదే విధంగా గౌరవ సభ్యులు వివేకానంద గారు మాట్లాడినా, గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు మాట్లాడినా, అందరూ ఐటిఐఆర్ గురించి ప్రస్తావించారు. ITIR అంటే Information Technology Investment Region. యుపిఏ ప్రభుత్వం ఆనాడు 2013వ సంవత్సరంలో, దాదాపు వారి పదవీ కాలం ముగుస్తున్న సందర్భంలో, రెండు మూడు నెలల ముందు చాలా హడావుడిగా ఐటిఐఆర్ అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. దేశంలో ఈరోజు ఎక్కడైతే ఐటి కీలకంగా ఉందో, హైదరాబాదు

కానీ, బెంగుళూరు కానీ, ఇటువంటి రెండు మూడు నగరాలలో ఆనాడు యుపిఏ గవర్నమెంటు ఐటిఐఆర్ పాలసీని ప్రకటించడం జరిగింది. శ్రీధర్‌బాబు గారు చెప్పినట్లుగా, ఆనాటి వారి ప్రభుత్వమే ఐటిఐఆర్ పాలసీని ప్రకటించిన మాట వాస్తవం. అయితే ఆనాడు దిగిపోయిన యుపిఏ-2 ప్రభుత్వం ఐటిఐఆర్ పాలసీలో భాగంగా ఒక్క పైసా కూడా ఇవ్వని మాట వాస్తవం. ఎన్‌డిఏ ప్రభుత్వంలో కేంద్ర ఐటి శాఖా మంత్రిగా రవిశంకర్ ప్రసాద్ గారు ఉన్నారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రిగా అరుణ్ జైట్లీగా ఉన్నపుడు, ఒకసారి కాదు దాదాపు పదిసార్లు నేరుగా కలిసి అడిగాము. ఉత్తరాలు పంపాం. మీకు ఏ రకమైన సమాచారం కావాలంటే ఆ రకమైన సమాచారం ఇస్తామని చెప్పాం. ఆనాడు మన రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రిగా బండారు దత్తాత్రేయ గారున్నారు. దత్తాత్రేయ గారు ఒకసారి హైదరాబాదులో మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం సమాచారం పంపకపోవడం వల్లే హైదరాబాదుకి ఐ.టి.ఐఆర్. ఇవ్వలేదని మాట్లాడారు. నేను వారి అపాయింట్‌మెంటు తీసుకొని, మొత్తం సమాచారం వారి దగ్గర తీసుకెళ్లి, సార్ మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు, మీరు కొంత సమాచారం లోపం వల్ల ఆవిధంగా మాట్లాడినట్లున్నారని చెబుతూ, మన రాష్ట్రప్రభుత్వం పంపిన మొత్తం కరస్పాండెన్స్ వారికి అప్పజెప్పాను. మీరు మంత్రిగా ఉన్నారు కాబట్టి ఈ విషయాన్ని కేంద్రకేబినెట్‌లో చర్చించి, ప్రధానమంత్రి గారితో మాట్లాడి ప్రతిష్టంభనను తొలగించమని కోరాను. ముఖ్యంగా ఐటి మంత్రి గారి మనసులో ఏదైతే ప్రతిష్టంభన ఉందో దాన్ని తొలగిస్తే మన హైదరాబాదుకు లాభం కలుగుతుందని, ఇందులో రాజకీయాలు వద్దని వారికి విజ్ఞప్తి చేశాను. అయితే కేంద్ర ఐటి శాఖామంత్రి రవిశంకర్ ప్రసాద్ గారు మాట్లాడుతూ, మా పాలసీ ఐటిఐఆర్ కాదని చాలా విస్పష్టంగా ప్రకటించారు. మేము ఐటిఐఆర్‌ను వదలించుకున్నామని కేంద్ర ఐటి శాఖామంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు.

ఇంకొకమాట ఈ సందర్భంగా చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ మిత్రులు బయట మాట్లాడుతుంటారు. ఐటిఐఆర్‌ను మేము తెచ్చాం, దాన్ని అమలు చేసి ఉంటే లక్షలాది ఉద్యోగాలు వచ్చి ఉండేవి, అది ఈ ప్రభుత్వం చేయలేదని మాట్లాడుతుంటారు. అది కొంచెం తెలుసుకొని మాట్లాడితే మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే బెంగుళూరుకు ఐటిఐఆర్ మంజూరు చేశారు, అక్కడ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. హైదరాబాదుకు మంజూరు చేశారు కానీ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. నిన్నటి వరకు వారి పార్టీయే కర్ణాటకలో అధికారంలో ఉంది. మనం ఇక్కడ 2014లో అధికారంలోకి వచ్చినపుడు అక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది. మీరు చెప్పిన మాటల్లో ఔచిత్యముంటే, వాస్తవం ఉంటే, ఐటిఐఆర్ విషయంలో తెలంగాణాలో పురోగతి లేదని మీరు మాట్లాడిన మాటల్లో వాస్తవం ఉంటే, ఇక్కడ రాష్ట్రప్రభుత్వం ఏదో చేయడం లేదనే మీ మాటలో వాస్తవం ఉంటే, బెంగుళూరులో మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుకైనా పెట్టిందా? మీరు ఆలోచించాలి, తెలుసుకోవాలని కాంగ్రెస్ మిత్రులను కోరుతున్నాను.

ఒక నగరానికి సంబంధించి స్ట్రేటజిక్ ఇన్వెస్ట్‌మెంటు కానీ, స్ట్రేటజిక్‌గా ఇన్‌పుట్స్ కానీ, కొన్ని మౌలికవసతులకు ఆర్థికసహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఐదు క్లస్టర్లను ప్రతిపాదిస్తూ, ఆనాటి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఇటు యుపిఏ ప్రభుత్వం కానీ, అటు ఎన్‌డిఏ ప్రభుత్వం కానీ దానికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని మరొకసారి ఈ వేదిక మీద చెబుతున్నాను. ఈ సందర్భంగా ఇంకొకమాట చెప్పాలి. వారు ఇవ్వనంత మాత్రాన ఆగిందేమీ లేదు. గడచిన ఐదు సంవత్సరాలుగా రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన ప్రోగ్రెసివ్ పాలసీస్‌తో, రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన ఇకోసిస్టం సెంట్రిక్ పాలసీస్ వల్ల దేశం మొత్తంలో ఐటి రంగం 8 నుంచి 9 శాతం పెరిగితే మన రాష్ట్రంలో 17 శాతం పెరిగిందనే మాట ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటిని తీసుకెళ్లాలని మిత్రులు అన్నారు. తప్పకుండా తీసుకెళ్లాలి. మిత్రులు అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు అటు సౌత్ హైదరాబాద్, నార్త్ హైదరాబాద్, ఈస్ట్ హైదరాబాద్‌లో ఐటి కంపెనీలను ఏర్పాటు చేయవలసిన అవసరం తప్పకుండా ఉంది. ఎందుకంటే, బెంగుళూరులో చూస్తే మొత్తం ఐటి అంతా ఒకవైపే కేంద్రీకృతం కావడం వల్ల అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దెబ్బతిని పోయిన పరిస్థితి ఉంది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మేము కొత్త విధానాలు తీసుకొస్తున్నాం. కేవలం పశ్చిమ హైదరాబాదులో మాత్రమే ఐటి కేంద్రీకృతం కాకుండా హైదరాబాదు నలుదిశలా విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నాం. దక్షిణ హైదరాబాదుకు సంబంధించి శంషాబాద్, మహేశ్వరంలో ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం.

ایئر پورٹ سے قریب ماضی میں جس علاقے کو فیاب سٹی کہا جاتا تھا، وہاں پچھلے چار سالوں میں پچاس سے زیادہ کمپنیاں آچکی ہیں۔ آپ نے پرانے شہر میں ایک start up پروگرام کو initiate کرنے کے لئے کہا۔ ہم اس کے لئے تیار ہیں۔ اگر وہاں پر جگہ دستیاب ہوتی ہے اور وہاں سے کوئی دلچسپی آتی ہے تو ہم وہاں پر بھی ضرور آپ کی مدد سے اس کو شروع کریں گے۔ اس کے علاوہ میڈیسورم اور ریورل دونوں جگہوں پر electronic manufacturing clusters منظور کئے گئے ہیں۔ وہاں پر ایک ہزار ایکڑ زمین موجود ہے وہاں کئی کمپنیاں ہیں اور manufacturing پر ہم زور دینے کی کوشش کر رہے ہیں تاکہ ITI اور ڈپلوما کرنے والے طلبہ کو وہاں پر اسکل کے ذریعہ تعلیم اور روزگار حاصل ہو۔ ہماری یہ کوشش جاری ہے۔

మిత్రులు కిషోర్ గారు మాట్లాడుతూ, ఏమి రాయితీలు ఇస్తున్నారని అడిగారు. ఏవైతే కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెడతాయో వాటికి 25 శాతం వరకు రెంటల్ సబ్సిడీలు ఇస్తున్నాం, 20 శాతం పవర్ రిబేటు ఇస్తున్నాం. ఇక్కడ ఉన్న మన పిల్లలకు ఉద్యోగాలు రావాలనుకున్నపుడు రిక్రూట్‌మెంట్ అసిస్టెన్స్ ఇస్తున్నాం. ఎక్కడైనా ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ప్రైవేటు కంపెనీలకు స్థలం కానీ, రిబేట్లు కానీ, ప్రోత్సాహకాలు కానీ ఎందుకు ఇస్తుంది? ఆ కంపెనీలలో మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇవన్నీ ఇవ్వడం జరుగుతుంటుంది. రిక్రూట్‌మెంట్ అసిస్టెన్స్‌తోబాటు మన పిల్లలకు, మన భూమి పుత్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం Telangana Academy for Skill and Knowledge – TASK అనే సంస్థను ప్రారంభించడం జరిగింది. దీని ద్వారా ఇప్పటికే లక్షలాది మంది పిల్లలకు శిక్షణ ఇస్తున్నాం. తప్పకుండా దానిని మరింత విస్తరిస్తామని మిత్రులకు తెలియజేస్తున్నాను.

మిత్రులు శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ, గేమింగ్ పార్కు గురించి అడిగారు. దాన్ని ఇప్పుడు మార్చి ఇమేజ్ టవర్‌గా పేర్కొంటున్నాం. Innovation, Animation, Media, Gaming and Entertainment పేరిట ఒక బ్రహ్మాండమైన నిర్మాణం ప్రారంభించాం. ఇది ప్రారంభ దశలో ఉంది. తప్పకుండా రాబోయే రెండు సంవత్సరాలలో దాన్ని పూర్తి చేస్తామని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ద్వితీయ శ్రేణి పట్టణాల గురించి అడిగారు. కరీంనగర్‌లో ఐటి టవర్‌ను అక్టోబరులో ప్రారంభించబోతున్నాం. ఖమ్మంలో మంత్రి అజయ్ కుమార్‌గారు దాని గురించి ప్రయత్నం చేస్తున్నారు. అక్కడ నవంబర్/డిసెంబర్‌లో ఐటి టవర్‌ను ప్రారంభించే ప్రయత్నంలో ఉన్నాం. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గారి చొరవతో మహబూబ్ నగర్ జిల్లాలో ఈ మధ్యనే టెండరు ప్రక్రియ పూర్తయింది. అక్కడ దాదాపు 50 ఎకరాలు సేకరించడం జరిగింది. అక్కడ ఐటి కమ్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయబోతున్నాం. ప్రభుత్వం తీసుకొచ్చిన రూరల్ టెక్నాలజీ పాలసీతో జనగాం, హుజూరాబాద్, కామారెడ్డి, కరీంనగర్, జడ్చర్ల లాంటి ద్వితీయ శ్రేణి పట్టణాలలో బిపిఓ సంస్థలు కూడా ప్రారంభం అయ్యాయి. భవిష్యత్తులో కూడా వాటిని విస్తరించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

10.50 ఉ.

*35.- Q.- Sarvasri Akbaruddin Owiasi, Mumtaz Ahmed Khan, Mohd. Moazam Khan, Jaffar Hussain, Syed Ahmed Pasha Quadri, Ahmed Bin Abdulla Balala and Kausar Mohiuddin:- Will the Minister for Information Technology and Municipal Administration & Urban Development be pleased to state:-

a) whether it is a fact that the installed capacity of Sewerage Treatment Plants (STPs) of Greater Hyderabad Municipal Corporation does not even treat 50% of sewerage which is being generated in the city;

b) Whether it is also a fact that the existing sewer network system in the core city is very old, due to the increased load of sewage flows, the existing system is not able to cope up with the present demand;

c) if so, the details thereof; and

d) the steps taken by the Government to solve this problem?

35.-A.- **MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOMENT DEPARTMENT (SRI K. TARAKA RAMARAO):-**

a) Yes, Sir. Presently, the installed capacity of sewerage Treatment Plants is 735 MLD in GHMC. It is about 40.83% of total sewage of 1800 MLD is being generated.

b) Yes, Sir. The existing sewer network system in core city is old and to cope up with present demand, the sewer network needs to be remodeled.

c) The Core city sewer system is divided into six zones. The Zone - I and Zone – II exists at south of Musi and Zone – III, IV, V & VI exists at north of Musi. The existing sewerage network was remodeled for Zone - I & Zone - II for other zones remodeling is to be taken up.

d) In order to strengthen the existing sewer system in core city and to develop new sewer network for peripheral circles, the Government has directed HMWSSB for preparation of comprehensive sewerage master plan for entire GHMC and Up to ORR Limits. Accordingly, M/s. Shah Technical Consultants Pvt. Ltd., Mumbai were appointed vide G.O.Rt.No.518, dated: 2.7.2018 of MA&UD Department for preparation of Comprehensive Sewerage.

The consultant after studying the existing sewerage system in core areas and existing DPRs and population projections and corresponding sewage generation for base year of 2021, prospective year 2036 and ultimate year of 2051 are working on the draft report on Sewerage Master Plan.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, this is a very important question. The reason is that the Hon'ble Minister in his reply had mentioned that only 40% of sewerage is getting treated. But, if we see that the capacity for the treatment of sewerage is only 40%. Out of that, the first sewage treatment plant at Attapur, which claims to be treating 51 million litres a day (MLD), as per the official chart, actually treats only 23 MLD of sewerage. At the same time, Amberpet STP holds the capacity of treating 339 MLD where only 226 MLD of sewage has been treated. The City generates almost 2000 MLD of domestic sewage every day. In that, if we have to calculate and see the treatment plants which are available, the sewage which they are treating comes not to 40%, but it is less than 30%.

Sir, when I say this question is very important, the reason behind this is that what we are seeing in the City right now is, we have patients suffering from malaria, we have patients suffering from dengue and we have patients suffering from typhoid. The reason behind all these ailments is that we are not having a proper sewerage treatment plants. Hon'ble Speaker Sir, if I am wrong I may be corrected, the water pollution is usually measured in several parameters like chemical oxygen demand (COD), which determines the scale of oxygen to decomposed – both organic and inorganic compounds. The COD of Musi is 384 MG per litre which defines it as sewage quality water. However, it is brought down to COD 36 MG per litre in Attapur. The treated water is released back into Musi. The total dissolved solid (TDS) of Musi near Pratapa Singaram village which is exit point of Musi from Hyderabad counts to 2050 MG per litre. It is very alarming. Similarly, I would say the quality of Musi is getting bad to worse when it reads on the scales of total suspended solids and PH levels of water and most importantly indulgence of bacterium Eschericha coli and bio-terrorism agent which also holds a bad reputation for causing scourge of diseases in human beings. The Hon'ble Minister was very kind enough in stating that the Government has proposed and he had also mentioned about a G.O. which has been released. Sir, what I would like to know from the Hon'ble Minister Saheb is that how many STPs are functioning in GHMC area, what is the capacity, what is the current status, who manages the STPs, what is the recurring expenditure on their maintenance. When I was going through the Reports, I was really surprised and shocked to know that two crores have been spent to maintain these STPs. I really fail to understand where is that amount going and then the shocking thing is that what is happening because of not treating the sewage water.

شہر حیدرآباد میں اگر لوگ بورویل کھدوا رہے ہیں تو اس میں سے گندا اور بدبودار پانی آ رہا ہے۔ اس کی وجہ یہ ہے کہ sewage treatment کو صرف reverse میں چھوڑ دیا جا رہا ہے۔ اس treatment کا کرنا بہت ضروری ہے۔

If I am wrong I may be corrected, because of flow of untreated sewage into Musi, 56 villages are getting affected. Musi starts from Vikarabad and flows upto Nalgonda and the sewage water is being left into Musi River without treatment. I would also like to know about the planning of the Government.

آپ نے کہا کہ آپ ایک منصوبہ تیار کر رہے ہیں، تو اس منصوبہ کے لئے کیا آپ کے پاس کوئی رپورٹ آئی ہے؟ اگر آئی ہے تو....

Kindly share the information with me and I would also like to know what is the amount that would be spent on these STPs. As far as my knowledge goes, the Report has already been submitted and 51 STP plants have been proposed in the Report, if I am wrong I may be corrected. But, at the same time, I am sorry to state that again I would say subject to correction, not a single paisa has been allocated for this.

اگر آپ پیسہ نہیں دیں گے تو یہ کام کیسے ہوگا؟

Sir, I would like the Hon'ble Minister to kindly look into this. It is a very serious problem. Once again, I say that it is a serious problem because the City is facing a medical emergency because of this malaria, typhoid and dengue.

یہ ایسا ہو گیا کہ ایک جگہ چنگ ہوتی تھی، لیکن اس شہر حیدرآباد میں ہم مچھروں کی چنگ سے پریشان ہیں۔ ہر جگہ مچھر ہیں اور ہر گھر میں بیماری ہے۔ میں امید کرتا ہوں کہ حکومت اس پر سنجیدگی کے ساتھ غور کرے گی اور زیادہ سے زیادہ STP plants کو قائم کرے گی۔

At the same time, there is a proposal, if I am wrong, I may be corrected, that all the Hospitals

should have a Sewerage Treatment Plant. But, many hospitals are functioning without an STP. All new buildings which are coming up should have an STP plant. Why not all the new buildings – Government buildings, private buildings and

آپ 10,000 sq.kms. کا ایک علاقہ بنایئے۔ اس سے پہلے اس طرح کا ایک علاقہ تھا لیکن۔۔۔

Nobody is checking. They are supposed to have an STP plant over there. I hope that the Hon'ble Minister would make a note of this and give me a specific reply on these serious and important questions, which I have raised. Thank you very much Sir.

శ్రీ దానం నాగేందర్:- అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని నేను రెండు ప్రశ్నలు అడగదల్చుకున్నాను. ప్రధానంగా ఇందాక గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ హైదరాబాదు నగరాన్ని ఆరు జోన్‌ల కింద విభజించగా రెండు జోన్‌లు మాత్రమే ముంబయికి చెందిన "షా" కన్‌సల్టెన్సీకి జి.ఓ.నెం. 518 తేది. 02.07.2018న అప్పజెప్పగా సదరు సంస్థ ద్వారా రిపోర్టు రావాల్సి ఉన్నదని చెప్పారు. సదరు రిపోర్టు రావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పినట్లుగా హైదరాబాదు నగరంలోని నెక్లెస్ రోడ్డులో 2 ఎస్‌టిపిలు ఉండగా వాటిలో ఒక ఎస్‌టిపి మాత్రమే పని చేస్తున్నందున వర్షం కురిసినప్పుడు వాటర్ ఓవర్‌ఫ్లో అయి బ్యాక్ వాటర్ వెళ్లి ఎమ్.ఎస్ మక్తా అనే పెద్ద స్లమ్ ఏరియాలోని సీవరేజ్ లైన్‌లో కలవడం వలన కలుషిత నీరు సరఫరా అవుతున్నదనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లడం జరిగింది.

11.00 ఉ. అయితే గౌరవ మంత్రివర్యులు కొత్త ఎస్‌టిపిల గురించి చెప్పడం జరిగింది. ఈరోజు హైదరాబాద్‌లో ఉన్నటువంటి ఎన్ని ఎస్‌టిపిలు పనిచేస్తున్నాయి? అందులో ప్రధానంగా గతంలో వేసినటువంటి sewerage line and storm water drain సైమల్‌టేనియస్‌గా నడుస్తున్నాయి. ఎప్పుడైతే ఈరెండూ ఏదైనా కారణాల వల్ల ఎక్కడైనా లీకేజ్ వల్ల కలుస్తాయో, అక్కడ కలుషిత నీరు చేరి వాటిని తాగడం వల్లనే చాలామంది ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. కాబట్టి, హైదరాబాద్ నడిబొడ్డులో ఉన్నటువంటి ఎస్‌టిపిలే పని చేయకపోతే ఎదుటివారికి మనం అవకాశం ఇచ్చినవారము అవుతాము కాబట్టి, రెండు ఎస్‌టిపిలు పనిచేయకపోవడం వల్ల ఇబ్బంది వస్తుంది కాబట్టి, ఈ ఎస్‌టిపిల మీద కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని మీద్వారా కోరుతున్నాను. Sewerage line and storm water drain సైమల్‌టేనియస్‌గా కాకుండా storm water drainకి ప్రత్యేక లైన్ తీసుకున్నట్లయితే ఈ కలుషిత నీటి సమస్య పరిష్కారం అవుతుందని మీద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

SRI TARAKA RAMA RAO KALVAKUNTLA:- Speaker Sir, firstly, I would like to state a couple of facts with respect to sewerage treatment and with respect to solid waste management. In Municipal Administration and waste management, there are two important aspects. One is solid waste management and the other is liquid waste management. In solid waste management Sir, I am proud to say that Hyderabad today, in fact, is one of those rare cities where 100% of the solid waste that is generated is processed and we are able to treat almost nearly 5500 MTs of solid waste unlike any other city in India. That is the first thing I wanted to state to my learned friend in the House Sir. Secondly, with respect to liquid waste management Sir, let me also state this and let me be on record. Sir, today if you look at other cities in India, viz., Delhi and Mumbai, which are two big cities - one is financial capital and the other one is political capital and administrative capital of India. Sir, in Delhi, waste water treatment capacity is only 30%. 30% of the liquid waste i.e., sewerage generated in Delhi is being treated. When it comes to Mumbai Sir, Mumbai's treatment capacity of sewerage is only 26%. But, fortunately, Mumbai has marine outflow.

تو وہ لوگ پورا sewage سمندر میں چھوڑ دیتے ہیں، وہ الگ بات ہے۔

But, we have to appreciate the officials when they do good work Sir. Today, Hyderabad is a city which has almost 40.3% of treatment capacity Sir. Unlike, any other city in India, we have possibly one of the highest treatment, when it comes to sewerage. Will I be happy relatively? No, I am not a person who will be happy relatively.

ہم لوگ دہلی سے بہتر ہیں، ممبئی سے بہتر ہیں، اس بات سے ہم خوش نہیں ہیں۔ اکبر صاحب نے جو کہا اس بات سے ہم بھی واقف ہیں اور ان سے متفق بھی ہیں کہ اور اچھا کام کرنا چاہئے۔ اسی لئے ہم نے شاہ کنسلٹنٹس کو engage کیا۔

Shah Consultants are going to submit a report in December, 2019 and I would be more than happy to share that report with all my friends and with all my colleague Legislators from Hyderabad and GHMC Sir. And, within outer ring road limits, HMWS&SB limits have been extended to cover the entire ORR. I would be happy to share that report also with all my learned friends. Sir, now

with respect to the capacity of treatment plants in Hyderabad, like I have mentioned, we already have treatment plants, which is almost 735 MLD. Sir, I have a list of treatment plants, in Amberpet we have 339 MLD capacity, in Nagole 172 MLD capacity, in Attapur we have two plants, one is 51 and another is 23 MLD, in Pedda Cheruvu Nacharam, we have 10 MLD, Miralam tank we have 10 MLD and so on and so forth. Almost there are 21 plants across the city of Hyderabad. All of them now accumulate almost total up to 735 MLD. Some of them are operated by HMDA, the reason being, the one in Necklace Road which was mentioned by Sri Danam Nagender saab is being operated by HMDA because Hussain Sagar lake comes under their jurisdiction. So we have given it to them. Paatigadda is also being managed by HMDA and also Ranga Dhamini lake in Kukatpally, which is an extended aeration of Hussain Sagar catchment is also operated by HMDA Sir. Other than this, every other STPs are handled by HMWSSB. Now, Sir with respect to how many are functioning,

آپ نے سوال کیا کہ کتنے STPs کام کر رہے ہیں۔ میں آپ کو یقین دلانا چاہتا ہوں کہ ہمارے پاس جو ریکارڈ ہے اور جو معلومات ہیں، ان کے حساب سے وہ کام تو کر رہے ہیں۔ اس سے پہلے ہم نے annual maintenance کے بارے میں بھی جائزہ لیا تھا، جیسا کہ آپ نے کہا کہ وہ دو کروڑ روپے خرچ کئے جا رہے ہیں، maintenance پر بہت زیادہ پیسہ لگ رہا ہے، تو ہم نے اس کا بھی جائزہ لیا اور ہم نے یہ طے کیا تھا کہ۔۔۔

Instead of giving it annual renewal, we have now decided to award this work for a five year maintenance period, so that the life cycle cost will come down and this will definitely help the Government and also help the city. Sir, Akbar saab has been saying repeatedly couple of things, on which I want to say on record. In the entire city of Hyderabad today, fortunately for us, because of gravity, nearly 90% of the sewerage through 54 different nalas flow directly into Musi, by gravity only it flows into Musi and that is the catchment area. If we are able to treat all of this, and even in treatment there are different levels, primary, secondary and tertiary and if we are able to treat our sewerage to tertiary level -

تو ہمارا جو خواب ہے کہ موسیٰ ندی کو rejuvenate کرنا ہے۔۔۔

పెట్టిన ప్రాజెక్టు దుమ్ముగూడెం టెయిల్‌పాండ్. అందుకే టిఆర్‌యస్ ప్రభుత్వం వచ్చిన మరుక్షణమే with one pen stroke, we have withdrawn that project. It is not our project అని విత్‌డ్రా చేశాం. ఇది సత్యం. ఇది ఫ్యాక్ట్ కాదా? అందుకే అంతా తెలుసా అని మీరంటే, తెలుసు కాబట్టే చెబుతున్నాను. తెలియని వాళ్లనైతే మీరు గోల్‌మాల్ చేస్తారు. నేను ఉద్యమ నాయకుణ్ణి. ఏ ప్రాజెక్టు ఎందుకు పెట్టారో నాకు తెలుసు. ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ అని మాట్లాడడానికి కొంచెం అది కూడా ఉండాలి. మిమ్మల్ని గోల్‌మాల్‌చేసే ఆరోజున్న సమైక్య ప్రభుత్వం ఏ పోలవరం ప్రాజెక్టునైతే ప్రతిపాదించిందో, ఆ పోలవరం ప్రాజెక్టులో ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ నిటారుగా మునిగిపోయింది. మీ హృదయం ఎలా అంగీకరించింది? మీరెలా ఒప్పుకున్నారు? మీరు ఒప్పుకొని మమ్మల్ని కూడా ఒప్పుకోమన్నారు. కానీ మేము ఒప్పుకోలేదు. ఈ తప్పుడు ప్రాజెక్టుని మా ప్రాణం పోయేవరకు, పేగులు తెగే వరకు పోరాడాము. రుద్రారం కోట దగ్గర మీరు చెప్పిన ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ పోలవరం ప్రాజెక్టులో మునిగిపోలేదా? ఆనాడు ప్రతిపాదించిన పోలవరం ప్రాజెక్టుకి, ఈరోజు జరుగుతున్న పోలవరం ప్రాజెక్టుకి ఏమి తేడా ఉంది? సేమ్ షాట్, సేమ్ లెవెల్స్ కదా. ఇవి నిజాలు కావా? ఇది ప్రజలకు తెలియదా? ఇవి రికార్డులు కావా? వాస్తవాలు ఈ విధంగా ఉండగా, తిమ్మిని బమ్మి చేసి అదేదో ఉండే అంటే ఎలా? మేము తప్పు చేశామా? మీరు ప్రతిపాదించింది 20 టిఎంసిల నుంచి 30 టిఎంసిలుంటే, ఈరోజు మేము ఖమ్మం జిల్లాకు సంబంధించి ప్రతిపాదించిన సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా 100 టిఎంసిల నీరు వస్తోంది. ఇది సత్యం కాదా? ప్రాజెక్టు ఇంప్లిమెంటు కావడం లేదా? మీరు చెప్పిన అప్పుల్లో దానికి తెచ్చిన రూ.13 వేల కోట్ల అప్పు లేదా? ఖమ్మం జిల్లాకి సీతారామసాగర్ ప్రాజెక్టు వద్దా? అప్పు చేయొద్దు, ఏమీ చేయొద్దు అంటే ఎలా? గుమ్మి నిండా వడ్లుండాలి, గూటంలాగా పిల్లలుండాలంటే ఎలా సాధ్యమవుతుందండీ? మీరు ఎన్ని రకాలుగా సత్యదూరమైన విషయాలు చెప్పినా మేము తప్పకుండా ప్రజలకు, రాష్ట్రానికి అవసరమైంది చేస్తాం. అప్పు ఏమేరకు చేయాలో మాకు తెలుసు. వంద శాతం ఎఫ్‌ఆర్‌బిఎం నిబంధనలకు లోబడి, కేంద్ర ప్రభుత్వం విధించిన పరిమితులకు లోబడే అప్పు తెచ్చాం. అవసరమైతే ఇంకొక రూ.20 వేల కోట్ల అప్పు కూడా తెస్తాం. దాన్ని ఏవిధంగా తీర్చాలో తీరుస్తాం. మాకు fiscal prudence ఉంది. గత ఐదేళ్లలో ఒక్క రూపాయి నోటు కూడా, ఒక్క గంట, ఒక్క రోజు కూడా ఏ సంస్థకీ డీఫాల్ట్ కాలేదు. That is the credit of the Telangana Government. ఒక్క రూపాయి కూడా డీఫాల్ట్ కాలేదు. ఆ ప్రొడెక్స్ మెయిన్‌టెయిన్ చేస్తున్నాం. సీతారామసాగర్ ప్రాజెక్టు ఆస్తి కాదు, కాళేశ్వరం ప్రాజెక్టు ఆస్తి కాదు, ఎస్‌ఆర్‌ఎస్‌పి పునరుజ్జీవ పథకం ఆస్తి కాదు, ప్రజలు పండుగలు జరుపుకుంటున్నారు, వీళ్ల కళ్లల్లో నీళ్లొస్తున్నాయి, వాటిని అసెంబ్లీలో కారుస్తామంటే ఇది ఏవిధంగా సబబు? ఇప్పటికైనా ఈ వైఖరి మానుకొని నిర్మాణాత్మకమైన సూచనలు చేయండి, మేము తప్పకుండా స్వీకరిస్తాం. నేను మా సభ్యులను కూడా కోరుతున్నాను. వారు గంట టైము కావాలన్నారు, గంట పాపు చెప్పనీయండి, దానికి మనం సహకరిద్దాం. Let us not at all disturb him. వారు ఏమి చెప్పుకుంటారో చెప్పనీయండి, వారు ఏమి చెబుతున్నారో ప్రజలకు తెలియాలి. వారు చెప్పేవి వాస్తవాలు కాదనే మాట జనంలోకి వెళ్లాలి. మేము మౌనం పాటిస్తామంటే అది పద్ధతి కూడా కాదు. మేము equal rights తో ఇక్కడ ఉన్నాం. ప్రభుత్వంలో ఉన్నాం. ఏది చెప్పినా వినడానికి లేము. వారు ఏమి చెబుతున్నారో, నేనేమి వాదిస్తున్నానో ప్రజలకు తెలియాలి. ఈ డిబేట్లో హీట్ జనరేట్ కావాలి, టివి లలో వ్యూయర్స్ పెరగాలి, లక్షలాది మంది లైవ్ టెలికాస్ట్ చూడాలి. దాంతో వాస్తవాలు తెలుస్తాయి. మా సభ్యులను కోరుతున్నాను, వారేమైనా చెప్పనీయండి, మౌనంగా భరిద్దాం. వారు గంట టైము అన్నారు, రేపు నేను రెండు గంటలు చెబుతా. ఇబ్బందేమీ లేదు. వారి ఆర్గ్యుమెంటు, మన ఆర్గ్యుమెంటు ప్రజలకు వెళ్లనీయండి, ఆ తర్వాత ప్రజలే తేలుస్తారు, న్యాయం వాళ్లే చెబుతారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: నేను చెప్పిన దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ అసలు లేనేలేదని వారన్నారు. అలాగే దుమ్ముగూడెం ఇందిరాసాగర్ కూడా లేదన్నారు. నిండు సభలో చెబుతున్నాను, మీరు పర్మిషన్ ఇస్తే ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించిన జీఓలు, రిలీజ్ చేసిన ఎమౌంట్స్, ఖర్చు చేసిన ఎమౌంట్స్ అన్నీ కూడా ముఖ్యమంత్రి గారికి చూపిస్తాను. ఖమ్మం జిల్లాలో దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్, దుమ్ముగూడెం ఇందిరాసాగర్ ప్రాజెక్టులను మొదలుపెట్టిన మాట వాస్తవం. ఆ రెండు ప్రాజెక్టులకు డబ్బు ఖర్చు పెట్టిన మాట వాస్తవం. వాటి లెక్క కూడా నేను చెబుతాను. ముఖ్యమంత్రిగారు చెప్పిన దుమ్ముగూడెం టెయిలెండ్.. అది వేరే. దీనికి సంబంధం లేదు అది. For your kind information, అది వేరే. మీకు తెలిస్తే ఇది లేదని చెప్పేవాళ్లు కాదు. ఆ జిల్లాకు సంబంధించిన నాయకులలో ఆనాడు మంత్రిగా పని చేసిన్నవనమా వెంకటేశ్వరరావు గారు ఇక్కడ ఉన్నారు. దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ ప్రాజెక్టు పనులు, కాలువలు, జరుగుతున్న పనులను ఆనాడు వారు వెళ్లి చూసి వచ్చారు, కావాలంటే వారిని పిలిపించుకొని మాట్లాడండి.

ఇప్పటి వరకు దీని కోసం ఖర్చు పెట్టిన ఎమౌంటు రూ.882 కోట్లు కాగా ఇంకా కావలసింది కేవలం రూ. 859 కోట్లు మాత్రమే. ఈ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుకి రూ. 859 కోట్లు ఒకేళ రిలీజ్ చేసి ఉంటే, ఆ ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల ఎకరాలకు నీరు పారేది. రుద్రమ కోట దగ్గర పోలవరం ప్రాజెక్టులో ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ మునిగిపోయాయని ముఖ్యమంత్రి గారు అన్నారు. ఒకేళ పోలవరం రియాలిటీ అయితే, ఇందిరాసాగర్ మునిగిపోతే దాని హెడ్‌వర్క్స్ ఒకదగ్గర, ఒకేళ పోలవరం కట్టకపోతేవేరే చోట అని రెండు పాయింట్స్ ఐడెంటిఫై చేశారు. మిగతా వర్కంతా పూర్తి చేశారు. పొరపాటున పోలవరం పూర్తయితే ఈ పాయింట్ నుంచి కాదు, ఆ పాయింట్ నుంచి హెడ్ వర్క్స్ కట్టుకుందామని దానికి డబ్బులు కూడా ఖర్చు చేశారు. దానికి ఖర్చయిన ఎమౌంటు రూ. 1204 కోట్లు. కావలసింది కేవలం రూ. 562 కోట్లు మాత్రమే. మొత్తం ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు నీరు పారేది. దానికి కావలసింది కేవలం రూ. 1421 కోట్లు మాత్రమే, అంటే దాదాపుగా రూ. 1500 కోట్లు మాత్రమే. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుపై దాదాపు రూ. 10 వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ప్రాజెక్టు కాస్ట్ రూ. 38 వేల కోట్లయితే, ఇంకా మిగిలింది రూ. 28 వేల కోట్ల పనులు. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం అప్పటి వరకు పెట్టిన ఖర్చు రూ. 7200 కోట్లు. కావలసింది కేవలం రూ. 2227 కోట్లు మాత్రమే. గోదావరి మీదమొత్తం ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కావలసిన ఎమౌంటు కేవలం రూ. 31421 కోట్లు మాత్రమే. అంటే మొదటి మూడు సంవత్సరాలలో సంవత్సరానికి పది వేల కోట్ల రూపాయల లెక్కన ఖర్చు పెట్టివుంటే గోదావరి నదిపై ఉన్న ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ద్వారా ఈ రాష్ట్రానికి ఇప్పటికే 36.40 లక్షల ఎకరాలకు నీరు పారేది. ఇది వాస్తవం. అలాగే కృష్ణా నదిపై ఆనాడు మొదలుపెట్టిన నెట్టెంపాడు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, కోయిల్‌సాగర్, బీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎఎంఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి మొత్తంగా కావలసింది కేవలం రూ.3 వేల కోట్ల నుంచి రూ. 3500 కోట్లు మాత్రమే.

1.50 మ. కేవలం 3 వేల నుంచి 3 వేలా 500 కోట్ల రూపాయలు మొదటి సంవత్సరంలో గానీ ఆ రెండవ సంవత్సరంలో గానీ ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు విడుదల చేసి ఉంటే 10 లక్షలా 50 వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందేది. అంటే గోదావరి నదిపైన ఖర్చు పెట్టాల్సిన 31 వేలా 421 కోట్ల రూపాయలు, కృష్ణా నదిపైన 3 వేలా 500 కోట్ల రూపాయలు మొత్తం కలిపి 34 వేలా 921 కోట్ల రూపాయలు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు విడుదల చేసి ఉంటే 36 లక్షలా 40 వేల ఎకరాలకు సాగునీరు అందేది. ఈ ముఖ్యమంత్రి గారు కాళేశ్వరం ప్రాజెక్టును, సీతారామ ప్రాజెక్టును, భక్త రామదాసు ప్రాజెక్టును, పాలమూరురంగారెడ్డి వంటి ప్రాజెక్టులకు రీ డిజైన్ పేరు మీద ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నారు. కేవలం 34 వేలా 921 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి కావడమే కాకుండా 36 లక్షలా 40 వేల ఎకరాలకు సాగునీరు అందేది. కానీ ముఖ్యమంత్రిగారు ఈ ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టును రీ డిజైన్ చేస్తూ ఏకంగా లక్ష కోట్ల రూపాయలకు పెంచారు. రాజీవ్‌సాగర్ దుమ్ముగూడెం, ఇందిరాసాగర్ రెండింటినీ కలిపి రీ డిజైన్‌చేసి 15 వేల కోట్ల రూపాయలకు పెంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద ఇప్పటికే 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఈ మధ్యనే లెక్కలు చెప్పారు. కానీ కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఒక్క చుక్క నీళ్లు కూడా శ్రీపాద ఎల్లంపల్లిలోకి పంపింగ్ చేయలేదు. శ్రీపాద ఎల్లంపల్లిలోకి పైన ఉన్న కడెం వాగు, గోదావరి నీళ్లు ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వస్తే, ఎల్లంపల్లి నీళ్లు మిడ్ మానేరులోకి వచ్చాయి. మిడ్ మానేరులోని నీళ్లు లోయర్ మానేరులోకి.....

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మేడిగడ్డ నుంచి 12 టిఎంసీలు అన్నారంకు లిఫ్ట్ చేశారు. అన్నారం నుంచి సుందిళ్లకు 6 టిఎంసిల నీళ్లు లిఫ్ట్ చేశారు. ఆ తరువాత వరద రావడంతో ఆ నీటిని కిందకు వదిలేశారు. కానీ శ్రీపాద ఎల్లంపల్లి నుంచి ఒక్క చుక్క కూడా నీళ్లు రాలేదు. కేవలం కిందకు నీళ్లు వదిలిన తరువాత మళ్లీ శ్రీపాద ఎల్లంపల్లిలోకి ఒక్క చుక్క నీటిని కూడా పంపింగ్ చేయలేదు. కానీ మిడ్ మానేరుకు నీళ్లు వచ్చాయి, లోయర్ మానేరుకు నీళ్లు వచ్చాయి, మిడ్ మానేరు పైనుంచి ఎస్సారెస్పీ ప్రాజెక్టు పునరుజ్జీవన పథకం అని చెప్పుకునే ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు కూడా నీళ్లు వచ్చాయంటే కేవలం గత ప్రభుత్వాలు డిజైన్ చేసిన ప్రాజెక్టుల ద్వారా మాత్రమే నీళ్లు వచ్చాయి తప్ప మేడిగడ్డ నుంచి...

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, మిడ్ మానేరులోకి, లోయర్ మానేరులోకి, వరద కాలువలకు నీళ్లు వచ్చాయంటే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచే వచ్చాయని గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు చెబుతున్నారు. అసలు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కెపాసిటీ ఎంత? లోయర్ మానేరులో ఎన్ని టి.ఎం.సిలు నింపారు? మిడ్ మానేరులో ఎన్ని టిఎంసిలు నింపారు? దాని ఎన్‌రూట్‌లో చెరువులు ఎన్ని ఉన్నాయి? ఎన్ని చెరువులు

నింపారనేది వారు అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. కానీ ఊర్కే సత్యదూరమైన మాటలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కెపాసిటీ ఎంతండీ? లోయర్ మానేరులో 15 టిఎంసిలు, మిడ్ మానేరులో 15 టిఎంసిలు అంటే మొత్తం 30 టిఎంసిలు నింపి ఉన్నాయి. వరద కాలువ ద్వారా నీళ్లు ఇచ్చి దానికి ఓటిలు పెట్టి తూముల ద్వారా ఇప్పటికే 45 చెరువులను నింపడం జరిగింది. ఇంకా మిగిలిన చెరువులును నింపే కార్యక్రమం జరుగుతున్నది. ప్రతిపక్ష సభ్యులు ఇంత అబద్ధాలు మాట్లాడితే ఎలాగండీ?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లుగా శ్రీపాద ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు నీళ్లు వచ్చాయి. మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరుకు నీళ్లు వచ్చాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఫ్లడ్ ఫ్లో కెనాల్ నుంచి నీళ్లు వచ్చాయి. ఇవి కాకుండా మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఈ ప్రభుత్వం శ్రీపాద ఎల్లంపల్లిలోకి పంప్ చేయించిందా అని అడుగుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మళ్లీ అదే తప్పు మాట్లాడుతున్నారు. నీళ్లు ఆకాశం నుంచి వస్తాయా? లోయర్‌మానేరులో 15 టి.ఎం.సీలు, మిడ్‌మానేరులో 15 టిఎంసిలు అంటే మొత్తం 30 టిఎంసిలు వరద కాలువ ద్వారా చెరువులకు నీళ్లు వెళ్లాయి. ఈ నీళ్లన్నీ ఎల్లంపల్లి నుంచే రావాలంటే అసలు ఎల్లంపల్లి ప్రాజెక్టు కెపాసిటీ ఎంత అనేది చెప్పమనండి. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కూడా సగం నీళ్లు మాత్రమే వరదతో వచ్చింది. మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్లకు తీసుకొస్తేనే ఆ నీటిని స్టోర్ చేసి ఇక్కడి నుంచి పంపించారు.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్):- అధ్యక్షా, ఎక్కువ శాతం నీళ్లు మా నియోజకవర్గానికి పారినందున నేను సజీవ సాక్షిగా చెబుతాను. వాస్తవానికి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద నీరు వచ్చే ముందే మేడిగడ్డ బ్యారేజీ నుంచి లిఫ్ట్ ద్వారా తీసుకొచ్చిన నీళ్లను ఆల్‌రెడీ మిడ్‌మానేరు, లోయర్ మానేరు నింపుకున్నాము. ఇప్పుడు లోయర్ మానేరులో 15 టి.ఎం.సీలు, మిడ్ మానేరులో 15 టి.ఎం.సిలు అంటే మొత్తం 30 టి.ఎం.సిలు కాకుండా మొత్తం ఎన్‌రూట్‌లో ఉన్న 22 సంవత్సరాల క్రితం నిండని చెరువులన్నీ ఇప్పుడు నింపుకున్నాము. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కేవలం వారం రోజులు మాత్రమే వరద వచ్చింది. ఆ వరద వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం అక్కడ మోటార్లు బంద్ చేయడం జరిగింది. సదరు సమాచారం ప్రతిపక్ష సభ్యులకు లేదని నేను భావిస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మిడ్ మానేరులోకి, లోయర్ మానేరులోకి వచ్చిన నీళ్లను కళ్లనిండా చూశాము. మేం దానిని కాదనడం లేదు. కానీ ఆ నీళ్లు మేడిగడ్డ బ్యారేజీ నుంచి లిఫ్ట్ చేసినవి కావు. మీరు లిఫ్ట్ చేసిన నీళ్లు ఫ్లడ్ రావడంతో కిందకు వదిలేశారు.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, ఒక్క నిమిషం. గౌరవ సభ్యులు రాజకీయ కోణంలో కాకుండా చర్చలు ఫలప్రదంగా ఉండే ప్రయత్నం చేయాలి. వాస్తవాలను వక్రీకరించి ఎవరూ మాట్లాడకండి. దయచేసి వాస్తవాలు మాట్లాడండి. చర్చను ఫలప్రదం కానివ్వండి.

2.00 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-** అధ్యక్షా, నేను వాస్తవాలు సభ దృష్టికి, రాష్ట్రం దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాను. నేను చెప్పినమన్నీ కూడా సాగునీటి శాఖ రికార్డులో కూడా ఉంటాయి. మేడిగడ్డ నుండి అన్నారం బ్యారేజీకి ఎంత నీరు ఎత్తిపోశారు, అన్నారం నుండి సుందిళ్ల బ్యారేజీకి ఎంత నీరు ఎత్తిపోశారు, సుందిళ్ల నుండి శ్రీపాద ఎల్లంపల్లి బ్యారేజీకి ఎంత ఎత్తిపోశారనేది రికార్డులో ఉంది. ఆ రికార్డు ప్రకారంగానే నేను మాట్లాడుతున్నాను. Let us not misguide the State. పాత ప్రాజెక్టులను తొందర, తొందరగా పూర్తి చేసుకుంటే నీళ్లు పారడానికి అవకాశం ఉందనే దానికొరకే నేను ఉదాహరణగా చెప్పాను. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు మధ్యన ఉన్నటువంటి 6, 7, 8 ప్యాకేజీలు పూర్తి చేసుకున్నాం కాబట్టే శ్రీపాద ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరుకు గానీ, ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కి గానీ నీళ్లు రాగలిగాయి. వీటన్నింటినీ నేను ఉదాహరణగా తీసుకువస్తున్నానంటే, డిజైన్ చేసినటువంటి పాత ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటే, నీళ్లు పారేటువంటి అవకాశం ఉంది, అలాంటి అవకాశమే మొన్న పారినటువంటి నీళ్లని చెబుతున్నాను. దయచేసి దీనిని గమనించాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ప్రయారిటైజ్ చేసుకున్న వాటిలో ఒకటి ఇరిగేషన్ అయితే, రెండవది ఉద్యోగాల కొరకు ఈ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. అధ్యక్షా, ఆనాడు ఈ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పారు.

శ్రీ బాల్క సుమన్ (మైక్ లేకుండా) :- ఎక్కడా చెప్పలేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- విద్యార్థి నాయకుడిగా ఉండి నీవే అలా మాట్లాడితే ఎలా?

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినా, సహచర మంత్రివర్యులు చెప్పినా.... భట్టి గారూ మీకు పదే, పదే ఒకటే అప్పీల్ చేస్తున్నాను. మధ్యలో మాట్లాడుతున్నారంటే మీరు మాట్లాడే ప్రాతిపదిక ఏమిటనే దానిమీద ఉంటుంది. మాట్లాడేది ఏదైనా వాస్తవాల ప్రాతిపదికన ఉంటే సమాధానాలు అలానే వస్తాయి. కాదు, సత్య దూరమైనవి, వాస్తవానికి విరుద్ధంగా, అసంబద్ధంగా ఏదిపడితే అది మాట్లాడుతాను దానిని సభ ఆమోదించాలి అంటే ఇక్కడ వింటూ కూర్చోడానికి మేము కూడా సిద్ధంగా లేము. మీరు చెబుతున్నట్లుగా, మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న మాట వాస్తవమైతే, మేము మా మ్యానిఫెస్టోలో గానీ, ఇంకెక్కడైనా గానీ చెప్పి ఉంటే దయచేసి అది రుజువు చేయండి లేదా మీ మాటలు భేషరతుగా ఉపసంహరించుకొని సభా వేదికగా మా నాయకుడికి, మా పార్టీకి మీరు క్షమాపణ చెప్పాలి. మీరు మాట్లాడుతున్నది శాసనసభలో అని గుర్తుంచుకోండి. మీరు డెప్యూటీ స్పీకర్‌గా పని చేసినటువంటి వ్యక్తి. బయట మీ గాంధీ భవన్‌లో ఏది మాట్లాడుకున్నా వ్రాసేవారున్నారు, చూపెట్టేవారున్నారు కాబట్టి, మాట్లాడుకోండి ఫరవాలేదు. కానీ, శాసనసభలో ఉంటూ సభా సాక్షిగా మొత్తం రాష్ట్ర ప్రజలందరూ చూస్తూ ఉండగా ఏదిపడితే అది మాట్లాడి ప్రజలను మిస్‌లీడ్ చేస్తామంటే మాత్రం మేము ఊరుకోం సార్. వారు చెప్పిన మాట వాస్తవ విరుద్ధం కాబట్టి, దయచేసి నేను స్పీకర్ గారిని కోరుతున్నాను, వారు సభకు, మా నాయకుడికి క్షమాపణ చెప్పాలి.

ఎందుకంటే, ఇంతకుముందు ఇరిగేషన్ పైన కూడా సత్యదూరమైన మాటలు మాట్లాడారు, అంతకుముందు బడ్జెట్ పైన కూడా అలానే మాట్లాడారు. ఈరోజు మేము అనని మాటలు మాకు ఆపాదించి వారు ఇష్టమున్నట్లు మాట్లాడితే ఊరుకోం. దయచేసి అది ఉపసంహరించుకోవాలి లేదా రుజువు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, వారేదో నేను క్షమాపణలు చెప్పాలని కోరితే, నేనేమి ఆయన బానిసని కాదు. ఈ రాష్ట్రముఖ్యమంత్రి గారు పబ్లిక్ మీటింగ్‌లో చెప్పినటువంటిది కూడా ఉంది. ఆయన మాట్లాడితే, మేమూ చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేము. అంటే, ఏంటీ బెదిరింపులా, ఏమి చేశారని సార్? ఇది కరెక్ట్ కాదు, he can't speak like that. అధ్యక్షా, రాష్ట్రం వచ్చినప్పుడు కావాలని అనుకున్నటువంటి ఉద్యోగాలు లక్షా ఏడు వేలు. ఆ తరువాత రిటైర్డ్ అవుతున్న ఉద్యోగుల సంఖ్యతో 63 నెలలకు 60,000 ఉద్యోగాలు ఖాళీ అయ్యాయని చెబుతున్నారు. గవర్నమెంట్ డిగ్రీ లెక్చరర్స్ ఉద్యోగాలు 6,000 ఖాళీగా ఉన్నాయి, డాక్టర్స్ వృత్తిలో 2,000 ఖాళీగా ఉన్నాయి. కొత్త జిల్లాలు ఏర్పాటయ్యాక 8,000 ఉద్యోగాలు కావాల్సి వచ్చింది. పంచాయతీ రాజ్, ఎయిడెడ్ గవర్నమెంట్ పాఠశాలలతో కలిపితే దాదాపు 35,000 ఖాళీలున్నాయి. అట్లాగే గ్రేహౌండ్స్, ఏ.ఆర్. పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్సైలు, తదితరులు కలిపితే 35,000 దాకా ఖాళీలుగా ఉన్నాయి. మొత్తంగా చూస్తే 2,48,000 ఖాళీలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి.

మొత్తంగా ఉస్మానియా గానీ, ఇతరత్రా యూనివర్సిటీ పిల్లలందరూ వారికి ఉద్యోగాలు రావాలని కొట్లాడి మనం రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. వచ్చిన తరువాత మనం ఎంతమందికి ఉద్యోగాలు కల్పించామనే లెక్కలు చూస్తే నిజంగా నిరాశాజనకంగా, బాధాకరంగా కూడా ఉంది. ఇప్పటి వరకు ఈ 2,48,000 ఖాళీల్లో కేవలం 56,500 ఉద్యోగాల భర్తీ కొరకు మాత్రమే ప్రకటనలు ఇవ్వడం జరిగింది. ఇందులో కూడా ఎక్కువగా కానిస్టేబుల్స్, ఎస్సైస్ మాత్రమే ఉన్నవి కానీ, మిగతా ఉద్యోగాల ప్రకటనలు పెద్దగా ఏమీ లేవని తెలియజేస్తున్నాను.

రాష్ట్రం వచ్చినప్పటి నుండి Group-I ప్రకటన ఈనాటికి కూడా ఇవ్వలేదు. ఈ ప్రకటన కొరకు చాలామంది నిరుద్యోగ యువత అప్పటినుండి ఇప్పటివరకు ప్రిపేర్ అవుతూ, అవుతూ ఉద్యోగాలకు కావాల్సిన వారి అర్హత వయసు కూడా దాటి పోతోంది. Group-II ప్రకటన ఇచ్చారు, ఇంటర్‌వ్యూ చేశారు కానీ, ఇంతవరకు కూడా వారి సెలక్షన్ లిస్ట్ పెట్టలేదు, అది కూడా అట్లాగే పెండింగ్‌లో ఉంది.

ఈ రకంగా ప్రయారిటైజ్‌లో ఉన్నటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులు అలా ఉన్నాయి, ఉద్యోగాల పరిస్థితి ఇట్లా ఉంది. అట్లాగే ప్రయారిటైజ్‌లో ఉన్నటువంటిది ఇంకోటి ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలోనే ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకురావడం జరిగింది. రాష్ట్రం వచ్చిన తరువాత ఆ యాక్ట్‌ని స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌గా మార్చుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి సబ్ ప్లాన్ ఫండ్స్ పెద్ద ఎత్తున మళ్లించడం జరుగుతోంది. ఈ రాష్ట్రంలో సామాజిక తెలంగాణ ఏర్పడుతుందని, దళిత-గిరిజనుల బ్రతుకు బాగుపడుతుందని, ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా పెద్ద ఎత్తున నిధులు వచ్చి బాగుపడతామని రక, రకాల ఆలోచనతో ఎదురు చూస్తున్న వారికి నిరాశే ఎదురయింది. ఈ లక్ష్యాలతోనే రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. ఆరు సంవత్సరాల తరువాత కూడా ఈ లక్ష్యాలు పూర్తి కాక మళ్లీ తిరోగమనం బడ్జెట్ ప్రవేశపెట్టుకోవడం జరిగింది.

ఈ సబ్ ప్లాన్ క్రింద 2013-14లో రూ. 3,605కోట్లు కేటాయిస్తే, కేవలం రూ.2,105 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది, అంటే ఇంకా 42శాతం నిధులు కేటాయించనేలేదు. 2014-15లో రూ. 7,579 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ.2,936 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది, అంటే 38.74 శాతం నిధులు కేటాయించనేలేదు. 2015-16లో రూ. 8, 089 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ. 4,682 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది, అంటే 57.89 శాతం నిధులు కేటాయించనేలేదు. 2017-18లో రూ. 14,375 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ.10,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చూపించి, అంటే 70.81 శాతం నిధులు కేటాయించి మిగతా నిధులు వదిలేశారు. 2018-19లో రూ.16,452 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ.7,676 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టామని చూపిస్తున్నారు. ఈ సంవత్సరం ఇంకా నేను చూపించలేదు. ఇప్పటివరకు మొత్తంగా రూ. 60,585 కోట్లు కేటాయిస్తే, ఇందులో కేవలం రూ. 32,837 కోట్లు మాత్రమే ఖర్చు చేసి దాదాపు 50 శాతం నిధులని ప్రక్కదోవ పట్టించారు. యాభై శాతం నిధులు అంటే దాదాపు ఇంకొక రూ. 30,000 కోట్లు. ఈ ఆరు సంవత్సరాల్లో దళిత/గిరిజనుల కొరకు కేటాయింపులు జరిగి ఉండి ఉంటే ఈ రాష్ట్రంలో మనం మొదలు పెట్టుకున్నటువంటి ఆశ్రమ పాఠశాలల భవనాలు అన్నీ వచ్చి ఉండేవి.

2.10 మ. దళితులకు మూడు ఎకరాల భూమి, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకొరకు ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. వాటి కొరకు కొంత కేటాయింపులు మనం చేసుకుని ఉండేవాళ్లం. ఇవీ మన ప్రాధాన్యాలు. నేను ఎందుకు చెబుతున్నానంటే- గ్రామాలలో మేము తిరుగుతున్నప్పుడు ఆ నాడు ఇందిరమ్మ ఇళ్లను తీసుకున్నవారు సగం పూర్తి చేసుకుని, బిల్లులు రాక, పనులు సగంలో ఆగిపోతే, తలుపులు, కిటికీలు లేక, కూలికి వెళ్లినవారు ఇంటికి తిరిగివచ్చేసరికి వారి సరుకులుగాని, ఆహారపదార్థాలు గాని కుక్కలో, కోతులో వారి అన్నాన్ని తినిపోతున్న దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి మనం గ్రామాల్లో చూస్తున్నాము. అందుకోసమైనా ఈ కేటాయించిన నిధులనైనా వారి కొరకు ఖర్చుపెడితే, వాళ్లందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వడానికి అవకాశం ఉండేది. ఇది మన ప్రాధాన్యం. ఈ రాష్ట్ర ప్రభుత్వం దీని మీద తప్పనిసరిగా దృష్టి సారించాలని నేను కోరుతున్నాను.

అలాగే మూడు ఎకరాల భూమికి సంబంధించిన అంశం మరియు నిరుద్యోగభృతి. ఈ నిరుద్యోగభృతి ఎప్పటినుంచి ఇస్తారు, ఎంత మొత్తం ఇస్తారనేది చెప్పలేదు. మీరు అందించబోయే ఈ భృతి గురించి దాదాపు 20 లక్షల మంది యువత ఎదురుచూస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఒకవేళ నా లెక్కలు కొంచెం అటుఇటు అయితే, ప్రభుత్వం సరిచేయవచ్చు. వారికొరకు రూ.7,50 కోట్లు విడుదల చేస్తే తప్ప, నిరుద్యోగభృతి ఇవ్వలేనటువంటి పరిస్థితి. ఇకపోతే దాదాపు ఇరవై లక్షల మంది ప్రజానీకం డబుల్ బెడ్ రూం ఇళ్ల కొరకు ఎదురుచూస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రెండు లక్షల డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మిస్తున్నామని, అందరికీ ఇస్తామని చెబుతున్నది. అందరికి ఇళ్లు ఇవ్వాలంటే దాదాపు లక్ష కోట్ల రూపాయల వరకు అవసరముంటుందని లెక్కలు చెబుతున్నాయి. అలాగే ఏడు లక్షల కుటుంబాలు మూడు ఎకరాల భూమి కొరకు ఎదురుచూస్తున్నాయి. వారందరికి భూమి ఇవ్వాలంటే దాదాపు 21 లక్షల ఎకరాల భూమి సంపిణీ జరగవలసి ఉంది.

అదే విధంగా కేజి టు పిజి విద్య. ప్రతి మండలానికి కనీసం మూడు స్కూల్స్ పెడతామని చాలా గొప్పగా మన మ్యానిఫెస్టోలో చెప్పాం. ఆ రకంగా పెట్టాలంటే మొత్తం 1,752 రెసిడెన్షియల్ స్కూల్స్ కావాలి. బిల్డింగులు పూర్తి కావాలంటే రూ. 35,000 కోట్లు ఖర్చు పెట్టాలి. ఇళ్లుగాని, భూమి గాని, విద్యగాని, ఆరోగ్యం గాని ప్రాధాన్యతా అంశాలు. ఈ రోజు రాష్ట్రం అంతా రోగాలమయం అయిపోయింది. మేము చాలా ముందుగానే నీలోఫర్ ఆసుపత్రి సందర్శించి పరిస్థితి గురించి రాష్ట్రప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. చాలా ప్రమాదకర పరిస్థితులు రాబోతున్నాయి, ఇప్పటికైనా మేలుకొని ఏదైనా చేయండని ప్రభుత్వానికి చెప్పాము. కదలిక లేకపోగా, ప్రభుత్వం తరపున మీడియాలో ప్రతిపక్షాలు కావాలనే అల్లరి చేస్తున్నాయి, ఇందులో వాస్తవం లేదని ప్రకటనలు ఇచ్చారు. అప్పుడు మేము ప్రభుత్వ దృష్టికి విషయం తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి మొదలుపెట్టి, అన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రుల పర్యటనకు మేము సిఎల్పి తరపున వెళ్లాము. ఒక్కొక్క ఆసుపత్రిలో పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది.

(అంతరాయం)

ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశం. ప్రతి ఊరిలోనూ జ్వరాలు వ్యాపించాయి. ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, ములుగు, మహబూబాబాద్ ఆసుపత్రులను చూశాము. ఇంకా ఇతర ఆసుపత్రులను కూడా చూసి, తమరి ద్వారా రాష్ట్రప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాను. కొన్ని చోట్ల రాష్ట్ర ప్రభుత్వం 200 పడకల ఆసుపత్రులుగా ప్రకటించింది. ఆరోగ్య శాఖ మాత్రం దానిని 100 పడకలు ఆసుపత్రిగా చెబుతోంది. డ్రగ్ కంట్రోల్ వారేమో 50 పడకల ఆసుపత్రిగా చెబుతూ, మందులు పంపుతున్నారు. ఇది చాలా

ఆసుపత్రులలో, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో జరుగుతున్నది. అంటే ప్రభుత్వ శాఖల్లోనే ఒకదానికొకటి పొంతన లేకుండా ఉన్నది. చాలా ఆసుపత్రులలో గత ఆరు సంవత్సరాల నుండి డాక్టర్ల రిక్రూట్‌మెంటు లేదు. నర్సుల రిక్రూట్‌మెంటు కూడా లేదు. టెక్నీషియన్స్ రిక్రూట్‌మెంటు లేదు.

ఆసుపత్రులలో అవసరమైన వైద్య పరికరాలు లేవు. బెడ్లు, బెడ్‌షీట్స్ సరిపోను లేవు. ఒక్కొక్క బెడ్ మీద ముగ్గురు, నలుగురు పేషెంట్లని పడుకోబెడుతున్నారు. మెట్లమీద, కుర్చీల మీద కూడా రోగుల్ని పడుకోబెడుతున్న సంఘటనలను మనం చూస్తున్నాము. ఈ రకంగా రోగులకు ట్రీట్‌మెంటు చేస్తుంటే మాకు అనిపించింది నిజంగా మనం నాగరిక సమాజంలోనే ఉన్నామా అని. ఈ పరిస్థితి చూస్తుంటే మాకు చాలా ఆందోళనగా ఉంది. కాబట్టి తమరి ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చాలా స్పష్టంగా ఒకటి చెప్పదలచుకున్నాను. ఈ వ్యవస్థ అంతటికి కారణం ఆరు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలకు శానిటేషన్ ఫండ్స్ విడుదల చేయకపోవడం, మిత్రులు అక్బరుద్దీన్‌గారు చెప్పినట్లు మున్సిపాలిటీలకు డ్రైనేజీ వ్యవస్థలకు తగినన్ని నిధులు లేకపోవడం, ఈ పరిస్థితులన్నిటి కారణంగా గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం జ్వరాలతో, విషజ్వరాలతో ఉక్కిరిబిక్కిరయిపోతున్నది. వరంగల్ ఆసుపత్రిలో స్వైన్‌ఫ్లూ కేసులు ఏడెనిమిది రికార్డయినట్లు చెప్పారు. నేను ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. పరిస్థితి ఇంత బాధాకరంగా ఉంది. వెంటనే డాక్టర్లను నియమించండి. బెడ్ల సంఖ్యను పెంచండి. మందులు పంపించండి. ఆరోగ్య శాఖ మంత్రిగారేమో మరి ఓనర్లని చెప్పి, ఆయన ఆ పనిలో ఉన్నాడు. ఆసుపత్రులు, రోగులను పట్టించుకునే పరిస్థితి లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను చెప్పే విషయాలన్నీ కూడా రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేవే. మీరు కూడా ఆసుపత్రుల గురించి పేపర్లలో చూస్తూ ఉంటారు. చాలా బాధాకరంగా ఉంది అక్కడి పరిస్థితి. ఈ రోజు పేపర్లలో ఖమ్మం ఆసుపత్రి గురించి ఫోటోలు వచ్చాయి. అక్కడ వరండాలలో పేషెంట్లని పడుకోబెట్టి వైద్యం చేస్తున్నారు. ఈ జబ్బులు చాలా ఖరీదైనవి. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే అన్ని రకాల టెస్టులు రాస్తుంటారు. అంత బాధాకరమైన పరిస్థితుల్లో ఉన్నాం. వీటి గురించి తప్పనిసరిగా చూడాలని కోరుతున్నాను.

ఇందాక గౌరవ మంత్రిగారు ఐటిఐఆర్ గురించి సమాధానం చెప్పేటప్పుడు చెప్పారు. అది కూడా మనకు సంపదను సృష్టించే రంగమే. ఆ నాడు దీనిని మనకు యుపిఏ ప్రభుత్వం కేటాయించింది. ఆ తరువాత మారిన రాజకీయ పరిస్థితులు, రాష్ట్ర విభజన, ఆందోళనలు, బిల్లులు, రాష్ట్ర ఏర్పాటుకు కావలసిన బిల్లును పాస్ చేసుకోవడం వంటి అంశాల మీద దృష్టి సారించుకున్నాము. నాకు తెలిసినంత వరకు, if I am right, Bifurcation Actలో ఐ.టి.ఐఆర్ ప్రాజెక్టుని కూడా పెట్టారని నేను ఎక్కడో చదివాను. ఒకవేళ కాకపోయినా గాని, కొత్త రాష్ట్రంగా మనకు రావలసిన దాని గురించి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి, ఐటిఐఆర్ ప్రాజెక్టుని తెచ్చుకుని ఉంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చేవి. మంత్రిగారు దాని కొరకు ఇప్పటికైనా పోరాటం చేయాల్సిందే. ప్రాజెక్టుని తెచ్చుకోవలసిందే.

అదే విధంగా విభజన చట్టంలో పేర్కొన్నట్లు మనకు రావలసిన రైల్వేకోచ్ ఫ్యాక్టరీగాని, బయ్యారం ఉక్కు కర్మాగారం గాని ఇవన్నీ కూడా మనకు ఇచ్చిన హామీలు. వీటిని సాధించడం కొరకు మనం పోరాటం చేయవలసిందే. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి, వాటిని తెచ్చుకోవలసిందే.

2.20 మ. అధ్యక్షా, ఇంకొక సమాచారం కూడా మీకు ఇస్తున్నాను. 2014 సంవత్సరంలో State Government has entered into an MoU with Indian Railways for construction of new broad-gage railway line 121 KM from Vikarabad to Makthal with an estimated cost of Rs.787 crores. 2014 సంవత్సరం నుండి ఇది ఇంకా పెండింగ్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కార్యకలాపాలు చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి కాంట్రిబ్యూషన్ ఇస్తే, మేము చేయడానికి సిద్ధంగా ఉన్నామని రైల్వే శాఖ వారు చెప్తున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ అవడం వల్ల ఈ రాష్ట్ర రెవెన్యూ పెరగడానికి అవకాశం ఉంది. అదే ప్రాంతంలో నేవల్ శాఖకు సంబంధించిన ఒక పెద్ద ప్రాజెక్టు ఈ రాష్ట్రానికి రావడానికి Indian Navy is willing to establish low frequency radar station at Poodur Mandal, Parigi Assembly Constituency, Vikarabad District with an investment of Rs.1,800 crores. ఇది కూడా అప్పటి నుండి పెండింగ్‌లో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వద్దకు అడ్మిరల్ వచ్చి కలవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ సమయం ఇవ్వడంలేదని నేవీ శాఖ వారు చెప్తున్నారు. ఇటువంటి ప్రయారిటైజ్‌గా ఉన్నటువంటివి వదిలేసి కేవలం కాళేశ్వరం, రీడిజైన్ చేసిన సీతారామా ప్రాజెక్టు, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టుల మీద దృష్టి పెట్టి, మిగతా వాటిని అన్నింటినీ గాలికి వదిలేయడం వలన రాష్ట్ర ప్రభుత్వానికి రాబడి లేక ఆందోళనకరంగా మారింది. అద్భుతంగా ఉండాల్సిన తెలంగాణ రాష్ట్రం ఈరోజు

దివాళా తీసిన రాష్ట్రంగా మారడం అనేది బాధాకరమని తెలియజేస్తున్నాను.

వచ్చిన రాబడులను దయచేసి ప్రయారిటైజ్ చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఇన్‌కమ్ జనరేట్ చేయడానికి ఉన్నటువంటి అవకాశాల మీద దృష్టి సారించండి. వాటన్నింటినీ వదిలేసి ఏదో మేము పరిపాలన చేశాము. కాబట్టి, మా పేరు శిలాఫలకాలపైన శాశ్వతంగా ఉండాలి కాబట్టి, ఉన్నటువంటి పాత ప్రాజెక్టులన్నింటినీ చంపేసి కొత్త ప్రాజెక్టుల మీద శిలాఫలకాలను పెట్టుకోవడం కోసం కొత్త ప్రాజెక్టులను మొదలు పెడితే రాష్ట్రం ఈ రకంగానే తయారవుతుందని తెలియజేస్తున్నాను. ఒకే సంవత్సరంలో రూ. 36,000 కోట్లు తగ్గించి బడ్జెట్ ప్రవేశ పెట్టుకున్నాము. రేపొద్దున్న యాక్చువల్స్‌కి వచ్చేటప్పటికి మరొక 10 నుండి 15 వేల కోట్ల రూపాయలకు తగ్గుతుంది. అంటే మీరు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన దానికి యాక్చువల్స్‌కి రూ. 55 వేల కోట్లతో ఈ రాష్ట్ర బడ్జెట్ కనిపిస్తుంది. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉండడం కోసమే మీరు ఈ రోజు చేతులెత్తేశారని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. ఆయా హామీలిచ్చే మీరు వచ్చారు. కాబట్టి, మీరు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిందే.

ఉదాహరణకు మైనారిటీలకు సంబంధించిన లెక్కలు చూస్తే ఇంకా బాధ అనిపిస్తోంది.

మిస్టర్ స్పీకర్:- భట్టి విక్రమార్క గారూ, ఇప్పటికే గంటా ఇరవై నిమిషాలు పూర్తయింది. ముగించండి.

అధ్యక్షా, ముగించేస్తున్నాను. ఎంత సేపు మాట్లాడితే అంత సేపు మాట్లాడనివ్వండి. తద్వారా ప్రజలకు కూడా తెలియాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

మైనారిటీ శాఖకు సంబంధించి ఇచ్చిన డబ్బులన్నీ ఎక్కడా కనపడడం లేదు. నేను రైట్ టు ఇన్ఫర్‌మేషన్ యాక్ట్ ద్వారా ఈ సమాచారాన్ని తీసుకున్నాను. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలే నేను చెబుతున్నాను. 2017-18 సంవత్సరంలో బ్యాంక్ లింక్డ్ స్కీమ్స్ మైనారిటీస్‌కి ఇస్తామని చెప్పి రూ.150కోట్లు బడ్జెట్‌కేటాయించారు. బడ్జెట్ విడుదలకు వచ్చే సరికి రూ.110కోట్లు అని చెప్పారు. అడ్జెస్ట్‌మెంట్‌కి వచ్చే సరికి రూ.22కోట్లు చేసేశారు. రూ.150 కోట్లలో యాక్చువల్ రియలైజేషన్ రూ.70 కోట్లకే వచ్చేసింది.

అదే విధంగా 2017-18 సంవత్సరంలో ట్రైనింగ్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ కోసం రూ.12కోట్లు రిలీజ్ చేస్తున్నామని చెప్పి రూ. 9 కోట్లకే కుదించేసి, రూ. 4.91 కోట్లకు అడ్జెస్ట్ చేసి ఆర్థిక శాఖ దగ్గర పెండింగ్ పెట్టేశారు. మైనారిటీ శాఖకు సంబంధించి మేము చేస్తున్నాం అని చెప్పిన లెక్కలు కూడా అంత గొప్పగా ఏమీ లేవు. చెప్పేవన్నీ ఒకలాగ, యాక్చువల్ రియలైజేషన్‌కి వచ్చే సరికి ఈ రకంగా ఉన్నాయి. నిరుద్యోగం, వ్యవశాయం, విద్య ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఏ శాఖలో కూడా అభివృద్ధి కనపడడం లేదు. ఏ రాష్ట్రమైతే విద్య, వైద్యం విషయంలో దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తారో ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ రాష్ట్రంలో ఈ రెండూ వెనుకబడిపోయాయి. ఈ రాష్ట్ర పరిస్థితి ఈ విధంగా ఉంటే, అంతిమంగా మీరు చేయాలని ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా ఉండడం కోసమే ఆనాటి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్, ఈనాటి ప్రపోజ్డ్ బడ్జెట్ ప్రవేశ పెట్టి, చేతులెత్తేసి మావల్ల కాదు, మేమేమీ చేయలేమని చెప్పి ఈ రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఈ రాష్ట్రాన్ని బాగు చేయడం కోసం మీరైనా ఈ ప్రభుత్వానికి మార్గదర్శకసూత్రాలు చెప్పాల్సిందిగా మీకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి):- అధ్యక్షా, 2019-20 సంవత్సరానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంశం మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇంతకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాట్లాడుతూ, చెప్పినటువంటి మాటలను మనం ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ఎందుకంటే, 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఎలాంటి అవగాహన, సమాచారం లేకుండా ఉన్నటువంటి పరిస్థితి నుండి పూర్తి స్థాయి బడ్జెట్ తయారు చేసుకునే స్థాయికి వచ్చారు. అందుకోసం అంతకు ముందే కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక శాఖలో సలహాదారునిగా పని చేసిన జి.ఆర్. రెడ్డి గారిని రిక్వెస్ట్ చేసి తెలంగాణ రాష్ట్రానికి ఆర్థిక సలహాదారునిగా ఉండాలని విజ్ఞప్తి చేసి, ఒక ప్రాతిపదికను ఏర్పాటు చేసుకుని, ఈ ఐదు సంవత్సరాల కాలం బడ్జెట్‌లతో ఈ రాష్ట్ర ప్రగతిని ఏరకంగా ముందుకు తీసుకెళ్లారో మనందరం గమనించాలని సభ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

(గౌరవ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఏం చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం అనుకున్న లక్ష్యాలను సాధిస్తుంది, దేనికోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాము, ఆ లక్ష్యాలను చేరాలంటే ఎలాంటి మార్గాలను ఎంచుకోవాలి, దానికి రావాల్సిన ఆదాయ వనరు ఏమిటి, దానిని ఏ విధంగా ఖర్చు

చేసుకోవాలి వంటివన్నీ నిర్ధారించుకోవడం కోసం, తయారు చేసుకోవడం కోసం, ఒక ప్రణాళికను రూపొందించుకోవడం కోసమే దాదాపు సంవత్సర కాలం పట్టింది. వాటన్నింటినీ అధిగమిస్తూ, ఒక్కొక్కటిగా చీకటి కోణాలను చేధిస్తూ, తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్లారు. కాబట్టే, కేసీఆర్ గారి సారధ్యంలోనే మా బతుకులు బాగుపడతాయనే నమ్మకంతోనే మరో మారు పూర్తి స్థాయి మెజారిటీతో తెలంగాణ ప్రజలు పూర్తి విశ్వాసంతో వారిని మరల ముఖ్యమంత్రిగా, మమ్మల్నందరినీ ఎమ్మెల్యేలుగా ఈ సభకు పంపిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

గతంలో ఉన్న పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుతం ఏర్పడ్డ పరిస్థితులను చాలా స్పష్టంగా కేసీఆర్‌గారు కుండ బద్దలు కొట్టినట్టుగా, తెరిచిన పుస్తకంలాగా, రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి ఇది. దీనికి పలానా పలానా కారణాలు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు కావచ్చు, కొనుగోలు శక్తి సామర్థ్యం ప్రజల దగ్గర తగ్గిన పరిస్థితి కావచ్చు, నెలకొన్న ఆర్థిక మాంద్య పరిస్థితిని అర్థం చేసుకుని నిక్కచ్చిగా, నిజాయితీగా, ధైర్య సాహసాలతో, వేరే వారు చెప్తే పూర్తి స్థాయిలో క్రిందికి చేరుతుందో లేదో, నేనే బడ్జెట్ ప్రవేశ పెట్టి, ప్రజలకు అర్థవంతంగా అర్థమయ్యే విధంగా చెబుతానని వచ్చిన నేపథ్యాన్ని మనమందరం అభినందించాలని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. లేని దానిని డాంబికం ప్రదర్శించి, లేని దానిని ఏదో ఉన్నదని లెక్కలు చెప్పి, పాత సీసాలో కొత్త సారా, లేక కొత్త సీసాలో పాత సారా అని ఒకరినొకరు విమర్శించుకునే పరిస్థితిని పక్కన పెట్టి, వాస్తవంగా ప్రజలకు దగ్గరగా ఉన్నటువంటి పరిస్థితిని వివరిస్తూ, వాస్తవ బడ్జెట్‌ను కేసీఆర్‌గారు ప్రవేశ పెట్టారనే విషయాన్ని మీ అందరి దృష్టికి తీసుకొస్తున్నాను.

2.30 ము. వాస్తవంగా ప్రజలకు దగ్గరగా ఉన్న పరిస్థితిని వివరిస్తూ వాస్తవ బడ్జెట్‌ను ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. వాస్తవ పరిస్థితిని వివరించి బడ్జెట్ పెట్టాలంటే కూడా ధైర్యం ఉండాలి. కాబట్టి మనమందరం ముఖ్యమంత్రిగారిని అభినందించాలి. ఆర్థిక మాంద్యం, జిడిపి, స్టేట్‌కు సంబంధించి జిఎస్‌డిపికి, పెరుగుతున్న వృద్ధి రేటు, తగ్గిన వృద్ధి రేటు పరిస్థితుల మీద భట్టిగారు, అక్బరుద్దీన్ ఓవైసీగారు మాట్లాడినా ప్రజలకు పూర్తి స్థాయిలో అర్థం కాకపోవచ్చు. చాలా సింపుల్‌గా ప్రజలకు అర్థం కావాలంటే ఒక్క మాటలో చెప్పే ప్రయత్నం నేను చేస్తాను. స్థూల జాతీయోత్పత్తికి సంబంధించి నేను రోడ్డు మీద వెళుతున్నప్పుడు నాకు రూ.500 నోటు దొరికితే, నేను వెళ్లి రూ.500లతో బుక్‌షాపులో ఏదైనా ఒక పుస్తకాన్ని కొనుక్కుంటే, ఆ బుక్ షాపు అతను అదే రూ.500 లతో రెస్టారెంట్‌లో మధ్యాహ్నం భోజనం చేస్తే, రెస్టారెంట్ అతను రూ.500 లతో సాయంత్రం సినిమాకు వెళితే, ఆ సినిమా హాల్ యజమాని రూ.500లతో సాయంత్రం ఏదైనా క్యాబ్‌లో ప్రయాణించి రూ.500 ఖర్చు చేస్తే, నాలుగుసార్లు ఒకే రూ. 500ల నోటు నలుగురికి సంబంధించిన అవసరాలను తీరుస్తుంది. నలుగురికి ఆదాయాన్ని సమకూరుస్తుంది. అంటే, రూ. 2000లుగా ఆ రోజు అది స్థూల జాతీయోత్పత్తిగా కనపడుతుంది. అలా కాకుండా నాకు రూ.500గా దొరికిన నోటును జేబులో పెట్టుకొని ఖర్చు చేయకుండా ఉంటే రూ.2000లు ఎక్కడా కనపడదు. ప్రజలకు కొనుగోలు సామర్థ్యం, ఖర్చుపెట్టే సామర్థ్యం తగ్గినప్పుడు ఆర్థిక మాంద్యం కనపడుతుంది. ఇది వాస్తవ పరిస్థితి. ఆ సామర్థ్యం తగ్గడానికి కారణాలను అన్వేషించి వాటిని పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలి. ఆర్థిక మాంద్యం అంశం దేశానికి సంబంధించిన విషయం కాబట్టి పూర్తి స్థాయిలో మన కంట్రోల్‌లో ఉండదు, కేంద్రప్రభుత్వం కంట్రోల్‌లో ఉంటుంది కాబట్టి వాటిని గమనించుకుంటూ ఉన్న బడ్జెట్‌ను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అయినా సరే అనుకున్న లక్ష్యాలను ఏ విధంగా ఛేదించాలనే విషయాలను ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు.

ఎంత ఆర్థిక మాంద్యం ఉన్నా, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు ఇప్పుడున్నటువంటి ద్రవ్యలోటు కనిపించినా నేను మాత్రం ప్రాధాన్యతా అంశాలను పక్కన పెట్టే పరిస్థితి లేదని, అందులో మొదటిది సంక్షేమ రంగం, రెండవది రైతు సంక్షేమం, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు వాటన్నింటిని కూడా తప్పకుండా పూర్తి చేసి తీరుతా అని ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌లో ప్రధానంగా ప్రస్తావించారు. టిఆర్ఎస్ పార్టీకి కానీ, తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రాధాన్యతా అంశాలు కనపడడం లేదని ఇందాక భట్టి విక్రమార్కగారు మాట్లాడారు. పైన చెప్పిన మూడు రంగాలకు ప్రాధాన్యత ఉన్నది. ఎంత ఇబ్బందికర పరిస్థితుల్లో రాష్ట్రం ఉన్నా కూడా ఈ రంగాలకు మేము ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది కలుగనివ్వమని చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. మనం కూడా అర్థం చేసుకోవాలి. గతంలో రూ. 6247 కోట్ల నుంచి రూ. 11305 కోట్లకు నెలకు ఖర్చు పెట్టే సామర్థ్యం రాష్ట్రం సాధించగలిగిందంటే దూరదృష్టితో ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి రూపొందించిన ప్రణాళికలే కారణమని అందరూ అర్థం చేసుకోవాలి. అవినీతి రహిత పాలన కావచ్చు, అదే విధంగా అనుకున్న లక్ష్యాలు క్రింది స్థాయి వరకు చేరే విధంగా ఎలాంటి ప్రణాళికలు తీసుకోవచ్చనే విషయాలను మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

J-129-11

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఉన్న జిఎస్‌డిపి సగటు వృద్ధి రేటు 4.2శాతం ఉంటే, ప్రస్తుతం 10.5 శాతంగా ఉన్నది. నేను చెప్పిన సగటు వృద్ధి రేటు కూడా స్థిర రేట్లకు సంబంధించినది. ఇప్పుడున్న ప్రస్తుత రేట్లకు సంబంధించి 2013-14 నాటికి పూర్తైన నాటికి నాలుగు లక్షల యాభై ఒక్కవెయ్యి ఐదు వందల ఎనభై కోట్లు ఉంటే, ప్రస్తుతం రాష్ట్రసంపద విలువ ఎనిమిది లక్షల అరవై అయిదు వేల కోట్ల ఆరు వందల ఎనభై ఎనిమిదిగా ఉన్నది. ఇంత గొప్పగా అయిదు సంవత్సరాల కాలంలో రెండున్నర రెట్లు పెంచే విధంగా ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేశారు.

మూలధన వ్యయం కూడా గతంలో 11.2 శాతం ఉంటే నేడు దాదాపు 16.9 శాతంగా ఉన్నది. రాష్ట్రాలన్నింటిని సగటున చూస్తే 14.2 శాతం మాత్రమే ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ మూలధన వ్యయం అయితే 12.8 శాతం మాత్రమే ఉంటుంది. వీటన్నింటిని మనం అధిగమిస్తున్నాము. ఇంత ఎక్కువ ఆర్థిక మాంద్యం రాష్ట్రంలో కనిపిస్తున్నప్పటికీ మిగతా రాష్ట్రాల కంటే మనం చాలా బెటర్‌గా ఉన్నామని ముఖ్యమంత్రిగారు ప్రస్తావించిన విషయాన్ని మీకందరికి నేను గుర్తు చేస్తున్నాను. గత పది సంవత్సరాల కాలంలో మూలధనవ్యయం క్రింద అప్పుడున్న ప్రభుత్వాలు తెలంగాణకు ఖర్చుపెట్టింది రూ. 5452 కోట్లు అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేవలం అయిదు సంవత్సరాల కాలంలోనే దాదాపు లక్షా మూడు వేల అయిదువందల యాభై ఒక్క కోట్ల రూపాయలు ప్రజల ఉపయోగం కోసం ఖర్చు పెట్టిన కార్యక్రమాల కోసం వినియోగించాము.

బడ్జెటేతర నిధుల నుంచి కూడా దాదాపు అరవై అయిదు వేల ఆరు వందల పదహారు కోట్లను కలుపుకొని మొత్తంగా చూస్తే ఒకలక్షా అరవై అయిదు వేల నూట అరవై ఏడు కోట్ల రూపాయలు ఇప్పటివరకు మనం ఖర్చు పెట్టడం జరిగింది. మూలధనం ఖర్చు అన్న ప్రస్తావన ఎందుకు తెస్తున్నామంటే మూలధనం ఖర్చు రావడం వల్ల ప్రజల్లో కొనుగోలు సామర్థ్యం పెరుగుతుంది. మనం ఇచ్చిన స్కీమ్ క్రింది వరకు వెళ్లి ప్రజలకు చేరుతుంది. ప్రజలకు కొనుగోలు సామర్థ్యం పెరిగితేనే మళ్లీ ట్యాక్స్ రూపంలో రిటర్న్ వచ్చి ప్రభుత్వం యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంటుంది.

ముఖ్యమంత్రిగారు తీసుకునే ఎలాంటి స్టెప్స్ అయినా ప్రాధాన్యతా క్రమంగా పేదప్రజలకు అనుకూలంగా ఉంటాయి. ప్రజలే కేంద్రంగా ఉంటారనే విషయాన్ని ఇప్పటివరకు అమలు పరుస్తున్న సంక్షేమ కార్యక్రమాలే దానికి ఆదర్శం, నిదర్శమనే విషయాన్ని మీరందరి దృష్టికి తీసుకొస్తున్నాను. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశాన్ని మించి పోయి తెలంగాణ రాష్ట్రం సగటు ఆదాయ వృద్ధి రేటులో 21.49శాతంగా ఉండి దేశంలోనే నెం.1రాష్ట్రంగా ఉన్నదంటే మన ఆలోచనా విధానం ఏ రకంగా ఉన్నది, మన రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగా పని చేస్తున్నదన్న విషయాన్ని అందరూ గమనించాలి.

సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారు వాటి ప్రాధాన్యత ఏమిటి, కొన్ని కార్యక్రమాలు చేస్తున్నారు, కొన్ని కార్యక్రమాలు చేయడం లేదని ప్రతిపక్షంవారు మాట్లాడారు. అప్పుల గురించి కూడా మాట్లాడారు. దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఎఫ్‌ఆర్‌బిఎమ్ పరిధికి లోబడి మాత్రమే అప్పులు చేస్తామని చెప్పారు. వాస్తమే, ఫిస్కల్ రెస్పాన్సిబిలిటి, బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్ 2003లో వచ్చింది. దానికి లోబడి ఎవరైనా సరే జిఎస్‌డిపిలో మూడు శాతానికి దాటి అప్పులు చేయడానికి వీలు లేదు. మనకున్న సోర్స్ ఇంకా బాగా మెరుగ్గా కనిపిస్తే పాయింట్ ఐదు శాతం కేంద్రప్రభుత్వం నుండి అప్పులు తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనికి కూడా కొన్ని నిబంధనలు ఉంటాయి. తప్పకుండా రాష్ట్ర జిఎస్‌డిపి సర్‌ప్లస్‌లో కనపడాలి. అదేవిధంగా జి.ఎస్.డి.పి. పరిధి 25 శాతం కంటే లోపల ఉండాలి. కనీస ధరలకు సంబంధించిన వృద్ధి రేటు 14 శాతం దాటి ఉండాలి. స్థిర ధరలకు సంబంధించిన వృద్ధి రేటు 10 శాతం దాటి ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని నియమ నిబంధలకు లోబడి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెచ్చుకోవడానికి వీలు ఉంటుంది. దయచేసి ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు భట్టిగారు గమనిస్తే బాగుంటుంది. ఇంత ద్రవ్యలోటు కనిపిస్తూ, ఆర్థిక మాంద్యం ఉండి విపత్కర పరిస్థితులు కనిపిస్తున్నా రెండు వేల కోట్ల సర్‌ప్లస్ లో తెలంగాణ రాష్ట్రం ఉన్నది. కేంద్ర ప్రభుత్వమే చెప్పింది ఎన్.కె. సింగ్ కమిటీ ద్వారా ఎఫ్.ఆర్.బి.ఎమ్. పరిధిలో ఉన్న రాష్ట్రాలు ఏమి అప్పులు చేస్తున్నాయి. రాష్ట్రాల యొక్క అప్పుల పరిస్థితి ఏమిటని కనిపెట్టమని వారికి బాధ్యత అప్పజెప్పితే వారు అన్ని రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసి సగటున రాష్ట్రాల్లో ఉన్న అప్పుల పరిస్థితి 25 శాతం సగటు పరిస్థితి వస్తే 21 శాతం లోపే మన రాష్ట్రం ఉన్నది. మన రాష్ట్రం గురించి వారు ఇంకా మంచిగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఎఫ్‌ఆర్‌బిఎమ్ పరిధికి, సగటుకు లోబడి ఉండి రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోయే ప్రయత్నం చేస్తున్నారని కేంద్రప్రభుత్వం నియమించిన ఎన్.కె. సింగ్ కమిటివాళ్లు స్టేటస్ పేపర్ ఆన్ పబ్లిక్ డెట్ అని ఒక పేపర్‌ను రిలీజ్ చేశారు. అందులో ప్రస్తావించిన అంశాన్ని కూడా మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశాను. అన్ని రాష్ట్రాల యావరేజ్‌తో పోల్చినప్పుడు తెలంగాణ రాష్ట్రం ఇంకా మంచిగా ఉండి ముందుకు వెళ్లే ప్రయత్నం

చేస్తున్నది. పెద్దపెద్ద కంపెనీలు మరీ ముఖ్యంగా మోటారు వాహనాలు కంపెనీలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. పార్లేజీ లాంటి బిస్కెట్ కంపెనీ పది వేల మంది ఉద్యోగస్తులను తొలగించింది. అంటే, ప్రజలు బిస్కెట్లను కొనుక్కునే పరిస్థితిలో లేని ఆర్థిక మాంద్యంలో దేశం కొట్టుమిట్టాడున్నది.

2.40 మ. గతంలో మనుషులు వేసుకునే లోదుస్తులైన డ్రాయర్ కూడా కొనుక్కోలేని పరిస్థితుల్లో లేకుంటే, ఇది ఆర్థిక మాంద్యం అనేవారు. దానికి డ్రాయర్ ఇండెక్స్ అనే పేరుండేది. కానీ ఈరోజు బిస్కెట్స్ కొనుక్కోలేని పరిస్థితిని బిస్కెట్ ఇండెక్స్‌గా చూపిస్తూ ఆర్థికమాంద్యం మీద మాట్లాడే పరిస్థితి భారతదేశంలో నెలకొన్నదంటే, దయచేసి మనందరం కూడా గుర్తు పెట్టుకోవాలి. ఆర్థికమాంద్యాన్ని కూడా అధిగమించి ముందుకు పోవడానికి ఎలాంటి లక్ష్యాలను తీసుకుపోవచ్చో, కేసిఆర్ గారు ఈరోజు బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన అంకెలే మనకు అర్థమవుతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

ఏ ఒక్క ప్రాతిపదిక లేదు, ప్రాధాన్యత లేదు, సహేతుకంగా లేదు, మీరు చెప్పే కారణాలు మాకు కారణాల లాగా కనిపించడం లేదు, ఓట్ ఆన్ అకౌంట్‌లో రూ.36,000 కోట్లు తగ్గిపోయిందనే మాటను గౌరవ సభ్యులు చెబుతున్నారు. కాబట్టి ఈ అంశం గురించి ప్రస్తావిస్తాను. ప్రభుత్వం ఇంటికొక ఉద్యోగం ఇస్తుందని వారు మాట్లాడారు. ఇది సత్య దూరం. ఇంతకుముందే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తామని కేసిఆర్ గారు మాట్లాడినట్లు, మా దగ్గర వీడియో క్లిపింగ్ కూడా ఉందని వారు చెబుతున్నారు. శివన్నగూడెం ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా కేసిఆర్ గారు అక్కడికి విచ్చేసినప్పుడు, అక్కడ భూములు, ఇండ్లు కోల్పోయి ఇబ్బంది పడుతున్న ప్రజలు వారి దగ్గరకు వచ్చి, సార్, మాకు మేలు చేసే కార్యక్రమం గురించి ఆలోచన చేయమని ముఖ్యమంత్రి గారిని వేడుకోవడం జరిగింది. ఎవరైతే తీవ్రమైన ఇబ్బందులకు గురైనారో, వారికి ఇంటికొక ఉద్యోగం ఇస్తామనే మాటని ముందు, వెనుక వీడియో కట్ చేసి, ఆ ఒక్క పాయింట్‌ను తీసుకుని వచ్చి, పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి ఈ విషయాన్ని గమనించాలని ప్రజలకు మరియు కాంగ్రెస్ నాయకులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

గత సమావేశాల సందర్భంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి స్పెషల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద తయారు చేసిన చట్టం గురించి చర్చ జరిగినప్పుడు సభలో మాతోపాటు, భట్టి గారు కూడా ఉన్నారు. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు అందరిని ప్రగతిభవన్‌కి ఆహ్వానించి, కొత్త చట్టంపై అందరితో చర్చించి, దానిని తయారు చేయడం జరిగింది. ఒకవేళ ఎస్సీలకు కేటాయించిన బడ్జెట్ ఈ సంవత్సరం మిగిలిపోయి ఉంటే, దానిని వచ్చే సంవత్సరానికి క్యారీ ఫార్వర్డ్ చేసే విధంగా చట్టంలో మార్పులు చేసి, ఒక కొత్త చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈరోజు ఎస్సీ, ఎస్టీల గురించి ఆలోచన చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి మన కేసిఆర్ గారు అభినవ అంబేద్కర్‌గా కనిపిస్తున్నారనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈనాడు ఎంతో గొప్పగా కేసీఆర్ గారు ఆలోచన చేసి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతూ, పథకాల అమలు విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఆసరా పింఛన్ పథకాన్ని మొట్టమొదట ప్రవేశపెట్టినప్పుడు ఇచ్చింది రూ.70/-. ఒక గ్రామంలో 30 మందికి మాత్రమే ఈ రూ.70/-ల పింఛన్ ఇస్తామని ఒక నియమం పెడితే, 31వ వ్యక్తి వెళ్లి, నాకు 65 ఏళ్లు దాటాయి కాబట్టి పింఛన్ ఇస్తారా అని అడిగితే, మీ గ్రామంలో 30 మందికే పింఛన్ ఇస్తాం, ఆ 30 మందిలో ఎవరైనా చనిపోయిన తర్వాత రాపో, అప్పుడు నీ పేరు ఎక్కిస్తామని చెప్పారు. వచ్చే రూ.70/- పింఛన్ కోసం ఊళ్లో ఎవరు చనిపోతారా, అని ఎదురు చూస్తూ కూర్చునే దౌర్భాగ్యమైన పరిస్థితులు గతంలో రాష్ట్రం ఉండేది. దాని తర్వాత మరొక నాయకుడు పంచ కట్టుకుని పాదయాత్ర చేసినప్పుడు, ఆయన కట్టుకున్న ధోవతి చూశాం గాని, పక్కన ఉన్న గోతులను చూడలేకపోయాం. రూ.200/-లు పింఛన్ ఇవ్వగానే జేజేలు పలికి, చప్పట్లు కొట్టి మనవాళ్లు వెనకబడి పోయారు. మన దగ్గర రూ.500/-లు కొట్టేసి, చేతిలో రూ.200/-లు పెట్టి వెళ్లిపోయాడు. దానివల్ల రూ.300/- నష్టపోయారు, ఆ విషయం మనవాళ్లకు అర్థం కాలేదు. ఆ పరిస్థితిని కేసీఆర్ గారు అర్థం చేసుకొని నగటున మనిషి ఆధారంతో బ్రతకాలంటే పప్పు, ఉప్పు, చింతపండు కావాలి. దగ్గో, దమ్మో వచ్చి ఆర్.ఎం.పి. దవాఖానకు వెళ్లినప్పుడు సూదిమందుకు రూ.50/- కావాలి, ఈ రూ. 200/-లు ఎవరి ముక్కులకు సరిపోతాయని ఆరోజు వారు ఆలోచన చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గొప్పగా ఆసరా పింఛన్ అమలు చేసుకుందాం, నాకు అవకాశం ఇస్తే మనిషి గౌరవాన్ని పెంచే విధంగా రూ. 1000/- ఇస్తానని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ మాటకు కట్టుబడి కేసీఆర్‌గారు రూ. 1000/- పింఛన్ అమలు చేయడం జరిగింది.

2018 సంవత్సరంలో వారు ఓట్ల కోసం వెళ్లినప్పుడు, ఈ 5 సంవత్సరాల కాలంలో అన్ని ధరలు పెరగడం వలన ప్రజలు పడే ఇబ్బందులను గమనించి, ఆసరా పింఛన్ రూ. 2016/-లకు పెంచుతామని, మీరు నాకు మళ్లీ అవకాశమివ్వమని చాలా మీటింగుల్లో మాట్లాడితే, వద్దు కొడకా, వెయ్యి రూపాయలు ఇచ్చినా చాలు, రెండు వేల రూపాయలు ఇవ్వకపోయినా మిమ్మల్నే మా పెద్ద కొడుకుగా ఆశీర్వదించి, ముఖ్యమంత్రి కేసిఆర్ గారినే గెలిపించుకుంటామని మాట్లాడిన సందర్భాన్ని ఈ సభలో గుర్తు చేస్తున్నాను.

మన ముఖ్యమంత్రి గారు ఆసరా పింఛన్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా వెనక్కి వెళ్లేది లేదని, దాదాపు రూ. 9 వేల కోట్ల పైన ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. అయితే కేవలం వృద్ధాప్య పింఛన్‌లకే కాకుండా వితంతువులకు, నేత, గీత కార్మికులకు, బోదకాలు ఉన్న వారికి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పింఛన్‌లు ఇవ్వడం జరుగుతోంది. గతంలో బీడి కార్మికుల గురించి ఆలోచన చేసిన ప్రభుత్వాలు లేకపోయేది. ఈరోజు బీడి కార్మికుల గురించి ఆలోచన చేసి వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతోంది. వికలాంగులకు ఇచ్చే రూ. 1500/- పింఛన్‌ను, రూ. 3016/- పెంచుతామని, ఆరోజు ఇచ్చిన మాటకు కట్టుబడి, ఎన్నికలు జరిగిన తరువాత తిరిగి అధికారంలోకి రాగానే రూ. 3016/- ఇస్తున్నటువంటి సందర్భం ఈనాడు మనందరి కళ్ల ముందు కనబడుతోంది.

ఊర్లోకి వెళితే ఒంటరి స్త్రీలు, అయ్యా! వితంతువులకు పింఛన్ ఇస్తున్నారు, గతంలో మేము ఏదో కారణాల చేత భర్తను వదలిపెట్టి వచ్చి ఉన్నాం, తల్లిదండ్రుల మీద ఆధారపడి ఉంటున్నాం, ఒంటరిగా ఉంటున్నాం మా పరిస్థితి ఏంటని అడగడం జరిగింది. వారి తరపున ఆరోజు సభలో ఉన్న మహిళాశాసనసభ్యురాలు అడిగితే, సానుకూలంగా స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి గారు, వెంటనే ఒంటరి మహిళలకు కూడా పింఛన్ ఇస్తామని చెప్పారు. ఆనాడు ఒంటరి మహిళలకు పింఛన్ ఎందుకు ఇవ్వొద్దని లేచి మాట్లాడితే, మనం ఒకవేళ పింఛన్ ఒంటరి మహిళకు ఇస్తే భార్యభర్తల మధ్య పంచాయతీ ఎక్కువై విడిపోతారేమో, అందుకనే మేము అప్పుడు ప్రవేశపెట్టలేకపోయామని మాట్లాడినటువంటి దయనీయ పరిస్థితి ప్రతిపక్షంలో కూర్చున్న పార్టీలకు ఉండేదనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఈ విధంగా ప్రవేశపెట్టిన అనేక పథకాలలో ప్రధానమైనది కళ్యాణలక్ష్మి పథకం. ఈరోజు కేసిఆర్‌గారు కళ్యాణలక్ష్మి కార్యక్రమానికి ఎక్కడా కూడా నిధుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఆ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని బడ్జెట్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవమున్న కేసిఆర్ గారు పలు సందర్భాలలో ఆడపిల్ల పెళ్లి చేయడానికి వారి తల్లిదండ్రులు పడ్డ ఇబ్బందులను చూశారు. ఆనాడు ఉద్యమ నాయకుడిగా కేసిఆర్ గారు 2004లో హాలియా నుంచి సాగర్‌కు పాదయాత్ర చేస్తున్నప్పుడు, దేవరకొండ వంటి గిరిజన ప్రాంతంలో గిరిజన తల్లులు, వారి ఆడ పిల్లలను అమ్ముకునే దుస్థితిని గమనించారు. కారణం ఏంటంటే, వారిని పెంచి పెద్ద చేయాలన్నా, పెళ్లి చేయాలన్నా భారంగా ఫీలవుతున్నారు. ఆడ పిల్లలను అమ్ముకున్నారు, లేదు కడుపులో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే చంపేసిన పరిస్థితులు ఆరోజు ఉండేవి.

వారు మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నికల్లో గెలిచిన తరువాత హైదరాబాద్ మహా నగరంలో ఎక్కడో చెత్తకుప్పలో పసికందును పడేసి పోయారనే వార్త పేపర్లో వస్తే, ఆ వార్తను చదువుతూ, వారు మాట్లాడిన మాట, ఎందుకు ఆ పసికందును అలా పడేసి వెళ్లిపోయారు, ఆ పరిస్థితి ఎందుకు వచ్చిందని ఆసుపత్రి వారిని ఫోన్ చేసి అడిగితే, మళ్లీ ఆడపిల్ల పుట్టడం వల్ల అలా వదిలేసిపోయారని చెప్పారు. ఆ ఆడపిల్లను చెత్తకుప్పలో పడేసి పోతే కుక్కలు పీక్కు తిని చంపేశాయి. కేసిఆర్ గారు వారి కళ్ల నుండి వచ్చిన కన్నీళ్లను తుడుచుకుని, ఇంత దయనీయమైన పరిస్థితి రాష్ట్రంలో ఆడపిల్లలకు ఎందుకు ఉండాలి? ఏదైనా నూతన పథకాన్ని ఆలోచించి, వారిని కాపాడుకోవాలి, వాళ్లు మన పిల్లలు, బిడ్డలు, చెల్లెల్లు, కోడళ్లు అని ఆరోజు ఆలోచన చేసి ఒక పథకాన్ని ప్రవేశపెట్టుకుందామని క్యాబినెట్ మీటింగ్‌లో ప్రస్తావనకు తీసుకువచ్చారు. అప్పుడు అక్కడ జరిగిన చర్చలలో కొంతమంది అధికారులు సార్! చాలా మంచి పథకం, చాలా భారం పడుతుంది, ఎన్నికల సమయంలో మొదలు పెడితే, మనకు ఓట్లు బాగా వస్తాయి అని చెప్పారు. అప్పుడు వారు, నేను ఓట్లకోసం పనిచేసే ముఖ్యమంత్రిని కాదు, ప్రజల కోసం పనిచేసే ముఖ్యమంత్రిని అని చెప్పి, రేపటి నుంచే ఈ పథకాన్ని అమలు చేద్దామని అన్నారు. ఆ సమయంలో సగటున ఏమి చేస్తే బాగుంటుందని ఆలోచించి, పెళ్లి సమయంలో ఒక రూ. 50,000/-లు ఇస్తే వారికి లాభం జరుగుతుందా అంటే, జరిగే అవకాశముంది సార్ అని చెప్పడం జరిగింది. ఆ పథకానికి ఏమని పేరు పెడదామని వారంటే, పసుపు కుంకుమ అని రకరకాల పేర్లు ప్రస్తావించిన తర్వాత, కళ్యాణం కోసం ఇస్తున్నాం, ఆడపిల్ల పుడితే లక్ష్మి అని ఫీల్ కావాలి కాబట్టి కళ్యాణలక్ష్మి అని పేరు పెడితే బాగుంటుందేమో ఆలోచన చేయమని మంత్రివర్యులు కేటిఆర్ గారు ఆరోజు సూచన చేశారు. దానిని అందరూ కూడా క్యాబినెట్‌లో ఆమోదించి కళ్యాణలక్ష్మి పేరుతో, మైనారిటీలకు షాదీ ముబారక్ పేరుతో రూ.50,000/-ల పథకాన్ని

ప్రవేశపెట్టిన ఘనత ఈరోజు అందరికీ కనబడటం లేదా అనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మా ప్రాధాన్యత ఏంటంటే, పేద ప్రజలు అధ్యక్షా. గతంలో తల్లిదండ్రులను అవమానపరిస్తే చెరువులు, బావులలో దూకి చనిపోయిన పరిస్థితి నుంచి నాన్న నా దగ్గర ఉండు, అమ్మ నా దగ్గర ఉండమని తీసుకువచ్చి, కొడుకులు సాదుకునే గౌరవప్రదమైన పరిస్థితికి తీసుకువచ్చాం. అది మా ప్రాధాన్యత. ఆడపిల్లలను చంపేసే దుస్థితి నుంచి కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఈరోజు వారందరిని కూడా కాపాడుకునే పరిస్థితికి తీసుకువచ్చామనే విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

కళ్యాణలక్ష్మి పథకాన్ని రూ. 50,000/-లతో ప్రారంభించిన తరువాత మొదట ఎస్సీ, ఎస్టీల కోసం అనుకున్నాం. మరుసటి రోజే కేసిఆర్ గారు వచ్చి తెలంగాణ ప్రాంతంలో మనం ఎక్కడికైనా కట్నం పేయడానికి వెళ్లినప్పుడు రూ. 116/-, లేదా రూ. 101/-లో వేస్తాం, మరి రూ. 50,000/- అంటే అందులో అన్ని సున్నాలే ఉన్నాయి కాబట్టి రూ. 51,000/- చేస్తే బాగుంటుందన్నారు. ఇచ్చినటువంటి చెక్కును మొదట పెళ్లవుతున్న అమ్మాయి పేరు మీద కాకుండా ఆమెను చేసుకోబోయే భర్త పేరు మీద ఇచ్చే ప్రయత్నం చేశాం. పెళ్లైన మరుసటి రోజే భర్తవచ్చి నా భార్య పేరు మీదవచ్చిందని ఆ డబ్బులు తీసుకొని వెళుతున్నాడు. ఆడపిల్ల తల్లిదండ్రులకు భారం అవుతుందని అనుకుంటున్నాం కాబట్టి మనం తల్లిదండ్రులకు కదా డబ్బులివ్వాల్సింది, కాబట్టి భర్త పేరు మీద ఇవ్వొద్దని , ఆ జి.ఓ. మార్చి పెళ్లి కుమార్తె యొక్క తల్లి పేరు మీద, తల్లి లేకపోతే తండ్రి పేరు మీద ఇవ్వాలని వారు ప్రతిపాదన తీసుకువచ్చారు.

మన శాసనసభకు బడుగు వర్గాల వారు వచ్చి మాట్లాడుతూ సార్, ఏ కులంలో ఉన్నా ఆడపిల్లనే, మా బిసిలలో కూడా ఇబ్బంది పడుతున్నాం మాకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేసే ఆలోచన చేయమని అడిగితే, బడ్జెట్ఏ విధంగా ఉంటుందో మనకు అంచనా లేదు కాబట్టి ఈ ఒక్కసారి చూద్దాం, మరోసారి దాని ప్రకారం అందరికి బడ్జెట్‌లో ప్రవేశ పెట్టుకుందామని వారు అన్నారు. తరువాత మిగతా కులాల వారు కూడా అడిగితే, ఒక్క మాట కూడా సంకోచించకుండా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, వెలమ, రెడ్డి, కమ్మ, కాపు, బ్రాహ్మణ, వైశ్య అనే కులాలతో సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్రంలో పుట్టి, 18 సంవత్సరాలు దాటి, మొదటిసారి గనుక పెళ్లి చేసుకుంటే ప్రతి ఒక్కరికి ఈ పథకాన్ని అమలు చేయమని ప్రకటించిన గొప్ప ముఖ్యమంత్రి ఈ భారతదేశంలో ఒక్క కేసిఆర్ గారనే విషయాన్ని మీ అందరి దృష్టికి తీసుకొస్తున్నాను. ఇంత గొప్పగా మా ప్రాధాన్యత అంశాలు ముందుకు సాగుతుంటే, మీ ప్రాధాన్యత అంశాలు ఏంటో మాకు తెలియడం లేదనే మాటలు మాట్లాడితే, నిజంగా సభలో ఇబ్బందికర పరిస్థితి కనబడుతుంది. ఆ పథకాన్ని ఒక ఏడాది పూర్తి కాకముందే రూ. 75,116/-లు చేసి, ఇంకో ఏడాది చివరికొచ్చేసరికి రూ. 1,00,116/-లు చేస్తూ వాళ్లందరికీ మంచి ధైర్యాన్ని ఇచ్చిన ఒకమేనమామ లాగ ఈరోజు కేసిఆర్ గారు కనబడుతున్నారు.

2.50 ము. రెండవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న తరువాత కళ్యాణ లక్ష్మి పథకాన్ని ముందుకు సాగించే విధంగా వికలాంగులైన అమ్మాయిలు పెండ్లి చేసుకుంటే వారికి 25వేల రూపాయలు అదనంగా ఎక్కువ ఇద్దామని, మొత్తం లక్షా ఇరవై అయిదువేల నూటాపదహారు రూపాయలు ప్రతిపాదిస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి ఒక్క అంశాన్ని వారే స్వయంగా పరిశీలించి ప్రస్ఫుటంగా మనకు అర్థమయ్యే విధంగా ముందుకు పోతున్న విషయం ప్రతిపక్షనాయకులకు ఎందుకు కనపడటం లేదో నాకు అర్థం కావడంలేదు. సహజ ప్రసవాలు తగ్గిపోయాయి, ప్రైవేట్ దవాఖానాలకు వెళ్లితే సిజేరియన్ చేస్తున్నారు. కాబట్టి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశ పెట్టి, నిరుపేదలైన గర్భిణీలు తొమ్మిదవ మాసంలో కూడా పనికి వెళ్లే పరిస్థితి ఉంటుంది. లేదు అయిదవ మాసం తరువాత ఇంటి దగ్గర ఉండి విరామం తీసుకొని, పౌష్టికాహారం తీసుకొని ఇంటి దగ్గర ఉందామనుకుంటే ఇల్లు ఏ విధంగా గడుస్తుంది? పనికి వెళ్లు అనే పరిస్థితి కనబడుతుంది. దాని నుండివారిని బయట పడేయాలంటే మిగిలిన అయిదు నెలల కాలంలో వారు పనికివెళ్లితే వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం తరపున మనమే సమకూర్చి వారికి ధైర్యాన్ని ఇవ్వాలని కేసీఆర్ కిట్టు పథకాన్ని తీసుకువచ్చి, ఆడపిల్ల పుడితే 13 వేల రూపాయలు, మగ పిల్లవాడు పుడితే 12 వేల రూపాయలతోపాటు కేసీఆర్ కిట్టులో పదహేను రకాల వస్తువులతో ఒక సూట్‌కేసును కే.సీ.ఆర్. కిట్టు అనే అద్భుతమైన పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చారు.

ఈ పథకాన్ని ప్రవేశ పెట్టేటప్పుడు అధికారులకు ఎంత డబ్బు ఇద్దాము, ఏ విధంగా ఇవ్వాలో రూల్స్ తయారు చేయాలని అధికారులు చెబితే, ఎందుకో రెండునెలలైనా కూడా వెనకాముందు అయ్యింది. తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కేసీఆర్ కిట్టులో 15 రకాల వస్తువులను పెట్టడానికి అంతగా ఎందుకు ఆలోచిస్తున్నారు. పెన్ను, పేపర్ తీసుకోని రాయండి నేను చెబుతా అని, పిల్లలకు

తుడుచుకునేందుకు తువ్వాలు కావాలి, రుద్దుకోవడానికి సబ్బు కావాలి, పెట్టుకునేందుకు నూనె కావాలి, దోమలు కుట్టకుండా దోమతెర కావాలి ఇంకా పిల్లలకు డైపర్ కావాలని నాలుగు రకాల వస్తువుల పేర్లు వారే స్వయంగా చెప్పారు. వీటిని ఏ విధంగా సమీకరించాలి, టెండర్ ద్వారా ఎవరు తక్కువ కోట్ చేస్తే వారికే ఇవ్వాల్నా అంటే టెండర్ ద్వారా తక్కువ కోట్ చేసేది కాకుండా నాణ్యమైన వస్తువులు కావాలని చెప్పారు. అదృష్టవశాత్తు ఆ సమయంలో నేను కూడా అక్కడే ఉన్నా. నాకు అప్పుడే మొదటి కుమారుడు జన్మించాడు. కిషోర్ మీ కొడుకుకి ఏం వాడుతున్నావంటే సార్ నేను జాన్సన్ అండ్ జాన్సన్ సబ్బులు వాడుతున్నాను సార్ అంటే, ఎమ్మెల్యే కొడుకుకి జాన్సన్ అండ్ జాన్సన్ వాడుతుంటే మిగతా వారికి తక్కువ ధర వస్తువులు ఎందుకు ఇవ్వాలని, జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి తగ్గకుండా అన్ని బ్రాండెడ్ వస్తువులు పెట్టాలని వారు దగ్గరుండి వస్తువుల పేర్లు వ్రాయించి, సూటకేస్ తయారు చేయించి కేసీఆర్ కిట్టు అని పేరు పెట్టడం జరిగింది. ఆ పథకానికి నా పేరు వద్దని ముఖ్యమంత్రిగారు అంటే లేదు సార్ మీరే స్వయంగా కూర్చొని ఏ వస్తువులు పెట్టాలో, ఎలాంటి కంపెనీలు పెట్టాలో మీరే చెప్పిన తరువాత దానికి ఇంకొక పేరు పెట్టడానికి కూడా ప్రజలకు రాదు సార్, కాబట్టి మీరు దయచేసి అంగీకరించాల్సిందే అని బలవంతంగా ఒప్పించడం జరిగింది. ఆ విధంగా కేసీఆర్ కిట్టు పేరు పెట్టబడిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కే.సీ.ఆర్. కిట్టు ద్వారా ఇచ్చే మొత్తం డబ్బును ఒకేసారి చెల్లిస్తే ప్రభుత్వ దవాఖానాకు వస్తారో లేదో అని చెప్పి గర్భిణీ స్త్రీగా నమోదు చేసుకున్నప్పుడు నాలుగువేల రూపాయలు, ప్రసవించిన తరువాత నాలుగువేల రూపాయలు, పుట్టిన పాప లేదా బాబుకి టీకా వేయించిన తరువాత నాలుగువేల ఈ విధంగా మూడు దఫాలుగా ఇచ్చి, కేసీఆర్ కిట్టు పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ రోజు ఇన్స్టిట్యూషనల్ డెలివరీస్ పెరిగాయి. అదేవిధంగా గర్భిణీ మహిళకు హాస్పిటల్‌కు తీసుకురావడానికి వాహనం, ఇంటికి తీసుకువెళ్లడానికి వాహనం సమకూర్చడం జరిగింది. భారతదేశం మొత్తంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అలోచించని విధంగా కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ, ఆసరా పింఛను పథకాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్పగా అలోచించి అమలుపరిచారనే విషయన్ని గౌరవ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులందరు గమనించాలని తమరి ద్వారా వారిని కోరుతున్నాను.

ఏ చిన్న కార్యక్రమాన్ని తీసుకోవాలనుకున్నా ఋషిలాగా దీక్షతో యజ్ఞంలాగా ఒకటికి పదిసార్లు దాన్ని రివ్యూ చేసుకొని చివరకు ప్రొడక్ట్ బయటికి వచ్చిందంటే క్వాలిటితో రావాలని ముందుకు పోతున్న గౌరవ కేసీఆర్ గారు మన రాష్ట్రముఖ్యమంత్రిగా ఉన్నందుకు మనమందరం గర్వపడాలని తెలియజేస్తున్నాను. ఇంత గొప్పగా ఒకదాని తర్వాత ఒకటి కార్యక్రమాలు నిర్వహించుకుంటూ గౌరవ ముఖ్యమంత్రిగారు పోతున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను మనం అమలు పరచడం లేదనే విధంగా చాలా దిక్కులా మాట్లాడుతున్నారు. మొత్తంగా గత అయిదు సంవత్సరాల కాలంలో బడ్జెట్‌లో చూపిన విధంగా 5,37,373 కోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వం ఖర్చు పెడితే అందులో కేంద్ర ప్రభుత్వం కేవలం 30వేల కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చిందనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం లేదనే మాట వారు మాట్లాడుతున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల కలిగే ప్రయోజనం కంటే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనం ఎక్కువగా ఉంది. ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల మనకు ప్రత్యేకంగా కలిగే లబ్ధి లేదు కాబట్టే, ఆ పథకాన్ని ఆహ్వానించవలసిన పరిస్థితి లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆరోగ్య శ్రీ పథకాన్ని గత ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టినప్పటికీని ఇది మంచి పథకం దాని కొనసాగించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలో మాట్లాడి ఆ పథకాన్ని కొనసాగిస్తూ, గతంలో ఉన్న పథకానికి మెరుగులు దిద్దే విధంగా చాలా రోగాలకు చికిత్స ఆరోగ్య శ్రీ పథకంలో లేకుంటే, మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 15, 16 రోగాలకు, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లను కూడా అందులో చేర్చి గొప్పగా ముందుకు తీసుకువెళ్లె ప్రయత్నం చేస్తే 24 లక్షల కుటుంబాలకు మేలు జరిగే అవకాశం కనబడుతుంటే, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కేవలం 26 లక్షల మందికి మాత్రమే లబ్ధి చేకూరే అవకాశం కనబడుతుంది. కాబట్టి, దాని అవసరం కంటే ఆరోగ్య శ్రీ పథకం గొప్పగా ఉంది. కావున, ఆయుష్మాన్ భారత్ పథకాన్ని స్వీకరించే పరిస్థితిలో లేము. చాలా దిక్కులా మేము మా పార్టీ జెండా ఎగురవేస్తామని మాట్లాడేవారు నిజంగా ఆ పరిస్థితి కనబడితే కేంద్ర ప్రభుత్వం చిట్టి రాసి పంపిస్తే ఇక్కడ ఆమోదించాల్సిందే తప్పా, ఈ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఏ ఏ కార్యక్రమాలు రూపొందించుకోవాలనే స్వేచ్ఛ కూడా జాతీయ పార్టీలకు ఢిల్లీలో గులాంగిరీ చేసే వారికి ఉండదని మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇందాకా గౌరవ సభ్యులు ఎలాంటి ప్రాజెక్టులు చేయలేదు ఇంత ఖర్చు పెట్టారని మాట్లాడారు. కానీ, మిషన్ భగీరథ పేరుతో ఇప్పటి

వరకు భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు, ఏ ముఖ్యమంత్రి చెప్పని విధంగా సభలో ప్రతి ఒక్క ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చి నీళ్లు ఇచ్చి తీరుతా, లేకపోతే ఓట్లు అడగనని ధైర్యం, దమ్ముతో ప్రకటన చేసిన నాయకులు ఏవరైనా ఉంటే చూపించాలని తమరి ద్వారా వారిని కోరుతున్నాను. దాదాపు 50 వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు తీసుకువచ్చి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చారు. నూటికి 99 శాతం పూర్తైంది, ఇంకా ఒక్క శాతం ట్యాంకుల నిర్మాణం పూర్తి కాకుండా ఉంటే ఉండవచ్చు. మా నియోజక వర్గంలో మిషన్ భగీరథ ద్వారా నీళ్లు త్రాగుతున్నాము. ఎండాకాలంలో మిషన్ భగీరథ ద్వారా నీళ్లు లేకపోతే చాలా దయనీయమైన పరిస్థితి ఉండేది. కానీ, ఆ పరిస్థితి నుంచి బయట పడేసే విధంగా ఆదిలాబాద్, హైదరాబాద్, నల్లగొండ జిల్లాలోనూ, ఖమ్మం జిల్లాలోని మధిర నియోజకవర్గంలో కూడా మిషన్ భగీరథ ద్వారా నీళ్లు త్రాగుతూ ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని భట్టిగారు మాట్లాడటం సహేతుకమైనది కాదనే విషయాన్ని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ధైర్యంతో చెప్పి దాని వెంటపడి, ప్రతిసారి రివ్యూ పెట్టి, దానికి కావాల్సిన ఆర్థిక వనరులను ఏ విధంగా సమీకరించుకోవాలని దృష్టి పెట్టి తీసుకువచ్చే సత్తా, నేర్పు, నైపుణ్యం ఉంటేనే ఇవన్నీ సాధ్యం అవుతుంది.

3.00 మ. పరుతి ఉన్నవాడికే పది రూపాయలు పుడతాయి బయట. లేకపోతే ఎవనికి పడితే వాడికి పుట్టవు. ఆ సమీకరణ శక్తి కూడా మనకుండాలి. వాటిని ఎలా సమీకరించుకోవాలి, ఎక్కడెక్కడ యుటిలైజ్ చేసుకోవాలో కూడా తెలిసి ఉండాలి. బడ్జెటులో పెట్టిన డబ్బుల్లో ఇన్ని రోజుల్లో ఎక్కడైనా ఒక్క రూపాయి వృధా చేసిన పరిస్థితి ఉందేమో చూపించాలని ప్రతిపక్షాలను కోరుతున్నాను. ఉన్నటువంటి నిధులను సక్రమంగా వినియోగిస్తూ, అన్ని విధులను నిర్వహిస్తూ పోతున్న పరిస్థితి చాలా గొప్పగా ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన సహకారం రాకపోగా పైనుంచి ఏమేమో మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తారు, ఆహా, అచ్చా హై మిషన్ భగీరథ స్కీమ్ అని కొనియాడుతారు, పోతారు, ఒక్క రూపాయి మాత్రం ఇవ్వరు. మిషన్ భగీరథ స్కీము చాలా గొప్పగా ఉందని నీతి ఆయోగ్ కూడా చెప్పింది. ఇది దేశమంతా ఇంప్లిమెంటు చేయాలన్నారు. ఇంత గొప్ప స్కీమును ఎలా ఇంప్లిమెంటు చేస్తున్నారో తెలుసుకోవడానికి ఇప్పటి వరకు 14 రాష్ట్రాల వాళ్లు వచ్చి చూసి వెళ్లారు. గతంలో తాను ప్రాతినిధ్యం వహించిన సిద్ధిపేట నియోజకవర్గంలో అమలు చేసిన పథకాన్ని వారు ముఖ్యమంత్రి అయిన తర్వాత మిషన్ భగీరథ ద్వారా దాన్ని రాష్ట్రమంతా విస్తరించేలా మంచి ఆలోచన చేసి, అందరికీ తాగునీటి సమస్య లేకుండా చేసే ప్రయత్నం చేస్తే, దానికి రూపాయి ఇవ్వకపోగా ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారు. శుష్క వాగ్దానాలు, శూన్య హస్తాలు అనే విధంగా వారు వ్యవహరిస్తూ, బయటకి మాత్రం పెద్ద పెద్ద మాటలు, డాంబికాలు పలికే ప్రయత్నం చేస్తున్నారనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎక్కడా రాజీ పడడం లేదు. రెసిడెన్షియల్ స్కూల్స్ విషయానికివస్తే, ఒకటిస్తాం, రెండిస్తాం అనకుండా, కాంగ్రెస్ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ ఎమ్మెల్యే అనే భేదం లేకుండా అన్ని నియోజకవర్గాలలో సమాన స్థాయిలో వాటిని ఏర్పాటు చేయడం జరిగింది. విద్య లేనిదే విత్తు లేదు, విత్తు లేనిదే వివేకం లేదు, వివేకం లేనిదే ఆలోచన లేదు, ఆలోచన లేనిదే నీకు ఆత్మగౌరవం లేదని మహాత్మ జ్యోతీరావు పూలే చెప్పిన మాటను గుర్తుపెట్టుకొని, విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ, ఈరోజు కెసిఆర్ గారు ఎన్నో ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పి అందరూ చదువుకునే వెసులుబాటును కల్పించడం జరిగింది. మాదగ్గర ఏర్పాటు చేసిన మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు పిల్లలు చాలా సంతోషంగా వెళుతున్నారు. ఇంట్లో ఏ డైట్ తీసుకుంటారో అదే స్కూల్స్‌లో ఇస్తున్నారు. వాళ్లు దూద్ సేమియా తింటే దూద్ సేమియా పెడుతున్నారు. చాలా గొప్పగా ఉన్నటువంటి ఈ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామనే మాట ఈ బడ్జెటు ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాం. ఎవరూ భయాందోళనలకు గురి కావలసిన అవసరం లేదు. సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయి, రైతు సంక్షేమం కొనసాగుతుంది. భారీ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి 1.20 కోట్ల ఎకరాల తెలంగాణ మాగాణిని ముందుకు తీసుకుపోవడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయాలో వాటన్నింటినీ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి గారు ప్రస్ఫుటంగా చెప్పడం చాలా గొప్పగా ఉంది. మా నియోజకవర్గానికి ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2 ద్వారా నీళ్లు రావలసిన అవసరం ఉంది. దానికి 1983 లో సర్వే చేస్తే, 2005లో రాజశేఖర్‌రెడ్డిగారు వచ్చి కొబ్బరికాయ కొట్టిపోతే, ఇప్పటి వరకూ కాలువలు పూర్తి కాకుండా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాని దయనీయ పరిస్థితిని పదేపదే కెసిఆర్ గారి దగ్గర రెవ్యూ చేసిన తర్వాత, వారే దానికి డబ్బులు కేటాయించి, కాలువల మరమ్మత్తులు చేయించి, చెరువులు నింపుకొని, ఎల్ఎండికి చేరుతున్న నీళ్లను రేపు రిలీజ్ చేస్తే, ఆ నీటిని కాకతీయ కెనాల్‌కు, మైలారం ప్రాజెక్టు, బయ్యన్న వాగుకు తీసుకొని సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గాలకు మొత్తంగా 2.50 లక్షల ఎకరాలకు నీళ్లు తీసుకుపోయే అవకాశం ఉంది కాబట్టి ఈ బడ్జెటు ద్వారా ప్రభుత్వం ఆ ప్రయత్నం చేస్తోందని ఈ సభ దృష్టికి, రాష్ట్ర

ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాను. ఇప్పటికే ఎల్ఎండికి 16 టిఎంసిల నీరు చేరిపోయింది. ఇంకా కొన్ని రోజుల్లో ఎల్ఎండి నుంచి నీళ్లు వదిలితే క్రమేపీ క్రింది వరకు వచ్చి ఎస్ఆర్ఎస్పిని స్థిరీకరించుకునే అవకాశం ఉంటుంది. కనీసం రబీకన్నా మాకు లాభం జరిగే అవకాశం ఉంటుంది. ఒక్కొక్కటిగా ప్రాధాన్యతా క్రమాలను ఎంచుకొని, చేయదలుచుకున్న పనులను స్పష్టంగా ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా మలేరియా, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు, మీరు పట్టించుకోవడం లేదనే మాట మాట్లాడుతున్నారు. ప్రజారోగ్యం పట్ల పూర్తి బాధ్యతతో రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తోంది కాబట్టే ఎక్కడా కూడా మరణాల సంఖ్య కనిపించడం లేదు. ఎంత ఇబ్బంది ఉన్నా జ్వరాలకు చికిత్స చేస్తున్నారు. పరిస్థితులు అనుకూలించకమెట్లమీద కూడా పడుకోబెట్టి చికిత్స చేస్తున్నారంటే మనం హర్షించాలి, గర్వపడాలి. రోగులను తిప్పిపంపకుండా వచ్చిన ప్రతి పేషంటును దగ్గరుండి చూసుకుంటున్నారు. బెడ్లు లేకపోయినా చూసుకుంటున్నారు. ఇంతకు ముందు సభ్యులు కోనప్పగారు ఆదిలాబాదు గురించి చెప్పారు. గతంలో ఆదిలాబాదులో జ్వరాలు వచ్చి మరణిస్తే సోనియాగాంధీ గారు వచ్చి చూసి వెళ్లారు. కానీ ఈరోజు ఆదిలాబాదు జిల్లాలో ఒక్క మరణం కూడా సంభవించలేదు. అంటే ఎంత గొప్పగా వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకుపోతోందో గుర్తించాలని కోరుతున్నాను.

ఉమ్మడి నల్గొండ జిల్లా యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్గొండ అని మూడు జిల్లాలు అయింది. నల్గొండలో ఒకమెడికల్ కాలేజి, సూర్యాపేటలో ఒకమెడికల్కాలేజి, యాదాద్రి భువనగిరిలో ఎయిమ్స్ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మూడు మెడికల్ కాలేజీలను ప్రారంభించి, ఉన్నటువంటివైద్యరంగసేవలను విస్తరిస్తూ అందరికీ లాభం చేకూరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం జరిగింది. ఆల్రెడీ మొన్న సూర్యాపేట మెడికల్ కాలేజీలో తరగతులను ప్రారంభించడం జరిగింది. కేవలం విమర్శించాలి కాబట్టే విమర్శించడమన్నది మంచిగా అనిపించడం లేదు. డయాలిసిస్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. రాష్ట్ర హెడ్క్వార్టర్స్లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్ మీద ఒత్తిడి తగ్గిస్తూ, జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రులను మెరుగుపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. వైద్యం విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం వంద శాతం సహేతుకంగానే పని చేస్తోంది. నా తుంగతుర్తిలో ఉన్న పిహెచ్సిని సిహెచ్సి గా మార్చాలని 2004లో జీ.ఓ. ఇచ్చారు. పిహెచ్సి నుంచి సిహెచ్సి గా కన్వర్ట్ అయితే పోస్టులు పెరుగుతాయి, డాక్టర్ల సంఖ్య పెరుగుతుంది, సదుపాయాలు మెరుగవుతాయి. కానీ ఈరోజు వరకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుంచి వైద్య విధాన పరిషత్కు దాని బదలాయింపు జరగలేదు. ఇలా నా ఒక్క హాస్పిటలే కాదు, రాష్ట్ర మొత్తంలో దాదాపు 54 ఇలాంటివి ఉన్నాయి. అంటే వాళ్లిచ్చిన జీఓ సంగతి ఎవ్వరికీ తెలియదు. ఆఫీసర్స్ మధ్య సమన్వయం సరిగా లేదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గతంలో వైద్య రంగం పట్ల మీకున్న చిత్తశుద్ధికి ఇది తార్కాణం, నిదర్శనమని చెప్పడం కోసం దీన్ని ప్రస్తావిస్తున్నాను.

గొప్పగా పని చేస్తున్న ముఖ్యమంత్రి గారిని అభినందించాల్సిన అవసరం వుంది. ప్రజలే కేంద్రంగా, ప్రజలకు ఏది చేస్తే లబ్ధి చేకూరుతుందో దాన్ని ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు ముందుకు సాగుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు వేసిన ఐదు సంవత్సరాల ప్రణాళిక మూలంగా దేశ వ్యాప్తంగా ఆర్థికమాంద్యం నెలకొన్నా కూడా దాన్ని తట్టుకొని నిలబడగలిగిన శక్తి, సామర్థ్యం తెలంగాణ రాష్ట్రానికి కొద్దిగానైనా లభించిందంటే అది వారి దూరదృష్టి వల్లనే సాధ్యమయిందనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి.

ప్రతి సందర్భంలో ప్రతిపక్షనాయకులు ఏమి చెబుతున్నారంటే, రాష్ట్రంగా ఆవిర్భవించే నాటికి తెలంగాణ సర్ప్లస్లో ఉండె, ద్రవ్య లోటు లేదనే మాట ప్రతిసారీ చెబుతున్నారు. దాని విషయంలో స్పష్టత ఇవ్వదలుచుకున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ద్రవ్య లోటు 4.5శాతం ఉండేది. భట్టిగారు టివి చూస్తుంటే ఈ విషయాలు రాసి పెట్టుకోవాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గత సంవత్సరానికి దాన్ని 3.3శాతానికి కుదించిన ఘనత కేవలం కేసిఆర్ గారిదే. వారు వేసిన ప్రణాళిక, చిత్తశుద్ధి, అమలు చేసిన కార్యక్రమాలే దానికి కారణమని సభకు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం దాన్ని 2.5 శాతానికి తీసుకురావాలనే లక్ష్యంతో పని చేయడం జరుగుతోంది. ప్రాధాన్యత అంశాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెటును ఉన్నంతలో గొప్పగా రూపకల్పన చేశారు. సామాన్యులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా, ఉన్నటువంటి ఆర్థికమాంద్య ప్రభావం వారి మీద పడకుండా, ఈ రాష్ట్రం మీద పడకుండా ఏమి చేయగలుగుతామో అది చేస్తున్నారు. ఇతరత్రా కార్యక్రమాల ద్వారా వనరులు ఎలా సమీకరించాలో ఆలోచన చేస్తున్నారు. కేంద్రానికి ద్రవ్య లోటు ఉందంటే, రిజర్వ్ బ్యాంకు రెడీగా ఉంటుంది. రూ. 1.76 లక్షల కోట్లు వెంటనే ఆర్.బి.ఐ. నుంచి తీసుకున్నారు. కానీ మనకు అలా ఉండదు. వెంటనే మనం వేరే దగ్గరకు పోవడానికి అవకాశం లేదు. నువ్వు రూ.1.76 లక్షల కోట్లు తీసుకున్నావు, మాకు రూ.20 వేల కోట్లు

ఇవ్వమని మనం అడగడం లేదు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితి వారే అర్థం చేసుకోవాలి. రాష్ట్రాల మీద సర్‌ఛార్జీలు పెంచి మనకిచ్చే వాళ్లు కాదు. సర్‌ఛార్జీలను పెంచి వాళ్ల లోటును పూడ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇవ్వాల్సిన మొత్తాలను సక్రమంగా ఇవ్వడం లేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాస్త బ్యాంక్ ఆఫ్ ఇండియా అయిపోయింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నిధులు రిజర్వు ఉండాలి కానీ లేవు. ఉన్నకాడికి మొత్తం తీసుకునే పరిస్థితి ఉంది. ఇంత తీవ్రమైన ఆర్థికమాంద్యం నుంచి బయటపడే అవకాశాలను, ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటూ, ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే, పథకాలను అమలు చేయాలంటే, ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాలు అన్వేషించి ప్రజలే కేంద్రంగా పని చేస్తున్నటువంటి ప్రభుత్వం, పేదలే కేంద్రంగా పని చేస్తున్నటువంటి ప్రభుత్వం, రైతు సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వం, ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ఇంతకంటె గొప్పగా బడ్జెట్ రూపకల్పన చేసే అవకాశం లేదనే విషయాన్ని గౌరవ సభ్యులు, రాష్ట్ర ప్రజలు గుర్తిస్తారని ఆశిస్తూ, ఈ సమావేశంలో బడ్జెటు మీద మాట్లాడే అవకాశం కల్పించిన మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి (నర్సంపేట):- అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం, అదృష్టం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మీద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజలు కోరినటువంటి ప్రాధాన్యతలను గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు పూర్తిగా పరిగణనలోకి తీసుకొని మొన్న ప్రవేశపెట్టిన బడ్జెటులో ఆర్థికమాంద్యం ప్రభావం మన రాష్ట్ర బడ్జెటుపై స్పష్టంగా పడినప్పటికీ, ప్రాధాన్యతా రంగమైన సాగునీటి రంగంపై ఏమాత్రం దాని ప్రభావం పడకుండా గొప్ప బడ్జెటును ప్రవేశపెట్టి ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రాధాన్యతలను ఎక్కడా తగ్గించకుండా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడమే గాకుండా మూలధనం ఏర్పాటు చేసి, ప్రత్యేక చొరవతో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మీరు కూడా ఉద్యమకారులే. తెలంగాణ రాష్ట్రం ఏ ఆకాంక్షలు, ఆశయాల కోసం ఏర్పడిందో అందులో ప్రధానమైన అంశం సాగునీరు. సాగునీటికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను తెలంగాణ రాష్ట్ర అవసరాలు తీర్చే విధంగా రూపకల్పన చేసి, రీడిజైనింగ్ చేయడం, నూతన ప్రాజెక్టులకు కూడా ప్రత్యేక ప్రణాళిక చేసి తక్కువ సమయంలో ఎక్కువ ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజల ఆకాంక్షలను తక్కువ సమయంలోనే నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారిదే. ముఖ్యంగా మీ అందరికీ తెలుసు. మీద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను.

3.10 మ. ఇప్పటివరకు మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు చాలా సీనియర్ నాయకులు అయినప్పటికీ వారు మాట్లాడే మాటలు మాలాంటి కొత్త సభ్యులకు స్ఫూర్తి ఇచ్చే విధంగా లేవు. అలాగే ఉద్యమాలలో ఉండి ఆనాడు ప్రతిపక్ష పాత్ర పోషించిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన ప్రాజెక్టులలో ఉండేటటువంటి లొసుగులను ఆనాడు ఆధారాలతో కూడిన ఆరోపణలు మాత్రమే చేశాం తప్ప ఏనాడూ నిరాధారమైన ఆరోపణలు మా టీఆర్ఎస్ పార్టీ చేయలేదు. ఆనాడు మాకున్న స్పష్టత ఈనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేకపోవడం దురదృష్టకరం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని ఆరు సంవత్సరంలో అడుగు పెట్టిన తరువాత కూడా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గత అయిదు సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన సందర్భంలో కూడా ఆనాడు వారు తీసుకున్న అనేక రీ డిజైనింగ్ ప్రాజెక్టులకు సంబంధించి కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వారు తెలంగాణ కోణంలో ఆలోచించకుండా కేవలం ఓట్ల కోసం మాత్రమే పని చేసినం, ప్రాజెక్టులు కట్టినం, జేబులు నింపుకున్నం అనే ప్రాధాన్యతలకే వారు పరిమితమై చేపట్టిన ప్రాజెక్టులు తెలంగాణ ప్రజల నారు మళ్లకు తడులు ఇవ్వలేవని, నెర్రెలు వారిన మన నేలలకు నీళ్లు ఇవ్వలేవని భావించి మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉద్యమాన్ని నడిపిన నాయకుడు కాబట్టి వారు చిత్తశుద్ధితో, మనసుతో ఆలోచించి, వారి మేధస్సును కరిగించి అనేక ప్రాజెక్టులను తక్కువ సమయంలో ఉపయోగంలోకి తీసుకొచ్చారు. ముఖ్యంగా గత అయిదు సంవత్సరాలుగా మిషన్ కాకతీయ నుంచి మొదలుపెడితే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యేంత వరకు జరిగినటువంటి సాగునీటి రంగ నిర్మాణంలో ఏ మాత్రం ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా మొదటి ప్రాధాన్యతనిచ్చి తెలంగాణ ప్రజల మొదటి హక్కుగా గోదావరి, కృష్ణా జలాలను ఈరోజు మన సాగు మడులకు మళ్లించుకునే మొదటి ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులను అహోరాత్రులు కష్టపడి ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసింది. వాస్తవానికి బయట విమర్శించిన వారు ఇప్పుడు సభలో మాట్లాడే పరిస్థితిలో లేరు. మీడియా మరియు పత్రికలు ఉన్నాయి కదా అని బయట ఏది పడితే అది మాట్లాడితే తెలంగాణ ప్రజలు సహించరు. తెలంగాణ సమాజం 60 సంవత్సరాలు కోల్పోయిన హక్కులను కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తప్పుడు సమాచారం ఇచ్చే కొన్ని గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీల వైఖరిని ప్రజలు కూడా గమనిస్తున్నారు. ముఖ్యంగా

J-129-13

సిడబ్ల్యూసీతోబాటు పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ గారు కూడా ఇటీవలి కాలంలో తెలంగాణ ప్రాంతంలో పర్యటించినప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టును రికార్డు సమయంలో పూర్తి చేసిన విధానాన్ని చూసి వారు అబ్బురపడి మన ముఖ్యమంత్రి గారిని అభినందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అయినప్పటికీ ప్రతిపక్షసభ్యులు కండ్లు ఉండి కూడా చూడలేని కబోదులుగా ఇప్పటివరకు మాట్లాడటమే కాకుండా వారికి సభలో పూర్తి సమయం కూర్చునే ఓపికలేని విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆర్థికమాంద్యం కేవలం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాలేదు. భారతదేశ వ్యాప్తంగా ఉన్న ఆర్థికమాంద్యం గురించి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ గారు కూడా ఇటీవల చేసిన కామెంట్స్‌కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ సభ్యులకు అవగాహన లేకపోవడమనేది దురదృష్టకరం.

ఓరుగల్లును పాలించిన కాకతీయ రాజులు గతంలో గొలుసుకట్టు చెరువులను తవ్వించగా వాటిని గత పాలకులెవరూ పట్టించుకోలేదు. అలాంటి చెరువులను ఈ ప్రభుత్వం ఒక మిషన్ మోడ్‌లో ప్రతి మండలం ఒక యూనిట్‌గా, నియోజకవర్గం ఒక యూనిట్‌గా తీసుకొని 20 శాతం చెరువులను ప్రతిపక్ష శాసనసభ్యులా, అధికారపక్ష శాసనసభ్యులా అనేది చూడకుండా యావత్ తెలంగాణ రాష్ట్రం మొత్తంగా ఉన్న చెరువులను ప్రాధాన్యతా క్రమంలో తీసుకొని సంవత్సరానికి 20 శాతం చొప్పున ప్రత్యేక చొరవతో మిషన్ కాకతీయ పథకంలో తవ్వించడం జరిగింది. ఆ సందర్భంగా దాదాపుగా 27వేల ఫైచిలుకు చెరువులు గత ప్రభుత్వాల హయాంలో సాసర్ మాదిరిగా ఉండే చెరువులను కప్పుల మాదిరిగా లోతు చేసుకోవడం జరిగింది. లక్షలాది మంది రైతులు కూడా గొప్ప స్ఫూర్తిని ప్రదర్శించి నాణ్యమైన చెరువు మట్టిని వారి పొలాల్లో వేసుకోవడం ద్వారా మంచి దిగుబడి వస్తుందనే ఆశతో వేసుకోవడం వలన వారి ఆశలు నెరవేరాయి. చెరువు అంటే రైతుకు నీళ్లు అందించేది మాత్రమే కాదు. పశు పక్షాదులకు, రైతులకు, అనేక కులవృత్తులకు ఉపాధినిచ్చే ఆ చెరువులను ఈ ప్రభుత్వంలో మళ్లీ పునరుజ్జీవింపజేసే గ్రామీణ జీవన మైధ్యాన్ని మనం కళ్లారా చూసేటటువంటి అదృష్టం తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తున్నాను. మిషన్ కాకతీయ పథకం గురించి ఆనాడు విమర్శించిన వాళ్లందరూ వందలు, వేల సంఖ్యల ఏజెన్సీల ద్వారా వారు కూడా కాంట్రాక్టులు చేశారు. అయినప్పటికీ మిషన్ కాకతీయ పనులు చేసినట్లుగా ఎక్కడా కనిపించలేదని ప్రతిపక్ష సభ్యులు చెబుతారు. వారికి సంబంధించిన గ్రామాలలో, మండలాలలో, నియోజకవర్గంలో కూడా ఎక్కడ చూసినా నిష్పక్షపాతంగా కేసీఆర్ గారు ప్లాన్ చేసి మిషన్ కాకతీయ పథకం కింద రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ఉన్న చెరువులను సమ పద్ధతిలో తీసుకోవడం జరిగింది. ఇంకా చివరి దశలో ఉన్న కొన్ని చెరువులను తీసుకోవాల్సి ఉన్నది. ఆనాడు వాటర్‌మేన్ ఆఫ్ ఇండియాగా మనం గౌరవించే రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డా.రాజేందర్‌సింగ్ గారు ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి వేలాది చెరువులను మిషన్ మోడ్‌లో ఈ ప్రభుత్వం ఏ విధంగా చేయగల్గుతుందని మన రాష్ట్రానికి పర్యటనకు వచ్చిన సందర్భంలో నా నియోజకవర్గమైన నర్సంపేటకు వచ్చినప్పుడు నేను అనేక చెరువులను చూపించడం జరిగింది. మిషన్ కాకతీయ పథకంలో ఫేజ్ - I, ఫేజ్ - IIలో పూర్తి చేసిన చెరువులను చూసి సంతోషించి తేది.06.08.2016న వారి పుట్టిన రోజు సందర్భంగా మా నియోజకవర్గమైన పత్తిపాక చెరువునైన డా.రాజేందర్‌సింగ్ గారు వారి పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మరీ ముఖ్యంగా నీటి సంరక్షణలో స్ఫూర్తి కలిగిన వ్యక్తులందరూ భారతదేశ ఆధీనంలో ఉన్నటువంటి అనేక సాగునీటి రంగ నిపుణులు, కేంద్ర ప్రభుత్వ పెద్దలందరూ అనేక రాష్ట్రాల ప్రతినిధులు మన రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో కూడా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సాగునీటి సంరక్షణపై తీసుకున్న అనేక పథకాలను అభినందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ముఖ్యంగా మన భారతదేశం వ్యవసాయ విప్లవానికి పితామహుడైన డా.ఎమ్.ఎస్.స్వామినాథన్ గారు కూడా ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. నీతి ఆయోగ్ మాజీ ఛైర్మన్ గారు అరవింద్ పనగారియా గారు కూడా కొనియాడిన తీరును ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇప్పటివరకు మాట్లాడిన పలు పార్టీల సభ్యులు మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వారి ప్రభుత్వంలో జరిగిన తీరుగానే తెలంగాణ ప్రభుత్వ హయాంలో జరుగుతున్నదని, వారి ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లు వ్యవహరించిన తీరు తెలంగాణ ప్రభుత్వంలో కూడా అదే విధంగా ఉంటుందనే అనుమానంతో వారు అనేక ఆరోపణలు చేస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు భారతదేశం మొత్తం గర్వించదగిన ప్రాజెక్టు మాత్రమే కాకుండా ప్రపంచమంతా గుర్తించదగిన ప్రాజెక్టు. అతి తక్కువ సమయంలో మన దేశీయ టెక్నాలజీతో తక్కువ సమయంలో అనేక మంది ఇంజనీర్లు, వేలాది మంది కార్మికులు కష్టపడి తక్కువ సమయంలో ప్రాజెక్టును పూర్తి చేశారు. తెలంగాణ ప్రజలందరూ గర్వపడుతున్న ప్రాజెక్టు. తెలంగాణ ఐకాన్‌గా నిలబడే కాళేశ్వరం ప్రాజెక్టును కూడా ప్రతిపక్ష సభ్యులు విమర్శించే తీరును

తప్పుపడుతున్నాను. ఎందుకంటే వారికి కేవలం కేసీఆర్ గారే టార్గెట్. ప్రతిపక్షాలకు ప్రతీది బురద జల్లే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. తెలంగాణ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టడంతోబాటు మొత్తం మిషన్ కాకతీయ పథకం కింద సుమారు పద్నాలుగున్నర లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం జరిగింది. దానివల్ల దాదాపు 8.65 టిఎంసిల నిలువ సామర్థ్యాన్ని కూడా పునరుద్ధరణ చేసుకున్నామని నేను గర్వంగా చెప్పదల్చుకున్నాను. కాళేశ్వరం చరిత్ర అందరికీ తెలియనిది కాదు. అతి తక్కువ సమయంలో ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా ఎగువ ప్రాంతంలో ఉన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ గారిని మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వయసులో పెద్దవారైనప్పటికీ భేషజాలకు పోకుండా వారిని కలిసి వారిని ఒప్పించి, మెప్పించి అనేక అనుమతులు పొంది ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నారు.

3.20 మ. అధ్యక్షా, మన రాష్ట్రానికి ఎగువ, దిగువనున్న రాష్ట్ర ముఖ్యమంత్రులను ఆహ్వానించి కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ సమయంలో 21జూన్ 2019నాడు జాతికి అంకితం చేసిన చరిత్రను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టును చూడలేనటువంటివారు, చూసే ధైర్యం లేనటువంటివారు, చూడడానికి కళ్లకు సరిపోయేటువంటి శక్తి లేనటువంటి వారు ఇప్పటిదాకా మాట్లాడి ఇప్పుడు సభలో లేకపోవడం దురదృష్టకరం.

అదేవిధంగా వారు మొన్న పర్యటన పేరుపైన కాళేశ్వరం చుట్టూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగారు కానీ, కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు వెళ్లేటువంటి శక్తి లేనటువంటి, సాహసం చేయనటువంటివారు కూడా ఈరోజు నిండు సభలో తప్పుడు సంకేతాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా 37లక్షల ఎకరాలకు నీళ్లిచ్చేటువంటి ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టు. యావత్ తెలంగాణలో కోటి ఎకరాల మాగాణి తయారు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతుంది. అందులో ఎస్ఆర్ఎస్పి క్రింద ఉన్నటువంటి 18 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతోపాటు మరో 19 లక్షల ఎకరాల నూతన ఆయకట్టును ఇచ్చేటువంటి బృహత్తర పథకం మనం ఈరోజు కళ్లారా చూస్తున్నాం. అలాగే మిషన్ కాకతీయ క్రింద చేపట్టినటువంటి చెరువుల ద్వారా రైతులు అద్భుతమైన ఫలితాలు చూస్తున్నారు. గ్రామీణ జీవనవైవిధ్యం చూపేటువంటి అద్భుతమైన ఫలితాలను మనం కళ్లారా చూస్తున్నాం. దాంతో బ్రహ్మాండమైనటువంటి దిగుబడి పెరిగింది. గతంలో మిషన్ కాకతీయ పథకం అమలులోకి రాకముందు మన రాష్ట్రంలో ఖరీఫ్‌కి గానీ, రబీకి గానీ మనకు వచ్చేటువంటి దిగుబడి కంటే ఈరోజు వచ్చే దిగుబడి రెండింతలు పెరిగిందని మనవి చేస్తున్నాను. అది ముమ్మాటికి తెలంగాణ ప్రభుత్వ ఘనత. గుమ్ములు నిండేటువంటి ధాన్యం వస్తుందంటే అది కేసీఆర్ గారి ఆలోచన విధానమే అని గర్వంగా నిండు సభలో ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి మనందరికీ తెలుసు. ఒక సంవత్సరంలో పది రకాల అత్యున్నతమైనటువంటి అనుమతులను ఒక రికార్డు స్థాయిలో సాధించినటువంటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. పూర్వపు వరంగల్ జిల్లాకు సంబంధించి మనందరికీ తెలుసు. నీళ్ల కోసం వరంగల్ జిల్లా రైతులు అనేకసార్లు పోరాటం చేయడం జరిగింది. అందులో భాగంగా అనేకసార్లు నేను కూడా అరెస్ట్ కావడం జరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్ట్ పేరుకే గానీ, ఎస్.ఆర్.ఎస్.పి. కాలువల క్రింద ఏనాడు కూడా సరిగ్గా నీళ్లు రాలేదు. ముఖ్యంగా ఎస్.ఆర్.ఎస్.పి. కాలువల క్రింద నీరు వస్తుందనే భరోసాతో రైతు విత్తనం పెట్టిన సందర్భం ఏనాడూ చూడలేదు. కానీ, మొట్టమొదటిసారి ఎస్ఆర్ఎస్పి స్టేజ్-1, స్టేజ్-2 క్రింద కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పూర్వపు వరంగల్ జిల్లాకు మొత్తంగా నీళ్లు వస్తాయనే భరోసాతో ఈరోజు రైతులున్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అదే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక పూర్వపు ప్రాజెక్టులన్నీ కూడా సకాలంలో పూర్తి చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్నటువంటి 11 ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడం జరిగింది. తద్వారా 16 లక్షల పైచిలుకు ఎకరాలకు నీళ్లందించే కార్యక్రమం చేపడుతున్నాం. అదే కాకుండా 3 లక్షల ఎకరాలను స్థిరీకరించుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వారు ఇప్పటిదాకా చాలా మాట్లాడారు. పది సంవత్సరాల క్రితం వారే ప్రభుత్వంలో ఉన్నారు. పాత ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. వారి ప్రాధాన్యతలు మొత్తం కూడా కేవలం వారి జేబులు నింపుకునే కార్యక్రమం, కాంట్రాక్టర్లకు సంబంధించి ఆలోచించే కార్యక్రమం తప్ప, ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయా లేదా, వాటి టెక్నికల్ ఫీజిబిలిటీ ఏమిటి, నీటి లభ్యత ఏమిటి, అనుమతుల పరిస్థితి ఏమిటి అనే దానిపై ఏనాడూ కూడా వారికి చిత్తశుద్ధి లేదు. మనం కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో మన ప్రభుత్వంలో ఉద్యమ నాయకుడు కెసిఆర్ గారే ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి, ఆనాడు మనం ఏదైతే ఆలోచించి పరితపించామో, ఆ ప్రతి ఆలోచనను ఈరోజు ప్రాజెక్టుల రూపంలో ఆ కలలను నేరవేర్చేటువంటి గొప్ప ప్రాజెక్టుల నిర్మాణ ఉద్యమంలా సాగుతున్నందుకు గర్వపడుతున్నాం.

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడైనా ఈపిసి విధానం, మొబిలైజేషన్ అడ్వాన్స్‌లాగ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని

పథకాలలో అవినీతి ఉంటుందని అనుకుంటారు. ఇప్పుడు వాటి గురించి ప్రస్తావిస్తామనుకుంటే సభలో వారు లేకుండాపోయారు. వారు నాకంటే సీనియర్ సభ్యులు, నేనేమో జూనియర్ సభ్యుడిని. నేను అసెంబ్లీలో మొట్టమొదటిసారి మాట్లాడుతున్నాను. వారు పరాయిలకు కాపలాదారులు. ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి లేకుండా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు. ఈఫిసి విధానం గానీ, మొబిలైజేషన్ అడ్వాన్స్ అనేది గానీ కాంగ్రెస్ పార్టీ సంస్కృతి. మిషన్ భగీరథ నుండి మొదలుపెడితే కాళేశ్వరం వరకు ఏ ప్రాజెక్టుకైనా ఈరోజు ఈఫిసి విధానం తెలంగాణ రాష్ట్రంలో లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఈఫిసి విధానం రద్దయింది. అదే కాకుండా మొబిలైజేషన్ అడ్వాన్స్ అనే ఆలోచన లేనటువంటి ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలియజేస్తున్నాను. అలాంటి సందర్భంలో కాంగ్రెస్ వారు విమర్శించే ప్రయత్నాన్ని తప్పు పడుతున్నాం. వారి ప్రభుత్వంలో ప్రాజెక్టు పూర్తయిందంటే బిల్లు ఎత్తితే, ఖాన ఖతం. ప్రాజెక్టు ఫెయిల్ అయినా, లీకైనా బాధ్యులెవరో తెలియదు. కానీ, ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పటిష్టమైన ప్రణాళికతో, ఎప్పుడూ లేనివిధంగా ప్రతి ప్రాజెక్ట్ నిర్మించిన తరువాత కనీసం పది సంవత్సరాల పాటు మెయింటనెన్స్ బాధ్యత కూడా సంబంధిత కాంట్రాక్టే చూడాలని అగ్రిమెంట్‌లోనే పెట్టడం జరిగింది. అప్పటివరకు పూర్తి స్థాయి బిల్లుల చెల్లింపులు కూడా బంద్ పెట్టి, పది సంవత్సరాలు మెయింటనెన్స్‌లో సఫలమైతేనే ప్రాజెక్ట్ సక్సెస్ రేటు వస్తేనే ఆ నిధులను పూర్తిగా చెల్లించేటువంటి నిబంధనలతో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తుంది.

కాంగ్రెస్ పార్టీ వారు కాళేశ్వం ప్రాజెక్ట్ చూట్టూ పర్యటన చేసినట్లుగా నేను పత్రికల్లో చూడడం జరిగింది. కానీ, వరంగల్‌నుండి మొదలుపెడితే నల్గొండ, ఆదిలాబాద్ వరకు ఉన్నటువంటి ప్రజలందరు కూడా ఈరోజు జల జాతరలు చేపడుతున్నారు. వరంగల్ జిల్లాలో కొలువైనటువంటి మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఏవిధంగానైతే బండ్లు కట్టుకొని, ట్రాక్టర్లతోటి, లారీలతో, జీపులతో, కాలినడకన కుటుంబాలతో సహా కదిలివచ్చి మొక్కులు తీర్చుకుంటారో అదే పద్ధతిలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌వద్దకు మరో మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను తలపించే విధంగా లక్షలాది మంది కదిలివస్తున్నారని ఈ సందర్భంగా చెప్పడం జరుగుతుంది. కాబట్టి, అలాంటి ప్రాజెక్ట్ ముందుకు పెళ్లడానికి ప్రభుత్వం చేసే చిత్తశుద్ధిని అభినందించాలని నేను కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండేటువంటి సిడబ్ల్యూసి అధికారులతోపాటు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి పర్యటనకు వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టులను ఇంత గొప్పగా డిజైన్ చేసినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారి మేధస్సును, చిత్తశుద్ధిని, కమిట్‌మెంట్‌ను వారు అభినందించి పోతున్నటువంటి పరిస్థితులను మనం కళ్లారా చూస్తున్నాము. కానీ, మన తెలంగాణలో ఉన్నటువంటి కొన్ని రాజకీయ పార్టీలు కేవలం దురుద్దేశంతో మాత్రమే రాజకీయ ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ప్రాజెక్టులను కంటినిండా చూసే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేయడం లేదు. డొంక తిరుగుడు, అడ్డదారుల ద్వారా తప్పుడు ప్రకటనలు చేసి పత్రికలకే పరిమితమైనటువంటి ఈ ప్రతిపక్ష పార్టీల వైఖరిని తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతులు కూడా అర్థం చేసుకోవాలని మీద్వారా నేను కోరుతున్నాను.

ఇందాకా గౌరవ ప్రతిపక్షనాయకులు శ్రీ భట్టి విక్రమార్క గారు వారి జిల్లా ఖమ్మం గురించి మాట్లాడారు. కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలో ప్రాజెక్టుల పేరుపైన చాలా శిలాఫలకాలు వేశారు. కానీ, వాటిలో ఎన్ని ప్రాజెక్టులు పూర్తయ్యాయి? తెలంగాణ వచ్చే సమయానికి పెండింగ్‌లో ఉన్నటువంటి ప్రాజెక్టులు ఎన్ని? ఆ ప్రాజెక్టులకు శిలాఫలకాలు వేసి ఎన్ని రోజులయ్యాయి? వాటిపైన ఎన్ని నిధులు కేటాయించారు. ఆ నిధులు ఎంతవరకు ఉపయోగపడ్డాయి అనేటువంటి విషయాలను ఆ పార్టీ సభ్యులు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ contextలో క్రిందకు ఇన్ని నీళ్లు, పైకి ఇన్ని నీళ్లు అనే పద్ధతిలో కొన్ని పార్టీలు ప్రాజెక్టులను డిజైన్ చేయడం జరిగింది. కానీ, ఈనాడు కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రం తెచ్చిన తరువాత కేవలం తెలంగాణ contextలో తెలంగాణ రాష్ట్రానికి గోదావరి, కృష్ణా నదులపై రావలసిన హక్కులను వారు సాధించే క్రమంలో, గతంలో ప్రారంభమైనటువంటి ప్రాజెక్టులను రీడిజైన్ చేసి నిధులు వృధా కాకుండా టెక్నికల్ ఫీజిబిలిటీతో అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ముమ్మాటికి మన గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారికే దక్కుతుందని నేను గర్వంగా చెప్పదలచుకున్నాను.

అదేకాకుండా వరంగల్ జిల్లాలోని దేవాదుల ప్రాజెక్ట్ గురించి అందరికీ తెలుసు. తెలంగాణ ఉద్యమ కాలంలో పునాదిపడ్డ ప్రాజెక్ట్ అది. దాదాపు 14, 15 సంవత్సరాలు నత్తనడక నడిచింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కెసిఆర్ గారు దేవాదుల ప్రాజెక్ట్ పనులను పరుగులు పెట్టించగా అది ఇప్పుడు పూర్తయ్యేందుకు దాదాపు చివరి దశకు చేరింది. దానిద్వారా వరంగల్‌లోని ఎస్.ఆర్.ఎస్.పి క్రింద ఉన్నటువంటి గ్యాప్ ఆయకట్టుకు సాగునీరు తీసుకునే గొప్ప అదృష్టాన్ని ఈ ప్రభుత్వం కల్పిస్తోంది. అదేకాకుండా కాకతీయుల కాలంలో త్రవ్వినటువంటి అత్యంత చరిత్రకు

ఎక్కినటువంటి పాకాల మంచినీటి సరస్సుకు గానీ, రంగయ్య చెరువు ప్రాజెక్టుకు గానీ, రామప్ప నుండి లక్నవరానికి గానీ, రామప్ప నుండి ఘనపురం చెరువులను నింపడానికి కూడా కెసిఆర్ గారు రీడిజైన్‌లో ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుంది. ఇవన్నీ కూడా రేపో, మాపో ప్రారంభించుకునే దశకు వచ్చినందుకు మేము గర్వపడుతున్నాము.

3.30 మ. దేవాదుల మరియు ఇతర సోర్సుల ద్వారా వరంగల్ ఉమ్మడి జిల్లాలో మొత్తం రెండువేల చెరువులను నింపుకుంటున్నాము. ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టుల క్రింద ఉన్న చెరువులను ఎక్కడైతే నింపుకోవలసిన అవసరం ఉందో, ఎక్కడైతే నీటి సామర్థ్యం అనుకూలంగా ఉంటుందో, ఎక్కడైతే బెడ్ లెవల్ సూటవుతుందో, అక్కడ మొత్తం ఓటిలకు అనుమతులిచ్చిన ఘనత కేవలం తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది, కేసిఆర్‌గారికే దక్కిందని తెలియజేస్తున్నాను. ఎక్కడా కూడా చుక్క నీరు వృథా కాకుండా, పెద్దపెద్ద వాగులపై, పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతూనే తెలంగాణ రాష్ట్రంలో కురిసిన ప్రతి వర్షం చుక్క నీరు కూడా రైతు పండించే పంటకు ఉపయోగపడాలి, లేదా భూగర్భ జలాల పెరుగుదలకు ఉపయోగపడాలనే సంకల్పంతోటి ప్రత్యేకంగా రూ. 4,000 కోట్లను ఈ ప్రభుత్వం కేటాయించిందని తెలియజేసుకుంటున్నాను.

ముఖ్యంగా fourth orderలో ఉండే అతి పెద్ద వాగులపై చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుని మొత్తం 1200 చోట్ల ఆ విధంగా నిర్మాణం చేపట్టిన ఈ ప్రభుత్వాన్ని అభినందించక తప్పదని నేను తెలియజేస్తున్నాను. ఒకప్పుడు పాలమూరు గురించి మనందరకు తెలుసు. బొంబాయిగాని, హైదరాబాద్‌గాని మరెక్కడైనా గాని కూలీలు దొరకాలంటే వాళ్లు పాలమూరు ప్రాంత ప్రజలే. మీది ఏ ఊరని అడిగితే మాది పాలమూరు అని వాళ్లు చెప్పే పరిస్థితి మనం చూసాము. ఆనాడు మహబూబ్‌నగర్ ప్రాంతంలో నెర్రెలుబారిన నేలలు ఉండేవి. పంటలు పండని నేలలు మనం చూశాము. కాని ఈ రోజు అక్కడ ఎప్పటినుండో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు కేసిఆర్‌గారు వచ్చిన తరువాతనే, వాటిని ప్రాధాన్యతా రంగంలో పెట్టి, వాటిని పూర్తి చేయడం జరిగింది. ప్రాజెక్టులతో పాటు, అక్కడ మిషన్ కాకతీయ ఫలాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. తద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 13 లక్షల ఎకరాలలో పంటలు పండించుకుంటున్నామంటే అది మామూలు విషయం కాదు. గతంలో హైదరాబాద్‌లో మహబూబ్‌నగర్ నుండి వలస వచ్చిన వారికి రేషన్ కార్డులు శాశ్వత ప్రాతిపదికన ఇచ్చారు. తరువాత వారు ఆ రేషన్ కార్డులను హైదరాబాద్‌లో సరెండర్ చేసి, తిరిగి వాళ్లు తమ స్వస్థలమైన మహబూబ్‌నగర్‌కి వెళుతుంటే, వారు ఏ విధంగా రేషన్ కార్డులను వాపస్ చేస్తున్నారని మేము సివిల్ సప్లైస్ డిపార్టుమెంటులో ఆరా తీసినప్పుడు మాకు ఒక అద్భుతమైన విషయం తెలిసింది. అక్కడి ప్రజలు చెప్పింది ఏమిటంటే – మా ఊరికి మేము వెళుతున్నాము. ఆనాడు బతుకు తెరువు లేక హైదరాబాద్‌కి వచ్చాము. కొందరు బొంబాయికి, మరికొందరు ఇతర పట్టణాలకి వలస వెళ్లాము. మా తాతముత్తాతలు బతికిన ఊరికిమేము వెళ్లి, అక్కడే మేము గర్వంగా జీవిస్తామని అనేక వేలాది మంది రేషన్ కార్డులు వాపస్ చేసి, మహబూబ్‌నగర్ జిల్లాకు తిరిగి వెళ్లడం జరిగింది.

ఈ రోజు వలసలు ఆగిపోయాయి. వ్యవసాయ శాఖ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. ఇటీవల జల కవితోత్సవం అనే కార్యక్రమం మనం చూశాము. తెలంగాణ ప్రాంతంలో ఉన్న కవులు, కళాకారులందరూ కూడా మహబూబ్ నగర్‌లో పండిన పంటలను కళ్లారా చూసి,కాలవల్లో నీళ్లు, పచ్చని పంటలను చూసిన తరువాత, నిండిన చెరువులు, అలుగు పారిన చెరువులు చూసిన తరువాత ఆ కవులందరూ పులకించిపోయి, కవితోత్సవంలో పాల్గొన్న తీరు, ఆనాడు వారు మాట్లాడిన తీరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

కోర్టు కేసుల గురించి చెప్పవలసి వస్తే దాదాపు 200 కేసులు పరిష్కరింపబడినాయి. వీటిని ఎవరు వేసారు? వాటి వెనుక ఎవరున్నారు? వారి ఉద్దేశాలు ఏమిటి? సభలో తప్పుడు సమాచారం చెబుతారు. పత్రికల్లో మరొక సమాచారం చెబుతారు. కోర్టుల్లో మరొక సమాచారంతో కేసులు వేస్తారు. వారు ఏం కోరుకుంటున్నారు అనేది కూడా ఆలోచించాలి. 200 కేసులు డిస్పోజ్ అయితే, ఇంకా 150 కేసులు తెలంగాణ ప్రభుత్వానికివ్యతిరేకంగా కోర్టుల్లో దాఖలై ఉన్నాయి. ప్రాజెక్టులకి వ్యతిరేకంగా, నీళ్లకు వ్యతిరేకంగా, మనకు వచ్చిన అనుమతులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వెనక ఉండి వేయించిన కేసులను బట్టబయలు చేయవలసిన అవసరం ఉంది. దీనిని తెలంగాణ ప్రజలు, రైతులు కూడా అర్థం చేసుకోవలసిన అనవసరం ఉందని మనవి చేస్తున్నాను.

తక్కువ సమయంలో అనేక ప్రాజెక్టులు పూర్తి చేయగలిగాము. పాత ప్రాజెక్టులు పూర్తి చేయగలిగాము. కొత్త ప్రాజెక్టులను కూడా తక్కువ సమయంలో పూర్తి చేసే దశకు తీసుకురాగలిగినామంటే ఇది మామూలు విషయం కాదు. దీనికి ప్రధాన కారణం శ్రీ కేసిఆర్‌గారేనని, వారు ఎంతో ఉదారస్వభావంతో, రైతు బిడ్డకాబట్టి, భూ సేకరణ కూడా ఎటువంటి ఘర్షణ వాతావరణం లేకుండా,

భూములకు మార్కెట్‌లో ఎంత విలువ ఉంటే అంత, రైతు పక్షాన నిలబడి, మంచి ధర ఇవ్వడం వలన రైతులు భూములు ఇవ్వడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అందువల్లనే ఈ ప్రాజెక్టులను తక్కువ సమయంలో కట్టడం సాధ్యపడిందని నేను మనవి చేసుకుంటున్నాను. జీ.ఓ. 123తో పాటు, 2013 భూసేకరణ చట్టం వలన ఇది సాధ్యపడిందని నేను తెలియజేసుకుంటున్నాను.

మెదక్ జిల్లా విషయానికి వస్తే ఆనాడు జాతీయ స్థాయి నాయకులు కూడా తమకు అనుకూలంగా పరిస్థితులను ఉపయోగించుకున్నారు. కాని పూర్వ మెదక్ జిల్లాలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నిన్నమొన్నటి వరకు, కేసిఆర్‌గారు అధికారంలోకి వచ్చేవరకు ఒక్క ఎకరాకు కూడా చుక్క నీరు కూడా ఇవ్వలేదు. మొట్టమొదటిసారి సింగూరు క్రింద పెండింగ్‌లో ఉన్నటువంటి కాలువలను పూర్తి చేసి, 2017వ సంవత్సరంలో, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటిసారి 70 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా ఇంతకుముందు చాలామంది తమ్మిడిహట్టి గురించి మాట్లాడారు. మహారాష్ట్రతో పంచాయతీ పెట్టే ప్రయత్నం చేశారు. అక్కడ నీటి లభ్యత లేదని సిడబ్ల్యుసి స్వయంగా ప్రకటించినప్పటికి కూడా, వాళ్లు మూర్ఖంగా వ్యవహరించి తప్పుడు ప్రచారం చేస్తున్నటువంటి వైఖరిని తప్పుపడుతున్నాము. ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు సంబంధించి పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగు నీరందించే విషయాన్ని ప్రాధాన్యతగా పెట్టుకుందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అదే విధంగా నల్గొండ ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో కూడా నాలుగు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే డిండి ప్రాజెక్టుగాని, ఖమ్మం జిల్లాలో ఆరు లక్షల ఎకరాల పైచిలుకు సాగునీరందించే సీతారామ ప్రాజెక్టుగాని, వరంగల్‌కు నీళ్లిచ్చేటటువంటి దేవాదుల పథకాలను ఈ రోజు ప్రాధాన్యతగా పెట్టుకోవడం జరిగింది. ఆర్థిక మాంద్యం వెంటాడినా కూడా, ఈ రాష్ట్రబడ్జెట్‌కే ఏ మాత్రం సంబంధం లేనటువంటి అంశం అయినప్పటికి కూడా, నేడు భారతదేశంలో జరిగిన అనేకపరిణామాల ఫలితం మనపై భారం మోపబడినా కూడా, గౌరవ ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌లో సాగునీటి రంగానికి మొదటి ప్రాధాన్యతనిచ్చి, ప్రత్యేకంగా మూలధనాన్ని సమకూర్చి, ప్రాజెక్టులను త్వరితగతిన, ఆన్‌టైంలో పూర్తి చేస్తామని కేసిఆర్‌గారు చెప్పడం చాలా గర్వకారణం. అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఖమ్మం జిల్లాలో 11 నెలల రికార్డు సమయంలో భక్తరామదాసు ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం పూర్తి చేసింది. అదే కాకుండా ఎస్సారెస్పి పునరుజ్జీవ పథకం. ఆనాడు జాతీయ నాయకులు శిలాఫలకం వేసిన సమయం చూడండి. ప్రారంభించిన సమయం చూడండి. ఎన్ని ఎకరాల కొరకు ప్రాజెక్టు డిజైన్ చేశారో ఒక్కసారి ఆలోచించండి. ఈ రోజు ఎన్ని ఎకరాల వరి నాళ్లకు నీళ్లు వచ్చాయో కూడా ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను. మాటలు మస్తుగా చెప్పేవాళ్లు చాలామంది ఉంటారు. చేసేవాళ్లకు తెలుస్తుంది, మోసేవాడికి తెలుస్తుంది బరువు ఎంత అనే విషయం. అది గమనించుకోవాలని కాంగ్రెస్‌పార్టీ వాళ్లని కోరుతున్నాను. ప్రత్యేకంగా ఎస్సారెస్పి స్టేజ్-1 మరియు స్టేజ్-2 పేరు మీద అనేక కాలువలు తవ్వారు. దానికి వారు సమాధానం చెప్పరు. ఈ రోజు ఎస్సారెస్పి పునరుజ్జీవ పథకం చాలా గొప్పది. గతంలో ఉన్న ప్రాజెక్టులను సద్వినియోగపరచుకోవడానికి, అందులో ఉన్న లొసుగులను సరిచేయడానికి, అటవీ అనుమతులతో పాటు, డీసిల్టింగ్ చేసి, కాలువలను పునరుద్ధరించి, బలోపేతం చేసి, కాళేశ్వరం ప్రాజెక్టును రెండు సంవత్సరాలలో పూర్తి చేయడం అనేది చాలా అభినందిచదగ్గ విషయం అని తెలియజేసుకుంటున్నాను.

ఇన్ని ప్రాజెక్టులు అతి తక్కువ సమయంలో, ఆన్ టైంలో పూర్తి చేసినటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారి సాహసానికి, వారి చిత్తశుద్ధికి, సాగునీటి శాఖకు బడ్జెట్‌లో ఇచ్చిన ప్రాధాన్యతను నేను ప్రత్యేకంగా అభినందిస్తూ, మూలధనాన్ని కూడా వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని చెప్పినందుకు తమరి ద్వారా నేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER:- The House is adjourned to meet on Sunday, the 15th September, 2019 at 10.00 A.M.

(The House then adjourned at 3.40 P.M., to meet again on Sunday, the 15th day of September, 2019 at 10.00 A.M.)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."